SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA & MADRAS

ఆంధ్రపత్రిక చందా వివరాలు
విజయవాడ ఎడిషన్ మాత్రం
(ఆదివారపు సంచికతోసహా)

	ఏజంటుద్వారా రూ. పై.	పోస్టుద్వారా రూ. పై.
సంవత్సర చందా	64—50	73—00
అర్ధ సంవత్సరం	32—25	36—50
త్రైమాసిక చందా	16—50	18—25
నెల చందా	5—50	6—25

304041

ఆంధ్రపత్రిక

FOUNDER: DESODHARAKA K. NAGESWARA RAO

ఆంధ్ర సచిత్ర వారపత్రిక
చందా వివరాలు

	ఏజంటు ద్వారా రూ. పై.	పోస్టు ద్వారా రూ. పై.
సంవత్సరం చందా	26—00	31—20
అర్ధ సంవత్సరం	13—00	15—60
మూడు మాసములు	6—50	7—80

ఉదయం *** విజయవాడ మంగళవారం 9—5—1972 Regd. H. No. 506 THE ANDHRA PATRIKA సంపుటి 59 సంచి 38 6 పుటలు వెల 16 పైసలు కిలోమీటరు దూరానికి 2 పైసలు మొత్తం 18 పైసలు

స్వర్గీయ సంజీవయ్యకు పార్లమెంట్ ఉభయ సభల శ్రద్ధాంజలి

ఒక ఉజ్వలజ్యోతి ఆరిపోయిందని ప్రధానమంత్రి ఇందిరాగాంధి సంతాపం

దేశానికి శ్రీ సంజీవయ్య చేసిన సేవలకు సభాపతి ధిల్లాన్, ఉపరాష్ట్రపతి పథక్ ప్రభృతుల నివాళులు

న్యూఢిల్లీ, మే 8: గుండెపోటు హఠాత్తుగా మృతిచెందిన కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ దామోదరం సంజీవయ్యకు పార్లమెంటు ఉభయ సభలూ జోహార్లు అర్పించాయి. దరిమిలా నేడు ఎలాంటి కార్యక్రమాన్ని నిర్వహించకుండా లోక్‌సభ, రాజ్యసభ వాయిదాపడ్డాయి.

అంతకు ముందు శ్రీ సంజీవయ్య పట్ల గౌరవ సూచకంగా పార్లమెంటు ఉభయ సభలలోను సభ్యులు ఒక నిముషం పాటు లేచి నిలబడి మౌనం పాటించారు.

లోక్‌సభలో ప్రధానమంత్రి ఇందిరాగాంధి, సభాపతి, అన్ని వర్గాలకు చెందిన పక్షముల వ్యక్తిగా, నాయకునిగా శ్రీ సంజీవయ్య మహత్తర గుణగణాలను ప్రశంసించారు. శ్రీ సంజీవయ్య చాలా తక్కువ స్థాయి నుంచి చాలా ఉన్నతమయిన స్థాయికి చేరుకొన్నటువంటి వ్యక్తి అని, తెలివితేటల వల్ల దేశ సేవకు అంకితం అయినందువల్ల రాజకీయ రంగంలో ఉన్నత శిఖరాలను అందుకొన్నారని వారు జోహార్లర్పించారు.

రాజ్యసభలో సభాధ్యక్షుడు శ్రీ జి. ఎస్. పథక్ మాట్లాడుతూ శ్రీ సంజీవయ్య సాత్విక స్వభావం గల మంచి మనిషి అని అన్నారు. (శ్రీ సంజీవయ్య రాజ్యసభలో సభ్యులుగా వున్నారు)

లోక్‌సభవారు శ్రీ సంజీవయ్య మృతికి జోహార్లు అర్పించారు.

సభాపతి శ్రీ జి. ఎస్. ధిల్లాన్ శ్రీ సంజీవయ్య చేసిన సేవలను సభవారి గుర్తుకు తెస్తూ పేదలు, అట్టడుగున పడివున్నవారి ఉద్ధరణకు కంకణం కట్టుకొన్న ఒక మహా నాయకుని దేశం కోల్పోయినదని అన్నారు.

ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధి మాట్లాడుతూ శ్రీ సంజీవయ్య మృతి యావన్మందినీ గాడవిచారంలో ముంచివేసిన దన్నారు. ఆయనమరణంవల్ల దేశానికి, పార్టీకితీరనిష్టం వాటిల్లినదని ఆవె చెప్పారు.

"పుట్టినవారు గిట్టక మానరు. చావు అందరికీ వస్తుందని మన అందరికీ తెలుసు అయితే మాపార్టీ నాయకుడు సూచకుడు మనజాతీయజీవనంలో వెలుగొందే మహాజ్యోతులలో ఒకరు అయిన శ్రీ దామోదరం సంజీవయ్య ఆకస్మికంగా మృతి చెందారని అర్ధరాత్రి వేళ అనుకోకుండా వినవలసివచ్చినప్పుడు అది గొప్ప దిగ్భ్రాంతిని కల్గించింది అని ప్రధాని అన్నారు.

"శ్రీ సంజీవయ్య అస్వస్థతతో బాగా దెబ్బతిన్నారు. ఇప్పుడిప్పుడే కోలుకొంటున్నారు. ఈ పరిస్థితిలో మృత్యువు ఆయనను తీసుకొనిపోవడం విధివిలాసం కాక ఏమిటి? ఆయన చేయవలసిన కృషి ఎంతో వుండగా ఆకాలమరణం పాలయారు అని ఆవె చెప్పారు.

ఎంతోకాలంగా అణచివేయబడిన వర్గానికి చెందివుండి, జన్మతా గాని పెంపువల్ల గాని ఏ విధమయినటువంటి ప్రయోజనం పొందే అవకాశం లేనటువంటి ఒక వ్యక్తి మన జాతీయ జీవనంలో ఉన్నత శిఖరాలను అందుకొన్నారంటే అది ఆయన స్థాయికి శక్తి యుక్తులకే కాకుండా స్వేచ్ఛా భారత దేశంలో సంభవిస్తున్న మహత్తరమయిన సాంఘిక పరిణామానికి కూడా జోహార్లు వంటిదని ప్రధాని పేర్కొన్నారు.

శ్రీ సంజీవయ్య ప్రజాసేవను గురించి ప్రధాన మంత్రి సభాపతి ప్రస్తావించి ఆయన కుటుంబానికి ముఖ్యంగా వృద్ధురాలయిన తల్లికి పిన్న వయస్కురాలయిన ఆయన భార్యకు తమ సంతాపాన్ని తెలియజేశారు.

శ్రీమతి ఇందిరాగాంధి తమ ప్రసంగంలో ఇంకా యిలా పేర్కొన్నారు:

"శ్రీ సంజీవయ్య తన 40 వ యేటనే ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి పదవిని, ఆ తర్వాత అఖిలభారత జాతీయ కాంగ్రెసు అధ్యక్ష పీఠాన్ని అలంకరించారు.

ఆయన కేంద్రంలో మంత్రిగా పనిచేశారు. మళ్లీ ఇప్పుడు మారుతున్న పరిస్థితులలో కాంగ్రెసుపార్టీ నాయకత్వాన్ని చేపట్టారు.

శ్రీ సంజీవయ్య చిత్తశుద్ధి గల నిజాయితీ పరుడు. ఆధునిక భావాలు కల వ్యక్తి. మన మధ్యలో విలువల పట్ల విశ్వాసం కలవారు. ఏ వర్గం గాని ఏ వ్యక్తి గాని పరిత్యక్తుడు కారాదన్న ఆశయం కలవారు.

వీరి వ్యక్తిత్వం సమున్నతమైనది. మన యుగానికి మన సమాజానికి సంబంధించిన క్లిష్ట సమస్యల పట్ల ఈయన తీవ్రంగా ఆలోచించే వారు. సంగీత, సాహిత్యాల పట్ల ప్రేమాభిమానాలు కలవారు.

శ్రీ సంజీవయ్య గొప్ప వక్త. తెలుగులో అత్యుత్తమ వక్తగా ఖ్యాతి బడసిన వ్యక్తి.

గొప్ప పరిపాలనాదక్షుడుగాను, పార్లమెంటేరియన్‌గాను శ్రీ సంజీవయ్య చేసిన కృషి ఈ సభవారికి దేశానికి పూర్తిగా తెలుసు.

ఆ తర్వాత అక్కడ సభ సమావేశం వాయిదా పడింది.

అంతకుముందు సభ్యులంతా లేచి ఒక నిముషం మౌనం పాటించారు.

రాజ్యసభలో కూడా సభ్యులు శ్రీ సంజీవయ్య స్మృత్యర్థం ఒక నిముషం మౌనం పాటించారు.

సభాధ్యక్షుడు శ్రీ జి. ఎస్. పథక్ తన ప్రసంగంలో శ్రీ సంజీవయ్య గొప్పపేష్టత్వంతో స్వేచ్ఛా భారతదేశానికి సేవచేశారన్నారు.

శ్రీ సంజీవయ్య 1964 లోను తిరిగి 1970 లోను ఈ సభ సభ్యునిగా ఎన్నికయ్యారన్నారు.

కార్మికులకు సంబంధించిన సమస్యలపట్ల శ్రీ సంజీవయ్య ప్రదర్శించిన ఆసక్తిని చూసిన వారని, ఆయన సాత్వికుడయిన మంచివ్యక్తి అయిన ఆయనతో పరిచయం కల్గినవారందరికీ ఆయన అంటే ఇష్టం ఏర్పడుతుందని

(మిగతా 2 వ పేజీలో)

కాంగ్రెసుఅధ్యక్ష పదవికి ఎన్నిక 10 వ తేదీన ఏర్పాటు

న్యూఢిల్లీ, మే 8: శ్రీ సంజీవయ్య మృతివల్ల కాంగ్రెస్ అధ్యక్షపదవికి వారసుని నిర్ణయించేందుకు కాంగ్రెసు కార్యవర్గం ఈనెల 10 వ తేదీన ఇక్కడ సమావేశమవుతుంది.

ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు

హైదరాబాద్, మే 8: కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ దామోదరం సంజీవయ్య భౌతిక కాయం నేటి సాయంకాలం 5 గంటలకు ఇక్కడకు చేరగలదనుకుంటున్నారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ పి.వి. నరసింహారావు ఆయన మంత్రివర్గ సహచరులు ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు, ఇతర కాంగ్రెస్ నాయకులు దానిని స్వీకరిస్తారు.

శ్రీ సంజీవయ్య పట్ల గౌరవ సూచకంగా ఈ వేళ రాష్ట్ర ప్రభుత్వ కార్యాలయాలన్నీ మూసివేయబడి వుంటాయని ముఖ్యమంత్రి ప్రకటించారు. శ్రీ సంజీవయ్య ఆంధ్రప్రదేశ్‌కు ముఖ్యమంత్రిగా పనిచేశారు.

ఆయన భౌతిక కాయానికి ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు జరుగుతాయి.

సంజీవయ్య ఆకస్మిక మృతికి రాజధాని పౌరుల గాఢ సంతాపం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, మే 8: అఖిల భారత కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ దామోదరం సంజీవయ్య హఠాత్తుగా నిన్న రాత్రి చనిపోయారని వచ్చిన వార్త ఈ ఉదయం రాజధాని నగరమంతటా వ్యాపించి పౌరులకు అధిక సంతాపాన్ని కలుగజేసింది. శ్రీ సంజీవయ్య మృతికి సంతాపసూచకంగా పనివాలయము, ఇతర ప్రభుత్వ కార్యాలయాలు మూసివేయబడినవి.

సాయంత్రం 5.30 గంటలకు ఢిల్లీ నుంచి విమానంలో శ్రీ సంజీవయ్య భౌతిక కాయాన్ని తీసుకువస్తారు. సాయంత్రం నుంచి, రేపు ఉదయం వరకు సికిందరాబాదు లోని న్యూబోయ్‌గుడాలోని వారి అత్తగారి ఇంట్లో వారి భౌతికకాయాన్ని ఉంచుతారు, రేపు ఉదయం సికిందరాబాదు శ్మశానవాటికలో వారి భౌతిక కాయానికి ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు జరుగుతాయి.

పి. సి. అధ్యక్షుల సంతాపం

ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ షమ్మద్ ఇస్మాయిల్ శ్రీ సంజీవయ్య మృతికి గాఢ సంతాపం ప్రకటిస్తూ ఇలా అన్నారు:

అఖిలభారత కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ సంజీవయ్య హఠాత్తుగా మరణించారన్న వార్త నన్ను శోకాకులుణ్ణి చేసింది. కొద్ది రోజులు క్రితమే వారిని నేను కలుసుకున్నప్పుడు వారు ఎంతోఆప్యాయతతో, ఆదరణతో మాట్లాడారు. ఆయన పేదల పెన్నిధి. ముఖ్యమంత్రిగా అఖిలభారత కాంగ్రెసు అధ్యక్షులుగా కేంద్ర మంత్రిగా యావత్ప్రపంచ దృష్టినిఆకర్షించిన మహనీయులు. ఇక మన మధ్యలేరు. వారి కుటుంబానికి నా గాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను.

రాష్ట్రపతి శ్రీ జానయ్య విచారం

ప్రదేశ్ కాంగ్రెసు ఉపాధ్యక్షులు రాష్ట్ర కార్మికశాఖ మంత్రి శ్రీ టి. అంజయ్య ఇలా చెప్పారు: నేను నిన్నగాక మొన్న ఢిల్లీ వెళ్లినప్పుడు వారితో ఎంతో సాయిలాపాయిలాగా హుషారుడి వచ్చాను. మృత్యువు ఇంత దగ్గరలో ఉన్నదని అనుకోలేదు. పేదజన బంధువు, ఆర్తజన కల్పవృక్షము, హరిజనోద్ధారకుడు, మనల్ని విడనాడిపోయినాడు. ఇది ఎంతో దుఃఖకర విషయము.

పంచాయతీరాజ్ మంత్రి సంతాపం

ఇవాళ విజయవాడ వెళ్ళడానికి హైదరాబాద్ విమానాశ్రయం వరకు వెళ్ళి శ్రీ సంజీవయ్య మరణవార్తను విన్న వెంటనే పర్యటన రద్దుచేసుకుని ఇంటికి తిరిగి వచ్చిన పంచాయితీరాజమంత్రి శ్రీ తిరువరంగం పాయ గ్రీవారి ఇలా అన్నారు: "శ్రీ సంజీవయ్య మరణవార్త నాకెంతో బాధ కలిగించింది. ఆంధ్రదేశానికి, భారతదేశానికి కూడా పెద్ద నష్టం. అనేక హోదాలలో ఆయన దేశ సేవచేశారు. దేశ సేవకే తన జీవితాన్ని అంకితం చేసిన ఉదాత్త హృదయుడు."

దేవాదాయమంత్రి విచారం

భద్రాచలం వెళ్ళడానికి రైలులో ప్రయాణం చేస్తున్న దేవాదాయశాఖమంత్రి శ్రీ మూర్తిరాజు, డోర్నకల్ చేరే సరికి, రేడియో ద్వారా శ్రీ సంజీవయ్య మరణవార్త నందుకుని అక్కడ నుంచే తిరుగు రైలులో హైదరాబాద్ విచ్చేశారు. రాజధానికి వచ్చాక ఆయన ఈ సందేశం ఇచ్చారు:

మనసారథి, మన ఆత్మ బంధువు శ్రీ సంజీవయ్య స్వర్గస్థులైనారు. కేవలం ఈశ్వర ప్రేరణతో నేను ఢిల్లీవెళ్ళి మొన్న సాయంత్రం కలుసుకున్నప్పుడు అదే ఆఖరి చూపుపుతాయని కలలో కూడా అనుకోలేదు. పేదల ఆశాజ్యోతి మరుగు పడింది. అప్తుడైన మిత్రుడు అస్తంగతుడైనాడు.

(మిగతా 6 వ పేజీలో)

దళిత వర్గాల సముద్ధరణకు శ్రీ సంజీవయ్య అనుంఠిత సేవ

రాష్ట్రపతి జోహార్లు : దేశం ఒక మహనీయుని కోల్పోయినదని

మధోక్ ప్రభృతుల సంతాపం

హైదరాబాదు, మే 8: శ్రీ దామోదరం సంజీవయ్య దళిత వర్గాల సముద్ధరణకు దీక్షతో కృషి చేసిన మహనీయుడని రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి జోహారు అర్పించారు.

శ్రీ సంజీవయ్య మృతిపట్ల ఆయన తన గాఢ సంతాపం తెలుపుతూ పై విధంగా అన్నారు.

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగాను, కేంద్ర ప్రభుత్వంలో మంత్రిగాను ఆయన గణనీయమైన సేవ చేశారని ప్రవర్ధమానమవుతున్న ఆయన రాజకీయ జీవితం ఆకస్మికంగా ముగియడం ఎంతో విచారకరమైన విషయమని రాష్ట్రపతి అన్నారు.

రాష్ట్రపతి తన సానుభూతిని, శ్రీమతి సంజీవయ్యకు, వారి కుటుంబ సభ్యులకు తెలియజేశారు.

రాష్ట్ర ప్రభుత్వ కార్యాలయాలు మూసివేత

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, మే 8: పూర్వ ముఖ్యమంత్రి, అఖిలభారత కాంగ్రెసు అధ్యక్షుడు అయిన శ్రీ దామోదరం సంజీవయ్య మృతికి సంతాప సూచకంగా ఈ రోజు నగరంలో రాష్ట్రమంతటా ప్రభుత్వం కార్యాలయాలను మూసివేయాలని ప్రభుత్వం ఉత్తర్వు చేసింది. ప్రభుత్వ కారాలయాలపై జాతీయ పతాకాన్ని నగం వరకు దించివేశారు.

సాయంత్రం బదు గంటలకు ఢిల్లీ నుంచి వైమానికదళ విమానంలో వచ్చే శ్రీ సంజీవయ్య భౌతికకాయం న్యూబోయిగూడాలోని 135వ గృహంలో ప్రజల దర్శనానికి వీలుగా రేపు ఉదయం వరకు అట్టిపెట్టబడుతుందని ప్రభుత్వ ప్రకటనలో తెలుపబడింది.

గవర్నర్ సంతాపం

హైదరాబాదు, మే 8: గొప్పదేశభక్తుని పరిపాలనాదక్షుని, సంఘ సంస్కర్తను నిర్మాణాత్మక కార్యకర్తను దేశం కోల్పోయిందని శ్రీ సంజీవయ్య మృతికి సంతాపం వ్యక్తపరుస్తూ ఆంధ్రప్రదేశ్ గవర్నర్ శ్రీ ఖండూభాయ్‌దేశాయ్ పేర్కొన్నారు.

శ్రీ సంజీవయ్య మరణవార్త తమకు నివ్వెరపాటు కలిగించిందని ఎ. ఐ. సి. సి. ప్రధాన కార్యదర్శి డా: శంకరదయాల్‌శర్మకు పంపిన సంతాప సందేశంలో గవర్నర్ పేర్కొన్నారు.

ఉష్ణోగ్రత

విజయవాడ, మే 8: విజయవాడలో అత్యధిక ఉష్ణోగ్రత 109.04 డిగ్రీలు.?

అంత్యక్రియలకు శ్రీ సుబ్రహ్మణ్యం హాజరు

ప్రధాని సందేశం పంపి

న్యూఢిల్లీ, మే 8: కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ సంజీవయ్య భౌతిక కాయానికి హైదరాబాద్‌లో ప్రభుత్వ లాంఛనాలతో జరిగే అంత్యక్రియలకు కేంద్ర మంత్రివర్గం తరుపున హాజరు కావలసిందిగా ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధి ప్రస్తుతం హైదరాబాద్‌లోనున్న కేంద్ర పరిశ్రమల శాఖ మంత్రి శ్రీ పి. సుబ్రహ్మణ్యానికి ఆదేశించారు.

ఉర్సు ప్రభృతులు హైదరాబాద్ రద్దు

హైదరాబాద్, మే 8: శ్రీ సంజీవయ్య భౌతిక కాయానికి రేపు జరిగే అంత్యక్రియలకు హాజరయ్యేందుకుగాను వందలాది కాంగ్రెస్ నాయకులు, కొంతమంది కేంద్ర మంత్రులు, హైదరాబాదు ముఖ్యమంత్రి శ్రీ దేవరాజ అరసు, ఇరుగు పొరుగు రాష్ట్రాల కాంగ్రెస్ నాయకులు ఈ వేళ సాయంకాలానికి ఇక్కడకు రాగలరనుకొంటున్నారు.

శ్రీ సంజీవయ్యపట్ల గౌరవ సూచకంగా రేపు హర్తాల్ జరపాలని జంట నగరాలలోని వాణిజ్య సంఘాలు నిర్ణయించాయి.

గాంధి భవన్‌లో సంతాప సభ

హైదరాబాద్, మే 8: శ్రీ సంజీవయ్య స్మృత్యర్థం గాంధి భవనంలో కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ మహమ్మద్ యూనుస్ అధ్యక్షతను నేటి మధ్యాహ్నం శ్రీ సంజీవయ్య మరణానికి సంతాపాన్ని వెల్లడించే సంతాప సభ జరిగింది. మంత్రి, ప్రదేశ్ కాంగ్రెసు కార్యదర్శి శ్రీ మండలి వెంకటకృష్ణారావు, ప్రదేశ్ కాంగ్రెసు కార్యదర్శి శ్రీ చక్రపాణి, మాజీ మంత్రి శ్రీ రుద్రరాజ రామలింగరాజు, కాంగ్రెసు కార్యకర్తలు పుష్పత్యంజలి గావించిన సభలో పాల్గొన్నారు.

శ్రీ సంజీవయ్య భౌతిక కాయం హైదరాబాద్ చేరిక

విమానాశ్రయంలో దేశాయ్, పి. వి., ఇస్మాయిల్ ప్రభృతుల శ్రద్ధాంజలి: వేలాది ప్రజల కన్నీరు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మే 8: అఖిలభారత కాంగ్రెసు అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య భౌతికకాయం వైమానిక దళానికి చెందిన ప్రత్యేక విమానంలో ఇవ్వాళ హైదరాబాద్ విమానాశ్రయానికి తీసుకువచ్చినప్పుడు రాజధాని నగరవాసులు వేలాది అక్కడ చేరి వారి భౌతికకాయానికి తమ భక్తితాత్పర్యాలు వెల్లడించారు.

శ్రీ సంజీవయ్య భౌతికకాయం వెంట కేంద్రప్రభుత్వము వక్కాన, కేంద్ర పౌరయాన శాఖ మంత్రి డాక్టర్ కరణ్‌సింగ్, అఖిలభారత కాంగ్రెసు కార్యదర్శులు డాక్టర్ శంకరదయాల్ శర్మ, శ్రీ హెచ్.వి. ఆస్టిన్, శ్రీ చంద్రజిత్‌యాదవ్, సంజీవయ్య భార్య శ్రీమతి కృష్ణవేణి వచ్చారు. పార్లమెంటు సభ్యుడు శ్రీ బి. ఎస్. మూర్తి కూడా వచ్చారు.

ఆ విమానం సాయంత్రము 5.30 గంటలకు వస్తుందని మధ్యాహ్నం నుంచే జనం విమానాశ్రయానికి రావడం ప్రారంభించారు.

విమానం 5.30 గంటలకు దిగడంతోనే జనం పోలీసు కట్టడిని త్రెంచుకొని ముందుకు పరుగెత్తారు.

ఆంధ్రప్రదేశ్ గవర్నరు శ్రీ ఖండూభాయ్ దేశాయ్, ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు, ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ మహమ్మద్ ఇస్మాయిల్, కార్మిక మంత్రి శ్రీ టి. అంజయ్య, విమానంలోకి ఎక్కి శ్రీ సంజీవయ్య భౌతికకాయం ఉన్న పేటికపై పుష్పగుచ్చాలు ఉంచారు.

మంత్రి శ్రీ మదన్‌మోహన్, మంత్రి శ్రీ పి. జనిరెడ్డి, మంత్రి శ్రీ మూర్తిరాజు పార్లమెంటు సభ్యుడు శ్రీ జి. వెంకటస్వామి, మాజీ మంత్రి డాక్టర్ మర్రి చెన్నారెడ్డి విమానంలోకి ఎక్కి శ్రీ సంజీవయ్య భౌతికకాయంపై పుష్పమాలలు ఉంచారు. శ్రీ సంజీవయ్య అన్న కుమారుడు, మంత్రి శ్రీ దామోదరం వసుస్వామి, ఇతర బంధువులు కూడా విమానంలోకి ఎక్కి శ్రీ సంజీవయ్య భౌతికకాయానికి పుష్పమాలలు సమర్పించారు.

శ్రీ సంజీవయ్య భౌతికకాయము గల పేటికకు త్రివర్ణ పతాకం చుట్టబడింది. దానిని ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ ఇస్మాయిల్ ఇతర మంత్రులు పట్టుకుని పోలీసు వ్యానులో ఎత్తుగా అమర్చబడిన బల్లపైకి మార్చారు. ఆ వాహనంలో గవర్నరు శ్రీ ఖండూభాయ్ దేశాయ్, ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు, పి. పి. సి. అధ్యక్షులు శ్రీ మహమ్మద్ ఇస్మాయిల్, మంత్రులు శ్రీ మూర్తిరాజు, జనిరెడ్డి, మునుస్వామి, మదన్‌మోహన్ పార్లమెంటు సభ్యుడు శ్రీ జి. వెంకటస్వామి ప్రభృతులు ఎక్కారు.

విమానంలోనుంచి శ్రీ సంజీవయ్య భౌతిక కాయాన్ని పోలీసు వ్యానులోకి మార్చేటప్పుడు 'సంజీవయ్య జిందాబాద్' అని అక్కడ చేరిన అశేష జనం జయ జయ నినాదాలు చేశారు. విమానాశ్రయం అంతా మనుష్య సముద్రంలాగ కనిపించింది.

శ్రీ సంజీవయ్య భౌతికకాయం గల పేటికపై అనేకమంది పుష్పమాలలు, పుష్పగుచ్ఛములు ఉంచారు.

మంత్రులు శ్రీయుతులు జలగం వెంగళరావు, వి. కృష్ణమూర్తినాయుడు, చల్లా సుబ్బారాయుడు, బల్లిన సుబ్బారావు, శాసనమండలి అధ్యక్షులు తోట రామస్వామి, నగరపాలక సంఘ ప్రత్యేక అధికారి సి. ఎస్. శాస్త్రి, నగర పోలీసు కమిషనరు అబ్దుల్ సలామ్ ఖాన్, హైదరాబాద్ కలెక్టర్ టి. లక్ష్మారెడ్డి, మాజీ మంత్రులు తెప్పేటి విశ్వనాథం, నూకల రామచంద్రారెడ్డి, జె. చొక్కారావు, కె. విజయభాస్కరరెడ్డి ప్రభృతులు విమానాశ్రయానికి వచ్చి శ్రీ సంజీవయ్య భౌతిక కాయానికి తమ ఆదరాభిమానాలను, భక్తితాత్పర్యాలను వెల్లడించారు.

విమానాశ్రయానికి జనం వెళ్లడానికి రోడ్డు రవాణా సంస్థ ప్రత్యేక బస్సులు నడిపింది. అనేకమంది కాలి నడకను కూడా వచ్చారు.

పేదలు, భాగ్యవంతులు, పిన్నలు, స్త్రీలు, పురుషులు, ఎట్టి వర్గ, వర్ణ భేదం లేకుండా శ్రీ సంజీవయ్య భౌతిక కాయానికి తమ అశ్రు తర్పణాలు సమర్పించారు.

శ్రీ సంజీవయ్య సహచరుడు మిత్రుడు శ్రీ కె. బి. నరసప్ప, ప్రదేశ్ కాంగ్రెసు కార్యదర్శి శ్రీ ఎ. చక్రపాణి శోకభారాన్ని తట్టుకోలేక కళ్ల వెంట బొట బొట నీళ్లు కార్చారు. ఇతరులు వారిని పూరుకోబెట్టటం కష్టమైంది.

పార్లమెంటు సభ్యులు శ్రీమతి లక్ష్మీకాంతమ్మ, శ్రీ హనీఫ్, శ్రీ పెండేకంటి వెంకటసుబ్బయ్య, అనేకమంది శాసనసభ్యులు మాజీ శాసనసభ్యులు కాంగ్రెసు కార్యకర్తలు విమానాశ్రయానికి వచ్చారు.

అక్కడనుంచి పూరేగింపులో శ్రీ సంజీవయ్య భౌతికకాయము న్యూబోయిగూడా లోని వారి అత్తవారింటికి తీసుకువెళ్లబడింది.

రేపు ఉదయం 8 గంటలమంచి పూరేగింపుతో వారి భౌతికకాయాన్ని తీసుకువెళ్లి సికిందరాబాద్ శ్మశానంలో అంత్యక్రియలు జరుపుతారు.

సంజీవయ్య భౌతిక కాయం మామగారి ఇంటికి తరలింపు

హైదరాబాద్, మే 8: కాంగ్రెసు అధ్యక్షుడు, ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య భౌతికకాయం ఉన్న పేటికను నేటి సాయంత్రం ఇక్కడ జేగంపేట విమానాశ్రయం నుండి ప్రత్యేక వాహనంలో కొత్తపేటలో యుగూడాలోని వారి మామగారి నివాసానికి తీసుకువెళ్లారు. దారి పొడవునా అశేష ప్రజానీకం, అబాలగోపాలం తమ ప్రియతమ నాయకునికి తుదిసారిగా తమ భక్తిప్రపత్తులను వెల్లడించారు.

భౌతికకాయాన్ని తీసుకువెడుతున్న శకటంపై ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు, ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ ఇస్మాయిల్, కార్మిక శాఖ మంత్రి శ్రీ టి. అంజయ్య, సాంకేతిక విద్యా శాఖ మంత్రి శ్రీ ఎ. మదన్‌మోహన్, శాసనసభా కాంగ్రెసు పక్షం కార్యదర్శి శ్రీ ఎం. నారాయణరెడ్డి, ప్రదేశ్ కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ ఎ. చక్రపాణి ప్రభృతులు ఆశీనులయ్యారు.

దారి పొడవునా ప్రజానీకం దుఃఖాశ్రువులతో నిలబడ్డారు.

శ్రీ సంజీవయ్య భౌతిక దేహాన్ని వారి మామగారి నివాసం వద్ద అందరూ చూచి శ్రద్ధాంజలి ఘటించడానికి ఎత్తుగా అమర్చిన వేదికపై పెట్టారు. ప్రజలు ప్రవాహంవలె వచ్చి తమ నాయకుని భౌతిక దేహానికి శ్రద్ధాంజలి ఘటించి పుష్పగుచ్ఛములు ఉంచుతున్నారు.

శ్రీ లక్ష్మణదాసు

శ్రీ సంజీవయ్య ఆకస్మిక మృతి పట్ల ఆంధ్రప్రదేశ్ గృహ నిర్మాణ శాఖ మంత్రి శ్రీ ఎల్. లక్ష్మణదాసు గాఢ సంతాపం తెలియజేశారు.

శ్రీ సంజీవయ్య మృతి వల్ల ఏర్పడిన లోటు భర్తీ కావడం అతి కష్టమని, ఆయన మృతి దేశానికి, ముఖ్యంగా హరిజనులకు, బలహీనవర్గాలకు తీరని లోటు అని శ్రీ దాసు అన్నారు.

37 మంది పాక్ యుద్ధ ఖైదీల బదిలీ

న్యూఢిల్లీ, మే 8: తీవ్ర వ్యాధిగ్రస్తులైన, గాయపడిన 37 మంది పాకిస్థాన్ యుద్ధ ఖైదీలను, నలుగురు పాక్ పౌరులను నేటి పాకిస్థాన్‌కు తిరిగి పంపివేశారు.

వీరిని ఢిల్లీలోని పాలం విమానాశ్రయం నుంచి అంతర్జాతీయ రెడ్‌క్రాస్ సంస్థ విమానంలో రావల్పిండికి పంపారు.

యుద్ధ ఖైదీలో ఇద్దరు జూనియర్ కమీషన్డ్ అధికారులు, ఒక హెడ్ కానిస్టేబుల్ వున్నారు.

పోలీసు కాల్పులలో ఐదుగురు ఖైదీల మృతి

భగల్పూరు స్పెషల్ సెంట్రల్ జైలులో సంఘటన: 90 మందికి గాయాలు

భగల్పూర్, మే 8: భగల్పూరు స్పెషల్ సెంట్రల్ జైలులో నేటి ఉదయం దవుర్జన్యానికి దిగిన ఖైదీల గుంపుపై పోలీసులు జరిపిన కాల్పులలో అయిదుగురు ఖైదీలు మరణించారు. 90 మంది గాయపడినారని తెలుస్తున్నది. 20 మందికి తీవ్ర గాయాలు అయినాయి.

జైలు బయటకు కాల్పుల ధ్వని వినవచ్చింది. దేశంచేసే జైలు శిక్ష అనుభవిస్తున్న ఒక వర్గం ఖైదీలు దవుర్జన్యానికి దిగినందున వారిని అదుపులో ఉంచడానికి కేంద్ర రిజర్వు దళాన్ని పిలవారని ప్రాథమిక నివేదిక వల్ల తెలుస్తున్నది. కొట్లాటను ఆరికట్టడానికి జైలులోకి సశస్త్ర పోలీసు బృందంపై ఖైదీలు దాడి చేసారు. ఖైదీలు బాణాలతోను దాంబులతోను పోలీసులపై దాడి చేశారని తెలుస్తున్నది.

పాట్నాలో యిటీవల అరెస్టు అయిన మూడు సందల మంది హెూమియోపాతి విద్యార్థులను ఆ జైలులో ఉంచారు. వారిని విడుదల చేయవలసిందిగా లీడరు ముఖ్యమంత్రి నిన్న ఉత్తర్వు చేశారు.

విద్యార్థుల విడుదలకు నేరాలు చేసి శిక్షను అనుభవిస్తున్న ఖైదీలు ఆధ్యాంతరం తెలిపారని, తమకు అందజేస్తున్న భోజనం విషయమై ఫిర్యాదు చేశారని తెలుస్తున్నది.

ఆంధ్రప్రదేశ్ శాసన మండలి

స్థానిక సంస్థల ఎంపి ప్రతినిధుల ఎన్నిక

న్యూఢిల్లీ, మే 8: ఆంధ్రప్రదేశ్ శాసన మండలికి పది స్థానిక సంస్థల నియోజకవర్గాల నుంచి ద్వైవార్షిక ఎన్నికలు జూన్ 17 వ జరుగుతాయి. ఇప్పుడున్న సీనియర్ ప్రతినిధులు జూన్ 30 వ రిటైర్ అవుతారు.

ఈ ఎన్నికలకు నిర్ణయమైన అధికార కార్యక్రమం ఇది:—

నామినేషనులకు ఆఖరి రోజు మే 23. దాని పరిశీలన 24 వ రోజు. ఉపసంహరణలకు ఆఖరి రోజు మే 26.

గుంటూరు గోదావరి, చిత్తూరు, కర్నూలు, పశ్చిమ గోదావరి స్థానిక సంస్థల నియోజకవర్గాలలో ఒక్కొక్క దానినుంచి ఇద్దరిద్దరు చొప్పున అనంతపురం, కడప నియోజకవర్గాలనుంచిఒక్కొక్కరు ఎన్నికకావలసి వుంది.

శ్రీ సంజీవయ్య అకస్మిక మృతిపట్ల పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నరు గాఢ సంతాపం తెలియజేశారు.

ఆదోని మునిసిపాలిటి

టెండరు నోటీసు

ఒక్కొక్కటి రు. 14,900 యిస్టిమేటు ఖరీదు వంతున సింగిల్ టెనమెంటు ఎల్.ఐ.జి. గృహములు 4 నెంబర్లు నిర్మాణము చేయుటకై ఆ క్రింది సంతకముదారునిచే 24—5—1972 సా. 4 గంటల వరకు సీల్డు టెండర్లు అందుకొనబడును.

టెండర్లు పెట్టదలచినవారు ఒక్కొక్క ఎల్ ఐ జి ఇంటికి రు. 375 వంతున డిపాజిట్ సొమ్ము క్రింద చెల్లించు కొనవలెను.

ఒక్కొక్క సెట్టునకు రు 5 వంతున తేది 15—5—1972 నుండి 23.5.72 వరకు పెట్టాలని టెండరు డాకుమెంట్లు పొంద వచ్చును.

పూర్తి వివరములకు ఆదోని మునిసిపల్ ఇంజినీరు వారికి దరఖాస్తు చేయగోరడమైనది.

ఏ శ్రీరంగారావు యజకులు
మునిసిపల్ కమిషనరు.
ఆదోని. కర్నూలు జిల్లా.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

టెండరు నోటీసు

మేనేజరు, పరిశ్రమల పెంపుశాఖ వారు, [illegible]—10 వారిచే, పాల కేంద్ర [illegible] డైరీ ఫారములకు ఉదయము, [illegible] తమ్మలూరిలో పాలు రవాణాచేయుటకు [illegible] టెండర్లు ది 23—5—72 మధ్యాహ్నము గం 3 ల వరకు తీసికొనబడును.

టెండరు ఫారము మరియు షరతులు గం [illegible] పై మదరాసులోని మేనేజరు వారి [illegible] కార్యాలయములందు రూ. 5—15 పైసలు [illegible], అతను పని చేయు దినములలో [illegible] కార్యాలయమందు పొందవచ్చును.

టెండర్లు తేది 23—5—72 మధ్యాహ్నము గం. 3—30 లకు, టెండరుదార్ల [illegible] తెరువబడును. టెండర్లు విలువ [illegible] లేదా పాడిగించుటకు గాని, [illegible] రద్దు చేయుటకుగాని ఈ [illegible] సంబంధము చేసిన వారితో పూర్తి అధి [illegible] గలదు.

(సం) వి. రాజగోపాలాచారి,
[illegible], పరిశ్రమల పాల పథకాల వభాగము,
నిర్మాణభవనము—10.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

[illegible] పాలకేంద్రము, డైరీ ఫారము, [illegible] టెండర్లు, ది 23—5—72 మధ్యాహ్నము గం 3 ల వరకు తీసికొనబడును.

టెండరు ఫారము మరియు షరతులు గం [illegible] పై మదరాసులోని మేనేజరు వారి [illegible] కార్యాలయములందు రూ. 5—15 పైసలు [illegible], అతను పని చేయు దినములలో [illegible] కార్యాలయమందు పొందవచ్చును.

టెండర్లు తేది 23—5—72 మధ్యాహ్నము గం. 3—30 లకు, టెండరుదార్ల [illegible] తెరువబడును. టెండర్లు విలువ [illegible] లేదా పాడిగించుటకు గాని, [illegible] రద్దు చేయుటకుగాని ఈ [illegible] సంబంధము చేసిన వారితో పూర్తి అధి [illegible] గలదు.

(సం) వి. రాజగోపాలాచారి,
[illegible], పరిశ్రమల పాల పథకాల వభాగము,
నిర్మాణభవనము—10.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

[illegible] పాలకేంద్రము, డైరీ ఎలక్ట్రిక్ స్కీము

టెండరు నోటీసు

[illegible] ఎత్తుట ఆటోమాటిక్ [illegible] 2998 సిల్లి మీటర్లు [illegible] గలదు" యథాతథముగా [illegible] పరిశ్రమల పెండింగ్ యింజనీరు, ఎగువ సీలేరు, [illegible] పట్టణం [illegible] 9—6—72 తేదీ పాయంత్రం [illegible] గంటలలోగా చేరునట్లు సీలు చేయ [illegible] టెండర్లు దాఖలుచేయ కోరబడుచున్నది. [illegible] అదే దినమున పాయంత్రము [illegible] మరియు పరిశ్రమల పెండింగ్ యింజ [illegible] వారి సమక్షమందిన దిగువ [illegible] పాలకేంద్రము టెండరుదార్ల [illegible] తెరువబడును.

[illegible] ఎగువ సీలేరు [illegible] పెండింగ్ యింజనీరు [illegible] కన్స్ట్రక్షన్ సర్కిల్, ఎగువ సీలేరు [illegible] సీలేరు, [illegible] జిల్లా [illegible] ఎగువ సీలేరు ప్రాజెక్టు [illegible] ఎగువ సీలేరు [illegible] డ్యాములు ఉన్నవి. ఎగువ [illegible] పాలకేంద్రము పాలూరు రైల్వే స్టేషనులో [illegible] రోడ్ రైల్వే స్టేషనులోనుండి 150 [illegible] దూరములో ఉన్నది. పాలకుబారు [illegible] పనిదినములలో వచ్చి తనిఖీ చేసు [illegible].

[illegible] పెట్టుటకు దరఖాస్తు చేయువు [illegible] పనులు (సీల్డుటాక్సులో [illegible] 15—5—72 తేదీ తరువాత [illegible] ఇంజనీరు, డాము కన్స్ట్రక్షన్ సర్కిలు, అప్పరు సీలేరు విభాగము [illegible] వారి ఆఫీసు నుండి పొందవచ్చును. [illegible] పెట్టు ఖరీదు యెట్టి పరిస్థితులు [illegible] వాపసు చేయబడదు.

8—6—72 తేదీ తరువాత టెండరు [illegible] అమ్మబడవు. పోస్టు ద్వారా పంపే [illegible] పెట్టు కోరుటకు గడువు తేదీ [illegible]—6—72 టెండరు పెట్టు స్వయ [illegible] ఖరీదు వెనుక సీలేరు ప్రాజెక్టు [illegible] పెట్టు ఖరీదు వెనుక సీలేరు ప్రాజెక్టు [illegible] అకౌంటులో [illegible] ద్వారా గాని చెల్లించి [illegible] రసీదు లేక చలానా టెండరు పెట్టు కొరకు పంపు దరఖాస్తులో జతపరచవలెను. అట్టి రసీదు లేక చలానా జతపరుచబడని దరఖాస్తులు నిరాకరింపబడును.

టెండరుదారులు పోస్టు ద్వారా టెండరు ఫారములు కావలసిన యెడల టెండరు ఫారం ఖరీదు వాక అదనముగా పెట్టు ఒకటికి రూ. 3—00 (మూడు రూపాయలు) పోస్టు [illegible], యితర చార్జీలు క్రింద పంపవలెను. టెండరుదారులకు టెండరు పెట్టు అందక పోవుటకు, అందుటలో ఆలస్యము జరిగిన డిపార్టు మెంటువారు బాధ్యులు కారు.

సూపరింటెండింగ్ ఇంజనీరు,
డాము కన్స్ట్రక్షను సర్కిలు,
అప్పరు సీలేరు విభాగము, సీలేరు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

ఫారెస్టు డిపార్టుమెంటు

అడవి ఫలసాయముల వేలం

శ్రీకాకుళం ఫారెస్టు డివిజనుకు చెందిన [illegible] టింబరు, పోల్ & స్మాల్ టింబరు, [illegible] టెంటరెరకు, పాగసేవుడ్, [illegible] కస్టర్డ్ సు [illegible] పూపులు, చిల్లర ఫలసాయం గుత్తలు—సం. 1972—73రం నకు తే 17.5.1972 ది [illegible] ఉదయం 11 గంటలకు శ్రీకాకుళం డిస్ట్రిక్టు ఫారెస్టు ఆఫీసు ఆవరణలో శ్రీకాకుళం డిస్ట్రిక్టు ఫారెస్టు ఆఫీసరు లేక వారిచే నియమింపబడినవారు బహిరంగముగా వేలం చేయుదురు. వేలం గుత్తల పూర్తి వివరములు, వేలం నోటీసు షరతులు శ్రీకాకుళం డిస్ట్రిక్టు ఫారెస్టు ఆఫీసరు వారి నుండి ఆఫీసు పనివేళయు గంటలలో తెలిసికోవచ్చును.

సం. ఆర్. అప్పారావు,
డిస్ట్రిక్టు ఫారెస్టు ఆఫీసరు,
తే 23.4.72 శ్రీకాకుళం.

వ్యాపారము

ఫినాయిల్, క్రియో సోట్, మరియు సైప్ ఆయిల్స్ వంటి మంచి సరకులు, క్రిమిసిద్ధి మరియు కార్బాలిక్ ఆసిడ్సు, లోసన్, కాస్టిక్ సోడా, మరియు క్లోరిటియం, ఫాస్ఫేట్ రాక్ పౌడర్, సల్ఫర్ పౌడర్, సల్ఫర్ లాంటి రిసామగ్రియు మరియు టిన్లిడ్ మరియు అన్నిరకములైన కెమికల్సుకు మాతో సంప్రదించుకోగలడమైనది.

M/s. Ravi Acids & Chemicals,
163, Nyniappa Naick Street,
Madras-3.

కావలెను

అగ్రికల్చర్ ఫారమునకు అనుభవగలిగిన మేనేజరు మరియు సూపర్వైజర్ కావలెను. దరఖాస్తులను మేనేజింగ్ డైరెక్టర్, వెంకాన్ ఆయిల్ & కెమికల్సు ప్రైవేట్ లిమిటెడ్, లక్ష్మీగూడా, (తాండ్రనావడ్డ) నికిందరాబాదు—2 వారికి పంపగోరడమైనది. తంది: 71444.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

రక్త చందనపు వేలము నోటీసు

కడపజిల్లా, రాజంపేట గ్రామములో యుండు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము వారిచే నిల్వజేయబడుచున్న రక్త చందనపు డిపోలో యుండు రక్త చందనపు (Red Sandwas) కలపను రాజంపేట జిల్లా ఫారెస్టు ఆఫీసు వారిచే 17—5—1972 వ తేదీన ఉదయము 11—00 గంటలకు నవరు డిపోలో బహిరంగముగా వేలము చేయబడును. పూర్తి వివరములు జిల్లా ఫారెస్టు ఆఫీసు [illegible] గాని తేది రాజంపేట ఫారెస్టు డిపో ఆఫీసు వారినుండి గాని పొందవచ్చును.

వివరములు మెట్రిక్ ఉన్నుల

1. 'ఎ' క్వాలిటీకలప 12టన్లు 35
2. 'బి' క్వాలిటీకలప 8 టన్లు 35
3. 'సి' క్వాలిటీకలప 16 టన్లు 130

పలకలు చందనపు పొట్టు కలపను కోరుగా విలువకు తుంటలు మొదళ్లుగునవి.

(సం) వి. వి. రంగారావు
జిల్లా ఫారెస్టు ఆఫీసరు,
రాజంపేట.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

మెడికల్ & హెల్త్ సర్వీసు

నోటిఫికేషను

విశాఖపట్నము—ఆంధ్ర మెడికల్ కాలేజీలోనుండు పశితయు గంటూరు మెడికల్ కాలేజి యందు నడుపబడు శానిటరీ యిన్‌స్పెక్టర్ కోర్సులందు ప్రవేశములు 1972—73.

తేది 15—7—1972 నుండి ప్రారంభమగు శానిటరీ యిన్‌స్పెక్టర్ కోర్సులందు ప్రవేశము పొందుటకై దరఖాస్తులు కోరబడు చున్నవి.

ప్రాస్పెక్టస్ మరియు దరఖాస్తు ఫారమ్స్ అన్ని అర్హులు, ప్రిన్సిపాల్, ఆంధ్ర మెడికల్ కాలేజి మచిలీపట్నం, పోస్టు విశాఖపట్నం—2 వారికి రు. 1 (ఒక రూపాయి మాత్రము) పంపి యార్డరుద్వారా లేక కాలేజి ఆఫీసు కౌంటర్ వద్ద చెల్లించి పొందిన రసీదుతో దరఖాస్తు చేసి పొందవలెను. మచిలీర్డరు పారములో పెద్ద అక్షరములలో అభ్యర్థి పూర్తి పేరు మరియు అడ్రసు వ్రాయవలెను. మరియుకుపని యార్డరు మూసివేసి "శానిటరీ యిన్‌స్పెక్టర్సు కోర్సునకు" అనికూడ వ్రాయవలెను. అభ్యర్థుల పేర్లు, అడ్రసులు స్పష్టముగా తెలియకుపన్నపుడు మనియార్డర్లు నిరాకరింపబడును. లేక అందుకొన్నా కూడా ఫారములు పంపబడవు. పోస్టేజి స్టాంపులు లేక పోస్టు ఆర్డర్లతోను దరఖాస్తు ఫారములకై పంపబడు అభ్యర్థనలు గుర్తింపబడవు.

ఎస్. ఎస్. యల్. సి. గాని దానికి సమాన మైన పరీక్షయందుగాని, ఉత్తీర్ణత మొత్తము మీద 40% మార్కులు పొంది తేది 15—7—72 నాటికి 16 యేండ్లు నిండి 28 యేండ్ల వయస్సు మించని, అర్హత గల అందరు శుభ కోర్సునకు దరఖాస్తు చేయుటకు అర్హులు. యూనిబిర్యుటీ కోర్సులు చదువుటకు అనర్హులైన అభ్యర్థులు శానిటరీ యిన్‌స్పెక్టర్ కోర్సునకు తీసుకొనబడుదురు. పుట్టు భాస్తు ఫారములు జారీచేయుటకు ఆఖరు తేది 9—6—72 సా. 5 గంటలు మరియు పూర్తి చేసిన ఫారములు అందుకొనుటకు ఆఖరు తేది 20—6—72 సా. 5 గంటలు. 20—6—72 తేది తరువాత దాఖలైనవి తిరస్కరింపబడును. అసంపూర్ణముగా తిరస్కరింపబడిన దరఖాస్తులు వేరుగుకు పోవుట కారణములైనవి గుర్తింపబడవు.

ప్రిన్సిపాల్,
ఆంధ్ర మెడికల్ కాలేజి
విశాఖపట్నం. (తేదీ)

"కొత్త పానీయానికి" మార్కెట్ తెచ్చే పద్ధతి

విజయవాడ "సేల్సు క్లబ్" సమావేశంలో చర్చ

విజయవాడ, మే 8 : ఒక కొత్తరకం పానీయాన్ని మార్కెట్‌లో ప్రవేశ పెట్టే ముందు అది త్రాగేవారి తత్వం రుచి, అభిరుచి యీ రెంటిని క్షుణ్ణంగా పరిశీలించాలి. దానికి ముందు మార్కెట్‌లోకి పెట్టబోయే ఆ పానీయాన్ని 10 రూబాలుగానైనా తయారుచేసి ఈ పది రూబాలు లభించే ఆదరణ వాటికి గల ఆకర్షణ ముప్పైను అంశాలపై నిపుణులచే పరిశీలన చేయించాలి. మార్కెట్‌యొక్క స్థితిని అది మనంప్రవేశ పెట్టే పానీయానికి యిచ్చే పోటీని పరిగణలోకి తీసుకోవాలి చివర ఒక "నివాదం" రూపొందించి ప్రచారంలో పెట్టాలి. ఈ ప్రచారం కూడా మొదట యీ పానీయాన్ని ప్రయోగాత్మకంగా పది పరిహేను దుకాణాలకు యిచ్చి 14, లేక 15 వారాలపాటు దాని యొక్క ప్రజాదరణ అమ్మకాలు గమనించాలి" ఈ అంశాలన్నీ నేటి సాయంకాలం స్థానిక మనోరమహోటల్‌లో సేల్సుక్లబ్ వారి ఆధ్వర్యాన ఏర్పాటైన సభలో డా: జె. మదర్యనరావు వివరించారు. శ్రీ రావు కోకా కోలా విరుపతి సంస్థలో మార్కెటింగ్ సమాచారశాఖ మేనేజరు. అటు తరువాత యీ అంశంపైన సభ్యులతో యిష్టాగోష్ఠి చర్చ జరిగింది. ఈ క్లబ్ లక్ష్యాలలో ముఖ్యమైనది మార్కెటింగ్ మార్గాలపైన సదర్థాలను అమ్మటంలో గల నూతన విధానాలపైన చర్చించటం. నేటి సమావేశానికి శ్రీ వి. బి. జి. శర్మ అధ్యక్షత వహించారు. క్లబ్ కార్యదర్శి శ్రీ బి. వి. సూర్యనారాయణ స్వాగతం చెప్పి ముఖ్య అతిథిని పరిచయం చేశారు.

ఏజెంట్లు కావలెను

మా 1973 క్యాలెండర్లకు, లేబిల్సుకు, ఆర్డర్సు నత్రికలకు, పేపర్ సంచులకు ఆర్డర్లు పొందుటకు ఏజెంట్లు కావలెను. ఆసక్తిగలవారు కమిషన్ యివ్వబడును. వివరములకు ఇంగ్లీషులోనే వ్రాయండి. Parasakthi Picture Mart, Sivakasi (T.Naidu)

కావలెను

మెట్రిక్ పరీక్షకు 1. ఇంగ్లీషు 2. గణితం సరియు సైన్సు బోధించుటకు అనుభవమున్న BEd ఉపాధ్యాయులు మే నెల 20 వ తేదీలోపు దరఖాస్తులు పంపవచ్చును.

విశ్వకవి విద్యానికేతన్,
జమిగొల్వేపల్లి, కృష్ణాజిల్లా.

ఏజెంట్లు కావలెను

ఈ క్రింది పట్టణాలలో ఆంధ్రపత్రిక దిన పత్రిక, పవిత్ర వార పత్రిక మరియు భారతదేశ వారి స్వంత బాధ్యతపై విక్రయించుటకు న్యూస్ వెండర్లు కావలెను.

ఊరు		జిల్లా
టంగుటూరు	—	ఒంగోలు
పీమకుర్తి	—	"
మల్కిపురం	—	తూర్పుగోదావరి
మహబూబాబాద్	—	వరంగల్
కూచిపూడి	—	కృష్ణా

మేనేజరు, ఆంధ్రపత్రిక.

హోమియోపతి

హోమియోపతి డాక్టరుగా రిజిస్టరై పొందుటకై ఇంగ్లీషు లేక హిందీలో వ్రాయండి Board of Homeopathic Practitioners Punjab, Fazilka (Punjab)

హైకోర్టు ఆఫ్ జుడికేచర్, మద్రాసు.

I. P. No. 44 of 1966

ఇన్‌సాల్వెంట్: కె. సుబ్బరాయరెడ్డి విషయములో (ఇన్‌సాల్వెంట్) అప్లికెంట్: కె. సత్యనారాయణరెడ్డి రెస్పాండెంట్: మద్రాస్ ఆఫీషియల్ అసైనీ. గమనించుట కొరకు.

1. రామచంద్రం. 2. వాసంతి.
3. కె. సుబ్బరాయయ్య 4. కె. [illegible]
5. కె. సరోజిని 6. కె. [illegible]
7. కె. సుశీల 8. కె. జయంతి.
9. శ్రీమతి కె. [illegible]
10. కుమారి కె. ఇందిర
11. కె. రాధాకృష్ణ, కావలి, ఆంధ్రప్రదేశ్.

పై ఇన్‌సాల్వెంట్ పెటిషన్ తారీఖు 2.5.1972 వ తేదీన అయి యుండగా దానిపై [illegible] జగిలుపూడి వెంకటసుబ్బయ్య యొక్క పిటిషను [illegible] వారుమరియు మీరందరు నెం. 30 తేదీ 1972 దరఖాస్తు మీద తేది 26—4—72 న కోర్టువారు [illegible] చేయబడి యున్నారని యీ నోటీసు ద్వారా [illegible] గారికి తెలియజేస్తున్నది.

పిటిషను కాంక్షితులకోసమే పిటిషను అనేదిగుర్తు. ఇన్‌సాల్వెంట్ దాఖలు తేది నెం. 348 అప్ 1969 దరఖాస్తు తేది 30—6—72 ఉ: 10—45 గంటలకు మీరందరు ఇన్‌సాల్వెన్సీ కోర్టు యందు హాజరు అయి [illegible] వేయబడియున్నది. ఈ విషయములో మీకు యేమైన అభ్యంతరాలు [illegible] మీరు [illegible] తేదీనాడు [illegible] తేదీనాడు [illegible] కారణములైనవి గుర్తింపబడవు. తేదీనాడు [illegible] రద్దు చేయబడును.

[illegible]
[illegible] 72
[illegible]

ఎం. కల్యాణసుందరం,
[illegible] తరపున అడ్వకేట్.



విజయవాడ మహిళామండలిలో ఉచిత వైద్య కేంద్రాన్ని లయన్స్ గవర్నర్ ప్రారంభోత్సవం చేశారు.

సంజీవయ్య భౌతిక కాయానికి ఢిల్లీలో అంతిమ శ్రద్ధాంజలి

న్యూఢిల్లీ, మే 8 : భారత రాజధాని నగరంలో అన్నివర్గాలకు చెందిన ప్రముఖులు నేటి ఉదయం శ్రీదామోదరం సంజీవయ్య భౌతిక కాయానికి అంతిమ శ్రద్ధాంజలి ఘటించారు.

జంతర్ మంతర్ రోడ్డులోని కాంగ్రెస్ అధ్యక్షుని నివాసంలో శ్రీ సంజీవయ్య భౌతిక కాయం ప్రజలదర్శనార్థం వుంచబడింది.

కేంద్ర మంత్రులు శ్రీ జగ్‌జీవన్‌రామ్, శ్రీ ఫక్రుద్దీన్ అలీఅహ్మద్, శ్రీ హనుమంతయ్య, డాక్టర్ కరణ్‌సింగ్ శ్రీ సంజీవయ్య భౌతిక కాయానికి అంతిమ శ్రద్ధాంజలి ఘటించారు.

వివిధ రాజకీయ సంస్థల తరపున శ్రీ సంజీవయ్య భౌతికకాయంపై పూలమాలలు వేయబడినాయి.

పార్లమెంటులోని కాంగ్రెస్‌పార్టీ తరపున శ్రీ వై. బి. చవాన్, కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ కార్యదర్శి శ్రీ కృష్ణకాంత్, లోక్‌సభ సభాపతి శ్రీ ఢిల్లాన్, సంస్థా కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ సాదిక్‌అలీలు పుష్పాంజలి సమర్పించిన వారిలో వున్నారు. తమిళనాడు ముఖ్యమంత్రి తరపున డి. ఎం. కె. పార్లమెంటరీ పార్టీ నాయకుడు శ్రీ మనోహరన్ పుష్పగుచ్ఛాన్ని పంపారు.

శ్రీ సంజీవయ్య అందరి గౌరవాన్ని పొందినటువంటి వ్యక్తి అని సంస్థా కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ సాదిక్ అలీ అన్నారు. ఆయన మృదుస్వభావం ఉత్తమమయిన లక్షణాలు ప్రత్యర్థులను కిమ్మనకుండా చేసేవని శ్రీ సాదిక్ అలీ అన్నారు.

శ్రీ సంజీవయ్య మృతి దేశానికి అతని సాహచర్యంటిదని ఆహార వ్యవసాయ శాఖా మంత్రి ఫక్రుద్దీన్ అలీ అహ్మద్ చెప్పారు.

భారతమాత ప్రతిభావంతుడయిన ఒక పుత్రుని కోల్పోయినదని కాశ్మీర్‌ముఖ్యమంత్రి శ్రీ షయ్యద్ మీర్ ఖాసిం తన సంతాప సందేశంలో పేర్కొన్నారు.

అతిశీలకమయిన సమయంలో శ్రీ సంజీవయ్య సేవలు దేశానికి లేకుండా పోయాయని హర్యానా ముఖ్యమంత్రి శ్రీ బన్సీలాల్ అన్నారు.

శ్రీ సంజీవయ్య ప్రముఖ దేశభక్తుడని అనుభవజ్ఞుడయిన పరిపాలనావేత్త అని ఆయన మృతివల్ల నిర్వర్తిస్థలోటు భర్తీ చేయలేదని పంజాబ్ ముఖ్యమంత్రి శ్రీ జ్ఞానీ జైల్‌సింగ్ అన్నారు. శ్రీ సంజీవయ్య వంటి సమర్థుడయిన వ్యక్తి ఈ దశలో కన్నుమూయడం తీరని నష్టమని శ్రీ మొరార్జీదేశాయ్ పేర్కొన్నారు.

శ్రీ సంజీవయ్య కాంగ్రెస్ మూలస్తంభ మని యు. పి. ముఖ్యమంత్రి శ్రీ కమలాపతి త్రిపాఠీ లక్నోలో ప్రకటించారు.

భక్తవత్సలం సంతాపం

శ్రీ సంజీవయ్య మృతి పలితంగా దేశానికి, కాంగ్రెసు పార్టీకి తీరని నష్టం వాటిల్లినదని తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి శ్రీ ఎం. భక్తవత్సలం అన్నారు.

ఈయన యువకుడుగా ఉన్నప్పుడే ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి పదవిని, కాంగ్రెసు అధ్యక్ష పదవిని అలంకరించారని, ఈయన ఆంధ్రలోనే కాక, తమిళనాడులో కూడా పేరు ప్రఖ్యాతులు కలిగి ఉన్నారని శ్రీ భక్తవత్సలం తన సంతాప ప్రకటనలో పేర్కొన్నారు.

గుజరాత్ ముఖ్యమంత్రి

శ్రీ సంజీవయ్య గొప్పదేశభక్తుడని, త్యాగమూర్తి అని గుజరాత్ ముఖ్యమంత్రి శ్రీ మధవ్‌సాంగ్ సోలంకి తన సంతాప సందేశంలో పేర్కొన్నారు.

బలరాజ్‌మధోక్

శ్రీ సంజీవయ్య ఆకస్మిక మృతివల్ల తాను దిగ్భ్రాంతి చెందానని ఈయన ఇంకా యువకుడేనని, దేశానికి ప్రయోజనకరమైన పనులు చేశారని జమ్మూకాశ్మీర్ ముఖ్యమంత్రి శ్రీ బలరాజ్ మధోక్ తన సంతాప ప్రకటనలో పేర్కొన్నారు.

శ్రీ విశ్వనాథన్

శ్రీ సంజీవయ్య మృతి కాంగ్రెసు పార్టీకి, దేశానికి తీరని లోటని కాంగ్రెసు అధ్యక్షస్థానాన్ని అలంకరించిన మొదటి హరిజనుడు ఈయనే అని, ఆయన అభ్యుదయ భావాలు కల వ్యక్తి అని కేరళ ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కె. కె. విశ్వనాథన్ తన సంతాప సందేశంలో తెలియజేశారు.

కేరళ సంస్థాకాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కె. శంకర నారాయణన్ కూడా శ్రీ సంజీవయ్య మరణానికి సంతాపం తెలియజేశారు.

శ్రీ సంజీవయ్య దేశానికి చేసిన సేవలు అజరామరమయినవని గుజరాత్ ముఖ్యమంత్రి శ్రీ మధవ్‌సాంగ్‌జీ రాజకోటలో ప్రకటించారు.

సంస్థా కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ సంతాపం

న్యూఢిల్లీ, మే 8 : సంస్థా కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ నేడిక్కడ సమావేశమై కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ సంజీవయ్య, సంస్థా కాంగ్రెస్ కోశాధికారి శ్రీ కమల నయన బజాజ్ మృతివల్ల సంతాపం తెలుపుతూ తీర్మానాలు చేసింది.

ఈ సమావేశానికి శ్రీ మొరార్జీ దేశాయ్ అధ్యక్షత వహించారు.

రాజాజీ జోహార్లు

మద్రాసు, మే 8 : శ్రీ సంజీవయ్య మృతి వల్ల పరిణామలకు సంభవించిన నష్టం ప్రతి ఒక్కరికీ నష్టమేనని శ్రీ సి. రాజగోపాలాచారి తన సంతాప ప్రకటనలో అనారు.

మద్రాసు రాష్ట్రంలో 1952లో శ్రీ సంజీవయ్య మంత్రిగా పని చేశారని, ఆయన పరులకు ఆదరణ చేయని ఉత్తమ సహచరుడని రాజాజీ పేర్కొన్నారు.

దక్షిణ మధ్యరైల్వే కార్మిక సంఘం జోహార్లు

హైదరాబాద్, మే 8 : దక్షిణ మధ్యరైల్వే కార్మిక సంఘం నేడు తమ కోర్కెల దినోత్సవం పండగ్రంగా ప్రదర్శనలు జరుపదలచారు. కాని శ్రీ సంజీవయ్య మృతి కారణంగా ఈ ప్రదర్శనలు వాయిదా వేసింది.

శ్రీ సంజీవయ్య మృతివల్ల కార్మిక లోకం తమ నాయకుని కోల్పోయినదని ఈ సంఘం తమ సంతాపం తెలుపుతూ తీర్మానించింది.

శ్రీ నరోత్తమరెడ్డి సంతాపం

శ్రీ సంజీవయ్య అకాలమృతి విస్తుపాటు కలిగించిందని, ఆయన మృతి వల్ల దేశం గొప్ప దేశభక్తుని కోల్పోయిందని, ఉస్మానియా విశ్వ విద్యాలయం ఉపాధ్యక్షుడు శ్రీ నరోత్తమరెడ్డి పేర్కొన్నారు. శ్రీ సంజీవయ్య ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు తాము రాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షులుగా వ్యవహరించామన్నారు.

ఉస్మానియా విశ్వ విద్యాలయ కళాశాలలను, అనుబంధ కళాశాలలను ఈ లోటుకు సంతాప సూచకంగా మూసివేయ వలసిందిగా ఉత్తర్వు చేశారు.

చెనారెడ్డి శాసనమంత్రి రాజారాం విచారం

చేవెళ్ల మర్గాల శాసన మంత్రి శ్రీ గడ్డం రాజారాం నిజామాబాద్ దగ్గర ఈ ఉదయం సంజీవయ్య మరణవార్త విని హుటాహుటిన హైదరాబాదు వచ్చారు. శ్రీ సంజీవయ్య మరణంపట్ల విచారం వెలిబుచ్చుతూ ఆయన ఈ సందేశం ఇచ్చారు:

నిజంగా శ్రీ సంజీవయ్య మృతి వార్త ఆకస్మికమయి వచ్చి పడింది. రెండు రోజుల క్రితం ఆయన వాతో ఎంతో శ్రద్ధగామాట్లాడారు. ఇంత త్వరగా ఆయన అంతం ఉన్నదని అనుకోలేదు. పీడిత జనులకు శ్రీ సంజీవయ్య పేరు వినడంతో సంజీవని దొరికినట్లే ఉన్నది. అతను ఉదార హృదయుడు, పరిశుద్ధ అంతరంగుడు, దివ్యమైన మనిషి. వారి ఆత్మకు శాంతి కలుగు గాక.

శ్రీ ముత్యాల ప్రసాద్

హైదరాబాద్, మే 8: కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ సంజీవయ్య మృతివల్ల దేశానికి తీరని లోటు ఏర్పడిందని శ్రీ ముత్యాల ప్రసాద్ పేర్కొన్నారు. దేశంలో ఆర్థిక విప్లవం నడుస్తున్న తరుణంలో ఆయన పోవడం లోటు అన్నారు.

శ్రీ సంజీవయ్య కుటుంబం వారికి తమ సానుభూతిని తెలియజేశారు.

శ్రీ సంజీవయ్య భౌతిక కాయం హైదరాబాద్‌కు తరలింపు

విమానాశ్రయంలో ప్రధాని ప్రభృతుల వీడ్కోలు

న్యూఢిల్లీ, మే 8 : శ్రీ సంజీవయ్య భౌతిక దేహాన్ని తీసుకుని ఇ. ఏ. ఎస్.కు చెందిన ప్రత్యేక విమానం ఢిల్లీ నుంచి నేటి మధ్యాహ్నం హైదరాబాద్‌కు బయలుదేరింది.

భౌతిక దేహాన్ని హైదరాబాద్‌కు పంపడానికి పాలం విమానాశ్రయానికి వచ్చిన వారిలో ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి, కేంద్రమంత్రులు ఇతర నాయకులు ఉన్నారు.

ఈ విమానంలో కేంద్ర టూరిజం, పౌర విమానయానశాఖ మంత్రి డాక్టర్ కరణ్‌సింగ్ కూడా ఉన్నారు. రేపు హైదరాబాద్‌లో శ్రీ సంజీవయ్య భౌతిక దేహానికి అంత్యక్రియలు జరిగినప్పుడు భారత ప్రభుత్వ ప్రతినిధిగా శ్రీ కరణ్‌సింగ్ హాజరవుతారు.

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి శ్రీ సంజీవయ్య గృహానికి వెళ్లి ఆయన భౌతికదేహంపై పుష్పగుచ్ఛాన్ని ఉంచి శ్రద్ధాంజలి ఘటించారు. ఆ తర్వాత భౌతిక దేహాన్ని కాంగ్రెసు కార్యాలయంనుంచి తీసుకుని వెళ్లారు. కాంగ్రెసు కార్యాలయంనుంచి బాబులేని శకటంపై పుష్పశయ్యా [illegible] భౌతికకాయాన్ని ఉంచి పాలం విమానాశ్రయానికి తీసుకు వెళ్లారు.

విమానాశ్రయంలో శ్రీమతి ఇందిరాగాంధి శ్రీ సంజీవయ్య సతీమణి శ్రీమతి కృష్ణ వేణితో కొంతసేపు గడిపి తన సానుభూతి తెలిపి వెళ్లారు.

విమానాశ్రయానికి వచ్చినవారిలో ఆర్థిక మంత్రి శ్రీ వై. బి. చవాన్, రక్షణ మంత్రి జగ్‌జీవన్‌రాం, లోక్‌సభ సభాపతి, జి. ఎస్. ఢిల్లాన్ సి. పి. ఐ. నాయకులు భూపేష్‌గుప్తా, రాజ్యసభ ఉపాధ్యక్షుడు గౌరి సహచరులు ప్రభృతులు ఉన్నారు.

మంత్రి బత్తిన సుబ్బారావు సంతాపం

హైదరాబాదు, మే 8: శ్రీ సంజీవయ్య గారి ఆకస్మిక మరణ వార్త నేడు ప్రజలందరినీ నివ్వెరపరచింది. ఆయన అకాల మరణం వల్ల యావద్భారత దేశానికి తీరని నష్టం కలిగింది. ఆయన దళిత ప్రజలకు ఒక కల్పతరువు. దళిత ప్రజల సంక్షేమం కోసం ఆయన ఎంతో కృషి చేశారు. ఇప్పుడు ఇందిరాగాంధి నాయకత్వంలో ఏర్పడినస్థిర ప్రభుత్వాన్ని ఆయన అంగీకరించగలిగారు. ఆయన ఆజాతశత్రువు. ఆయనకు అందరూ మిత్రులే. ఆయన ఎల్లప్పుడూ చిరునవ్వులో ఎవ్వరి మనస్సు నొప్పించకుండా ఎట్లాంటి గడ్డు సమస్యలనైనా సులభంగా పరిష్కారం చేయగల అతిశయ ప్రజ్ఞాశాలి. ఈ నవ సమాజ స్థాపనకు ఇందిరాగాంధిగారికి చేయూతనిచ్చి ప్రజలలో ప్రజలలో ఉన్న సంఘిక ఆర్థిక అసమానతలను తొలగించాలన్నది ఆయన ముఖ్యమైన కోరిక. ఈ కోరికను చెందేట్లు ఆయన ఆత్మకు శాంతి కలుగ చేయడం మన ధర్మం. ఆయన ఎంతో ఆదర్శ ప్రాయంగా జీవన్ని ముందుకు నడిపిస్తున్న ఈ తరుణములో ఆయన మరణించడం దేశ ప్రజలకు ప్రత్యేకించి దళిత ప్రజాజీవనానికి తీరని లోటు. దేశ ప్రజలు పరిణామ పిల్లల దుఃఖ సముద్రములో మునిగి ఉన్నారు. ఆయన కుటుంబ సభ్యులకు నా సానుభూతిని తెలియజేస్తున్నాను.

శ్రీ కోడాడ నరసింహారావు

ఏలూరు, మే 8: దేశంలోని కళాకారులకు సాంస్కృతిక పరాయణులకు శ్రీ సంజీవయ్య మరణ వార్త పిడుగుపాటు వంటిదని తమ విచారాన్ని వ్యక్త పరుచుచూ శ్రీ కోడాడ నరసింహారావు పేర్కొన్నారు. మానవుడు నాట్య కళను సముద్ధరించిన వ్యక్తి శ్రీ సంజీవయ్య అని కూచిపూడి నృత్య విశ్వవిద్యాలయాన్ని నెలకొల్పాలని ఆయన భావించారని శ్రీ నరసింహార

కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ సంజీవయ్య ఆకస్మిక మరణం

గుండెపోటుతో ఆదివారం రాత్రి కన్నుమూత: ప్రధాని ప్రభృతుల సంతాపం

న్యూఢిల్లీ, మే 8 : అఖిల భారత కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ దామోదరం సంజీవయ్య గుండెపోటు కారణంగా నిన్న రాత్రి యిక్కడ ఆకస్మాత్తుగా మరణించారు.

శ్రీ సంజీవయ్య వయస్సు 51 సంవత్సరాలు.

ఆయన మరణవార్త తెలియగానే ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి, పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి శ్రీ రాజబహదూర్, ఎం.పి.లు ఇతర మంత్రులు, శ్రీ చంద్రశేఖర్, శ్రీ కృష్ణకాంత్ సహా పలువురు పార్లమెంట్ సభ్యులు శ్రీ సంజీవయ్య ఇంటికి వెళ్లారు.

శ్రీ సంజీవయ్య భౌతిక కాయాన్ని నేడు విమానంలో హైదరాబాద్‌కు తీసుకు వెళ్లడానికి ఏర్పాట్లు చేస్తున్నారు. ఆయన మరణవార్తను కర్నూలులో ఉన్న ఆయన తల్లికి తెలియజేశారు. ఆమె వయస్సు 80 సంవత్సరాలు.

భారత జాతీయ కాంగ్రెసు అధ్యక్ష పదవిని అధిష్ఠించిన తొలి హరిజన వ్యక్తి శ్రీ సంజీవయ్య. ఒక రాష్ట్రానికి (ఆంధ్ర ప్రదేశ్‌కు) ముఖ్యమంత్రి అయిన తొలి హరిజనుడు కూడా ఆయనే. 1960లో శ్రీ సంజీవయ్య ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి అయినారు. 1962లో స్వాతంత్ర్య ఎన్నికలు జరిగేవరకు ఆయన ఆ పదవిలో ఉన్నారు.

1962లో శ్రీ సంజీవయ్య అఖిలభారత కాంగ్రెసుకు అధ్యక్షుడయినారు. ఆయన రాజకీయ జీవితం 1950లో ప్రారంభమయింది. అప్పుడు ఒక ఏడాదిపాటు ఆయన పార్లమెంట్ సభ్యుడుగా ఉన్నారు. 1952 ఎన్నికలలో ఆయన కర్నూలుజిల్లాలోని పత్తికొండ రిజర్వు నియోజకవర్గం నుంచి అప్పటి ఉమ్మడి మద్రాసు రాష్ట్ర శాసనసభకు ఎన్నికయ్యారు. అప్పుడు మద్రాసు రాష్ట్రంలో రాజాజీ మంత్రి వర్గంలో శ్రీ సంజీవయ్య గృహ నిర్మాణ, సహకార శాఖల మంత్రిగా నియమితులైనారు. అప్పుడు ఆయన వయస్సు 30 సంవత్సరాలు.

ఆ తరువాత 1953లో ఆంధ్ర కేసరి ప్రకాశం పంతులుగారి నాయకత్వాన ఏర్పడిన ఆంధ్ర మంత్రివర్గంలో శ్రీ సంజీవయ్య వర్కుమేన్, ప్రజారోగ్య శాఖల మంత్రిగా పని చేశారు. 1955లో మధ్యంతర ఎన్నికల అనంతరం డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డి నాయకత్వాన ఏర్పడిన మంత్రి వర్గంలో ఆయన రవాణా, సహకార మంత్రిగా పని చేశారు.

1956 నవంబర్ 1న ఆంధ్రప్రదేశ్ ఆవిర్భవించిన తరువాత శ్రీ నీలం సంజీవ రెడ్డి / ముఖ్యమంత్రిగా ఏర్పడిన మంత్రి వర్గంలో శ్రీ సంజీవయ్య స్థానిక స్వపరిపాలన, కార్మిక శాఖలను నిర్వహించారు.

కేంద్రంలో నెహ్రూ మంత్రివర్గంలోను, శ్రీమతి ఇందిరాగాంధి మంత్రివర్గంలోను కూడా శ్రీ సంజీవయ్య మంత్రిగా పని చేశారు.

1969 లో కాంగ్రెస్ చీలిపోయిన అనంతరం 1971 లో శ్రీ సంజీవయ్య రెండుసార్లు అఖిలభారత కొత్త కాంగ్రెసుకు అధ్యక్షులైనారు.

శ్రీ సంజీవయ్య 1921 ఫిబ్రవరి 14 వ తేదీన కర్నూలు జిల్లా పెదపాడులో నిరుపేద హరిజన కుటుంబంలో జన్మించారు. విద్యాభ్యాసం కోసం రోజూ ఆయన తమ గ్రామానికి 5 మైళ్ల దూరంలో వున్న కర్నూలు వెళ్లి వచ్చేవారు. 1942 లో ఆయన అనంతపురం ఆర్ట్స్ కళాశాలనుంచి పట్టభద్రులైనారు. ఆర్థిక దుస్థితి మూలంగా ఆయన పై చదువులకు వెళ్లలేక పోయారు. ఉదర పోషణార్థం పౌరసరఫరా శాఖలో గుమాస్తాగా చేరారు. కొన్నాళ్లకు ఇన్‌స్పెక్టర్‌గా ప్రమోషన్ వచ్చింది. సంపాదన ద్వారా కూడబెట్టిన సొమ్ముతో లా చదివి 1949 లో మద్రాసులోనే శ్రీమతి జాస్తి సీతామహాలక్ష్మమ్మ దగ్గర అప్రెంటిస్‌గా చేరారు. ఆయన మంచి వక్తయే గాక, కవి, నటుడు కూడా. 1954 లో ఆయనకు వివాహమైంది.ఆయన భార్య పేరు శ్రీమతి కృష్ణవేణి.

ప్రధాని సంతాపం

శ్రీ సంజీవయ్య అకాల మరణం తమకు తీవ్ర దిగ్భ్రాంతి కలిగించిందని, పార్టీకి, దేశానికి వ్యక్తిగతంగా తమకు ఇది తీరని నష్టమని, ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి పేర్కొన్నారు.

"నుస్తీ మంచి కోలుకుంటున్న తరుణంలో మృత్యువు క్రూర హస్తం ఆయన మన మనుంచి దూరం చేసింది. అసుకోకుండా ఆయన ఉజ్వల భవిష్యత్తు అంతమై పోయింది" అని ఆమె అన్నారు.

ముఖ్యమంత్రి సంతాపం

శ్రీ సంజీవయ్య మృతి తమకు తీవ్రదిగ్భ్రాంతి కలిగించిందని, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు నిన్న రాత్రి హైదరాబాద్‌లో ఆయన మృతి వార్త తెలియజేసినప్పుడు సంతాపం ప్రకటిస్తూ అన్నారు.

చవాన్ సంతాపం

శ్రీ సంజీవయ్య సమర్థుడయిన పరిపాలకుడని, ఆయన మృతివల్ల ఏర్పడిన లోటు భర్తీ చేయ శక్యం కాదని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి శ్రీ వై. బి. చవాన్ నిన్న బొంబాయిలో పేర్కొన్నారు.

ఇస్మాయిల్ దిగ్భ్రాంతి

శ్రీ సంజీవయ్య అకాల మరణం తమకు తీవ్ర దిగ్భ్రాంతి కలిగించిందని, అఖిలభారత సి. పి. సి. సి. అధ్యక్షుడు శ్రీ మహమ్మద్ ఇస్మాయిల్ నిన్న హైదరాబాదులో పేర్కొన్నారు.

శ్రీ సంజీవయ్య తమ జీవితాన్ని దేశ సంక్షేమానికి అంకితం చేశారని, ఆయన జోహార్ అర్పించారు.

కామరాజ్ సంతాపం

శ్రీ సంజీవయ్య దేశానికి చేసిన సేవ ఎంతో విలువయినదని, ఆయన మరణం దేశానికి పెద్ద లోటని సంస్థా కాంగ్రెస్ నాయకుడు శ్రీ కామరాజ్ నిన్న రాత్రి మద్రాసులో పేర్కొన్నారు. రాష్ట్ర మంత్రిగా, కేంద్ర మంత్రిగా, కాంగ్రెసు అధ్యక్షుడుగా ఆయన తమ బాధ్యతలను చిత్తశుద్ధితో నిర్వహించారని, శ్రీ కామరాజ్ జోహార్లర్పించారు.

శ్రీ అర్స్ జోహార్లు

బెంగుళూరు, మే 8 : శ్రీ సంజీవయ్య మృతి తనకు దిగ్భ్రాంతిని కల్గించినదని మైసూరు ముఖ్యమంత్రి, శ్రీ దేవరాజ అరుస్ ప్రకటించారు. శ్రీ సంజీవయ్య గొప్ప అధ్యక్షుడు అని ఆయన జోహార్లు అర్పించారు.

శ్రీ సంజీవయ్య మహానాయకుడని మైసూరు ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కె. హెచ్. రంగ్‌నాథ్ పేర్కొన్నారు.

శ్రీ సంజీవయ్య ఏ లక్ష్యాలను సాధించడానికి అయితే పాటుపడ్డారో ఆ లక్ష్యాన్ని నెరవేరుస్తామని తాము శపథం చేస్తున్నామని ఆయన అన్నారు.

శ్రీ సంజీవయ్య సామ్యవాదానికి కట్టుబడిన వ్యక్తిఅని ఏం. పి. సి. సి. ప్రధాన కార్యదర్శి శ్రీ రఘువేంద్రదిగారిజాగీర్దార్ చెప్పారు.

శ్రీ సంజీవయ్య ఆకస్మిక మృతితో మానవ సమానత్వం మరియాదనాల కోసం పాటు పడిన ఒక గొప్ప వ్యక్తిని దేశంకోల్పోయినదని మైసూరు వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీ ఎస్. ఎం. కృష్ణ అన్నారు.

శ్రీ ఉమ్మర్ కోయా శద్ధాంజలి

కోజికోడ్, మే 8 : శ్రీ సంజీవయ్య స్వార్థరహిత సేవాదృక్పథాన్ని ప్రదర్శించి ముఖ్యంగా యువతరంలో మంచి ఉత్సాహం కలుగజేశారని కేరళ మాజీ మంత్రి శ్రీ పి. పి. ఉమ్మర్ కోయా పేర్కొన్నారు.

శ్రీ సంజీవయ్య మన నాయకులలో మణిపూసవంటివారని, హరిజన కులానికి సంబంధించి సంతవరకు ఆయన లేని లోటు తీరేది కాదని శ్రీ కోయా అన్నారు.

దురదృష్టకరం : తమిళనాడు గవర్నర్ వ్యాఖ్య

మద్రాసు, మే 8 : శ్రీ సంజీవయ్య ఆకస్మికంగా మరణించడం దురదృష్టకరమని, విషాదకరమని తమిళనాడు గవర్నర్ శ్రీ కె.కె. షా అన్నారు.

తాను చేసే పనిలో చిత్తశుద్ధిని ప్రదర్శించి, ముక్కుకు సూటిగా పోయే, శ్రీ సంజీవయ్య ప్రశంసనీయమయిన, శుభప్రదమయిన సంప్రదాయాలను పాటించారని, హరిజనుల కోసం ఆయన చేసిన సేవ, సామాన్య మానవునికి సేవ చేయాలన్న ఆయన ఆత్రతకు సుస్పష్టమయిన నిదర్శనమని శ్రీ షా తెలిపారు.

శ్రీ ఎస్ కె పాటిల్

బొంబాయి :—"శ్రీ సంజీవయ్య మహాజంగా చక్కటి వ్యక్తి. దురదృష్టవశాత్తు అధికార రాజకీయాలలో చిక్కుకున్నప్పటికీ ఆయన ఎన్నడూ అధికారం కోసం ప్రాకులాడలేదు. ఆయన ఎక్కడ పని చేసినాలక్కడి వారంతా ఆయనకు మిత్రులయ్యేవారు" అని సంస్థా కాంగ్రెసు నాయకుడు శ్రీ ఎస్. కె. పాటిల్ జోహార్లర్పించారు.

ముజిబుర్‌తో పాకిస్తాన్ సంబంధాలు

భుట్టో ఒప్పుకోలు

రావల్పిండి, మే 8 : బంగ్లాదేశ్ ప్రధాని షేక్ ముజిబుర్‌రహ్మాన్‌కు, పాకిస్తాన్‌కు మధ్య ఏదో ఒక రూపంలో సంప్రదింపులు జరిగాయని పాకిస్తాన్ అధ్యక్షుడు భుట్టో నిన్నిక్కడ ఒప్పుకోవడం జరిగింది. ఉభయ దేశాల మధ్య సంబంధాలను పూర్తిగా దృష్టిలో ఉంచుకుని ఈ సంప్రదింపులు సాగాయని శ్రీ భుట్టో చెప్పారు.

—:o:—

యాజ్జిక్ పరిస్థితి మెరుగు

అహ్మదాబాద్, మే 8: ఇక్కడి వి. ఎస్ ఆసుపత్రిలో గత నెల 25 నుంచి అస్థిర స్థితిలో వున్న పార్లమెంటు సభ్యుడు శ్రీ ఇందులాల్ యాజ్జిక్ పరిస్థితి గత రెండు రోజులుగా కొంత మెరుగయింది. అయితే పరిస్థితి ప్రమాద దశను అధిగమించలేదు.

భారత్ పై మళ్లీ పాకిస్తాన్ దాడి తప్పదు

—వాజ్‌పాయీ హెచ్చరిక

భగల్పూర్, మే 8 : ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధి, పాకిస్తాన్ అధ్యక్షుడు భుట్టో మధ్య జరిగే అధినాయక సమావేశం ఫలితాలతో నిమిత్తం లేకుండా, భారత దేశంపై మరల పాకిస్తాన్ దాడి చేయడం తథ్యంగానే కనిపిస్తున్నదని జనసంఘం అధ్యక్షుడు శ్రీ ఎ. బి. వాజపాయీ నిన్నక్కడ చెప్పారు.

పార్టీ సభ్యుల మండలి సమావేశం అనంతరం శ్రీ వాజపాయీ పత్రికల వారితో మాట్లాడుతూ, భారతదేశంలో ఉన్న తమ 93 వేలమంది యుద్ధ ఖయిదీలను విడుదల అయ్యేటట్లు చూడడానికి ఈ చర్చలలో పాకిస్తాన్ ప్రయత్నించగలదన్నారు. వారిని విడిపించుకోవడంలో పాకిస్తాన్ వీలు వున్నప్పుడు ఆ దేశంలో అసంతృప్తి బయలు దేరగలదని, అప్పుడు ప్రజల దృష్టిని మళ్లించడానికి భారతదేశంపై దాడి చేయడం జరుగవచ్చునని ఆయన అన్నారు. అలాకాక, యుద్ధ ఖైదీలను పాకిస్తాన్ విడిపించుకోగలిగితే, దేశం తన సైనిక యంత్రాంగాన్ని త్వరలో పునరుద్ధరించుకుని, భారతదేశంపై దాడి చేయగలదన్నారు.

భారతదేశంపై పాకిస్తాన్ మళ్లీ జరిపే దాడిలో, పాకిస్తాన్‌కు చైనా, అమెరికాలు బాగా బలపరచగలవనే తాము భావిస్తున్నామన్నారు.

ఎలాంటి సందర్భంలోనయినా యుద్ధ ఖయిదీలను తిరిగి పంపడానికి భారతదేశం అంగీకరించరాదని శ్రీ వాజపాయీ అన్నారు. పైగా ఖయిదీలను విడుదల చేయడానికి భారతదేశం ఒప్పుకోకుండా అంగీకరిస్తే చాలదనీ, ఈ సమస్యపై జరిగే చర్చలలో బంగ్లాదేశ్ కూడా భాగస్వామి కావలసి ఉన్నదనీ అన్నారు.

—:o:—

రష్యా ఉక్కుతో భారత్‌లో బోల్టుల తయారీ

సరకు తిరిగి రష్యాకు ఎగుమతి : మాస్కో ప్రతిపాదన

మాస్కో, మే 8 : సోవియట్ ఉక్కుసరుకు భారతదేశంలో బోల్టులు, స్క్రూలుగాతయారు చేసి, ఆ సరకును తిరిగి సోవియట్ యూనియన్‌కే ఎగుమతి చేయడానికి ఉద్దేశించిన ఒక ప్రతిపాదన రష్యా ప్రభుత్వం చేసింది. ఈ ప్రతిపాదనను అమలు జరుపడం వల్ల భారతీయ ఇంజనీరింగ్ పరిశ్రమలలో ఉపాధి కల్పనావకాశాలు మెరుగవుతాయి.

భారత విదేశీ వాణిజ్యశాఖ మంత్రి శ్రీ ఎల్. ఎన్. మిశ్రా నిన్న యిక్కడ సోవియట్ ఉపప్రధానమంత్రి శ్రీ వెనియమిన్ డిమిత్రీవిచ్‌ను కలుసుకున్నప్పుడు శ్రీ డిమిత్రీవ్‌పై ప్రతిపాదన చేశారు.

శ్రీ మిశ్రా మొన్న మరో ఉపప్రధాని శ్రీ నికొలాయ్ టెబకోవ్‌ను కూడా కలుసుకున్నారు.

వనస్పతి ధర తగ్గుదల

న్యూఢిల్లీ, మే 8: వేరుశనగ నూనె ధరలు ఇటీవల తగ్గినందువల్ల అన్ని మండలాలలోను వనస్పతి ధర కిలోకు పది పైసల వంతున తగ్గించారు. దీని ప్రకారం దక్షిణ మండలంలో విడిగా అమ్మే వనస్పతి ధర కిలోకు రు. 4.84; రెండు కిలోల డబ్బా రు. 11.21; 4 కిలోల డబ్బా రు. 21.38.

పశ్చిమబెంగాల్ ఎన్నికలు కేవలం "విద్రోహచర్య"

విజయవాడ సభలో మార్క్సిస్టుపార్టీ నాయకుడు శ్రీ జ్యోతిబాసు ఆరోపణ

విజయవాడ, మే 8 : పశ్చిమబెంగాలులో 1972లో జరిగిన ఎన్నికలు పార్లమెంటరీ పద్ధతి స్వేచ్ఛగా స్వతంత్రంగా జరిగిన విద్రోహ చర్య తప్ప వేరేమీ కాదు. ఈ విద్రోహ చర్య కూడా శ్రీమతి ఇందిరాగాంధి నాయకత్వాన ఢిల్లీలో జరిగిన కుట్ర వల్ల జరిగిందని నిన్న సాయంకాలం స్థానిక గాంధినగరంలో జరిగిన బహిరంగ సభలో మార్క్సిస్టు పార్టీ నాయకులు, పశ్చిమబెంగాల్ మాజీ ఉప ముఖ్యమంత్రి అయిన శ్రీ జ్యోతిబాసు తీవ్రంగా ఆరోపించారు.

"ఈ ఎన్నికలలో పోలీసుల అండదండలతో "కాంగ్రెసు గూండాలు" వేలాది వోటర్లను వోటు చేయకుండా త్రిప్పి పంపటం జరిగింది. పది పదిహేను మంది కాంగ్రెసు కార్యకర్తలు పోలింగు అధికారులను బెదరించి వేలాది వోటర్ల తరపున తామే ముద్రలు వేసి బ్యాలెట్ పత్రాలలో పెట్టారని కొన్ని చోట్ల బ్యాలెట్ పెట్టెలను తారుమారు చేయటం, మరికొన్ని చోట్ల మొదటి రోజు రాత్రే దొంగ వోట్లతో నింపబడిన పెట్టెలను తెచ్చి అసలైన బ్యాలెట్ స్థానంలో పెట్టటం లాంటి ఘోరాలు జరిగాయని శ్రీ బసు అన్నారు.

తన నియోజకవర్గములో మధ్యాహ్నం 12 గంటలకే మొత్తం లక్షా పద్నాల్గు వేల వోట్లలో లక్ష వోట్లు పోలైనాయి అనీ యంత్రాలు వోటు వేసినా ఇంత తొందరగా కాదిది ఇది ఎట్లా సాధ్యమైంది ? అని ఆయన ప్రశ్నించారు. లెక్కింపులో కూడా రెండేసి కాంగ్రెసు వోట్లను మార్క్సిస్టుపార్టీ వోట్లు కట్టటం ఆటు ఇటూ పెట్టి కట్టటం కట్టలలోని వోట్లన్నీ కాంగ్రెసువే అని లెక్కించటం జరిగింది అని ఆయన ఆరోపించారు.

ఆయన ఇంకా ఇలా అన్నారు :

ఈ ఎన్నికలపై మేము కేసులు పెట్టి రాదా ? అన్నారు కొందరు. కాని రాష్ట్రపరిధిలో ఇంతటి మోసం, కుట్ర, దగా జరిగితే ఎన్ని కేసులు పెట్టాలి ? పెట్టినా 5 సంవత్సరాలు దాకా అని ఈ దేశంలో తీర్పు గనుక మేము ప్రజలకై ప్రజల అండదండలతోనే పోరాడదలిచాము. కాంగ్రెసు మాత్రం ఇప్పుడు అక్కడ పరిపాలిస్తున్నది. మా పార్టీ అసెంబ్లీకి బాయ్‌కాట్ చేసింది.

అంతకు పూర్వం శ్రీ జ్యోతిబాసు పశ్చిమ బెంగాల్‌లో 1967 నుంచి తమ పార్టీ రెండు పర్యాయాలు ఏ విధంగా ప్రభుత్వంలోకి వచ్చిందీ ప్రజలకు ఏమేమి సేవలు చేసిందీ పూర్తి చరిత్ర అంతా వివరించారు.

శ్రీమతి ఇందిరాగాంధి బంగ్లాదేశ్ సంతానానికి ముందు పశ్చిమబెంగాల్ రాష్ట్రాన్ని మిలిటరీయంచి తతిమ్మా దేశంలో ఎన్నికలు అన్నారనీ, అప్పుడు తాము అభ్యంతరం చెప్పినా త్రోసివేశారనీ, దాని, పాకిస్తాన్ యుద్ధానంతరము బంగ్లాదేశ్ అవతరణ తరువాత, తమకు "గాలివాటు" ఉన్నదని పశ్చిమ బెంగాల్ సహా ఎన్నికలు అని ప్రకటించారు అని శ్రీ బసు వివరించారు.

పశ్చిమబెంగాలులో ఎన్నికలు స్వేచ్ఛగా న్యాయంగా జరగకూడదు అన్ననిర్ణయం ప్రధాని శ్రీమతి గాంధి నాయకత్వం తీసుకొనబడింది. రిజర్వు పోలీసులు స్వేచ్ఛగలు అండగా ఉండగా గూండాలచే ఇది సాధింపబడ్డది. ఎన్నికల కమిషనర్ కూడా కాంగ్రెసుకు విజేతలే అయినారు అని ఆరోపించారు.

పెద్ద పూరెగింపు అనంతరం జరిగిన ఈ సమావేశానికి శ్రీ మోటూరు హనుమంతరావు అధ్యక్షత వహించారు. శ్రీ జ్యోతిబసు ప్రసంగాన్ని శ్రీ హనిరెడ్డి సత్యనారాయణ అనువదించారు. తదుపరి శ్రీ ఏం. బసవపున్నయ్య ప్రభృతులు ప్రసంగించారు. సిటీ మార్క్సిస్టు పార్టీ కార్యదర్శి శ్రీ అయితా రాములు స్వాగతం చెప్పారు.

అన్నమాచార్య కీర్తనల ప్రచార ఆవశ్యకత

విజయవాడ సభలో ప్రముఖుల వివరణ

విజయవాడ, మే 8: తిరుమల—తిరుపతి దేవస్థానం సమాచార కేంద్రం (విజయవాడ) ఆధ్వర్యాన జరిగిన అన్నమాచార్య కీర్తనల పోటీలో గెలుపొందిన వారికి నిన్న సాయంత్రం ఇక్కడి అంధ్రా ఫిలిం చేంబర్ హాల్‌లో బహుమతి ప్రదానం జరిగింది.

సభకు శ్రీ పండితారాధ్యుల నాగేశ్వరరావు అధ్యక్షత వహించారు.

వేద పఠనంతో సభా కార్యక్రమం ప్రారంభమైంది. సమాచార కేంద్రం కార్యకలాపాలను వివరిస్తూ శ్రీ వై. నరసింహారావు నివేదికను సమర్పించారు.

శ్రీ మల్లెల శ్రీరామమూర్తి ప్రసంగిస్తూ ఈ సమాచారకేంద్రం అన్నమాచార్యుల కీర్తనల పోటీ గత సంవత్సరం కూడా నిర్వహించిందనీ, ఇది రెండవ పోటీ అనీ తెల్పారు. రాష్ట్రంలోని నలుమూలలకు చెందిన వారు ఉత్సాహంగా పాల్గొంటున్నారనీ, పోటీలకు బాలురకంటే బాలికలు ఎక్కువగా హాజరు అవుతున్నారనీ ఇలాంటి పోటీలు రాష్ట్రంలో ఇంకా అనేక చోట్ల నిర్వహించి, అన్నమాచార్యుల కీర్తనలు ప్రచారం చేయడం ఎంతైనా అవసరం అన్నారు.

విజయవాడలో అసంపూర్తిగా నిల్చిపోయిన తుమ్మలపల్లి ఆడిటోరియంను పూర్తి చేయడానికి తిరుమల—తిరుపతి దేవస్థానం సంసిద్ధత తెల్పిందనీ, అందుకు అనుమతి అభిస్తే, ఒక కళ్యాణ మండపం, సమాచార కేంద్రానికి కార్యాలయం సమకూరుతాయనీ శ్రీరామమూర్తి తెల్పారు.

పోటీలలో గెలుపొందినవారికి శ్రీ పండితారాధ్యుల నాగేశ్వరరావు బహుమతి ప్రదానం చేస్తూ, ఈ పోటీల నిర్వహణకు దేవస్థానం రు. 500 మాత్రమే ఇస్తున్నదనీ, కనీసం ఈ మొత్తాన్ని రు. 1000 లకైనా పెంచవలసిందిగా దేవాదాయశాఖ మంత్రికి, దేవస్థానం వారికి విజ్ఞప్తి చేస్తున్నామనీ అన్నారు.

పోటీలలో గెలుపొందిన వారిని బ్రహ్మోత్సవాలలో, తదితర ఉత్సవాలలో తిరుమల రప్పించి సారిచేత అన్నమాచార్య కీర్తనలు పాడించి యథోచితంగా సమ్మానించాలని కూడా దేవస్థానం వారికి ఆయన సూచించారు.

పోటీలలో మొదటి మూడు బహుమతులు పొందిన శ్రీ జి. బాలకృష్ణప్రసాద్ (ప్రథమ), కుమారి జి. జాన్సీ (ద్వితీయ), కుమారి కె. అలివేలు (తృతీయ) గారలకు సంపి కప్పులు అభించాయి. కుమారి కె. వి. గీత, శ్రీమతి సి. అరుణకుమారి గారలకు కన్సోలేషన్ బహుమతులుగా అన్నమాచార్యుని కీర్తనల పుస్తకాలు బహూకరించారు.

శ్రీయుతులు కె. వి. రెడ్డి, కె. ఆర్కాజీ రావు, పి. సూర్యారావు న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు.

శ్రీమతి కోకా రత్నమాంబ వందన సమర్పణలో సభా కార్యక్రమం ముగిసింది.

అంతకుముందు పోటీలలోనెగ్గినవారు అన్నమాచార్యుల కీర్తనలు గానం చేశారు. కుమారి పింగళి లక్ష్మి సంగీత కచేరీ చేశారు.

—:o:—

అలహాబాదు, మే 8 : ప్రఖ్యాత నిష్ణాతులయిన శ్రీ రాస్ బిహారీబోస్ సోదరి శ్రీమతి మహిళా బాలకృష్ణన్ (వయస్సు 100) గారు ఇటీలో ప్రమాదకర స్థితిలో ఆనారోగ్యంగా వున్నారు. పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం వెంటనే రు. 35 లు పింఛను ఇచ్చే పిండ సంతో ఆమె జీవిస్తున్నారు.

ప్రణాళికేతర బడ్జెట్‌లో రు 59 కోట్లు పొదుపు

ఈ ఏడాదిలో సాధించనున్నట్లు కేంద్ర ఆర్థికశాఖ నివేదికలో వెల్లడి

న్యూఢిల్లీ, మే 8 : ఇటీవల తీసుకున్న వివిధ చర్యల ఫలితంగా వర్తమాన సంవత్సరంలో ప్రణాళికేతర బడ్జెట్ (నైట్సేబు మినహా)లో రు. 59 కోట్లు పొదుపు చేసే అవకాశం ఉంటుందని ఆర్థిక శాఖ భావిస్తోంది.

దీర్ఘకాల అభివృద్ధి పథకాలు, అత్యవసర భావిలో కలిగే ఆర్థిక రంగం అవసరాలు దెబ్బతినకుండా ప్రణాళికలోని విడి పథకాలను కొన్నిటిని వాయిదా వేసే వీలున్నదేమో పరిశీలించవలసినదిగా వివిధ శాఖలను కోరినట్లు ఆర్థిక శాఖ వార్షిక నివేదికలో పేర్కొన్నారు.

వాయిదా వేయడానికి వీలు లేని పథకాల విషయంలోకూడా నిర్మాణం, ఉక్కు, అత్యవసరం కాని భవనాలు, పరికరాల భాగాల వంటి వాటిపై జరిగే ఖర్చులో ఎంతో జాగ్రత్త తీసుకుని, పొదుపు సాధించవలసి ఉన్నదని ఈ నివేదికలో పేర్కొన్నారు.

రవాణా జాతీయం అమలు మార్గాల పరిశీలక సంఘం

కేంద్ర రవాణాశాఖ ఏర్పాటు

న్యూఢిల్లీ, మే 8: రవాణాను త్వరితగతి జాతీయం చేసేపథకాన్ని అమలు చేయటానికి మార్గాలను సూచించటానికి కేంద్ర రవాణా మంత్రిత్వ శాఖ ఒక సంఘాన్ని నియమించింది.

ప్రస్తుతం వున్న చట్టానికి చేయదగిన సవరణలను గూడా ఈ సంఘం సూచిస్తుంది.

రవాణా అభివృద్ధి మండలి స్థాయిలో సంఘం ఇటువంటి పరిశీలక సంఘాన్ని నియమించవలసిందిగా సిఫార్సు చేసింది. స్థానిక సంఘ సమావేశం ఆటుమొన్న కేంద్ర రవాణామంత్రి రాజ బహదూర్ ఆధ్యక్షతన జరిగింది.

ఈ పరిశీలక సంఘం ఆగస్టు 15 లోగా తమ నివేదికను సమర్పించగలదు.

జనులిమిల్లు కార్మికుల సమ్మె తలరాపు విరమణ

కలకత్తా, మే 8 : జనులి మిల్లు కార్మికులు నేటి నుంచి తలపెట్టిన నిరవధిక సమ్మెను విరమించారు. త్రైపాక్షిక సమావేశంలో ఒప్పందం కుదిరినందువల్ల వారు ఈ సమ్మె తలంపును విరమించారు.

కార్మిక సంఘాల, యజమానుల ప్రతినిధుల మధ్య కుదిరిన ఈ ఒప్పందం ప్రకారం ప్రతి కార్మికునికి అలవెన్సులు సహా నెలకు కనీసవేతనం రు. 238 ఉంటుంది. ఈ ఒప్పందం 1975 మే 31 వరకు అమలులో ఉంటుంది. ఇందువల్ల వీరి కనీస వేతనం ఇప్పటికన్నా రు. 48.80 పెరుగుతుంది.

ఇంజనీరింగ్ వస్తువుల ఎగుమతి పెంపుదలకు కృషి

న్యూఢిల్లీ, మే 8 : జర్మన్, జపాన్ ఏలు మారకం విలువ పెంపుదల వల్ల ముఖ్యంగా హిందూమహా సముద్రం చిన్న సరాలలోని దేశాలకు భారత్ తన ఇంజనీరింగ్ వస్తువులు ఎగుమతి చేసే సమర్థత పెరిగింది కనుక ఈ ఏడాది భారత్ ఇంజనీరింగ్ వస్తువుల ఎగుమతి విశేషంగా పెరగడానికి కృషి చేయగలదు.

జనము, తేయాకు తర్వాత 1971—72 లో ఇంజనీరింగ్ వస్తువుల ఎగుమతివల్ల భారత్‌కు అధికాదాయం లభించింది. జనము ఎగుమతి వల్ల 170.37 కోట్లు, తేయాకు ఎగుమతివల్ల 87.70 కోట్ల రూపాయలు ఆదాయం లభించగా, ఇంజనీరింగ్ వస్తువుల ఎగుమతి వల్ల 82.47 కోట్ల రూపాయలు ఆదాయం లభించింది. 23 శాతం వీటి వల్ల ఆదాయం పెరిగింది.

విదేశ వాణిజ్య మంత్రిత్వ శాఖ వార్షిక నివేదిక సమసరించి ఈ ఇంజనీరింగ్ వస్తువుల ఎగుమతుల పెరుగుదల రేటు ఇంకా ఎక్కువ వుండవలసి వుంది కాని జనము, ఉక్కువంటి వాటి కొరత, అంతర్జాతీయ ద్రవ్య సంక్షోభం వల్ల ఏర్పడిన అస్థిరత ఇందుకు అవరోధం కలిగించినది.

1971, 1972 లో జనము, తేయాకుల ఎగుమతుల వల్ల ఆదాయం 70.11 కోట్ల, 26.65 కోట్ల రూపాయల మేరకు పెరిగింది. బంగ్లాదేశ్‌లో పరిస్థితి వల్ల జనము ఉత్పత్తుల ఎగుమతుల పెంపుదలకు బాగా వీలు కలిగింది. భారత జనము ఉత్పత్తులలో సగం వరకు అమెరికాకు వెళ్లి 87 కోట్ల రూపాయలు నిలువగల విదేశీమారక ద్రవ్యం లభిస్తున్నది.

సోవియట్ యూనియన్‌కు ఎగుమతులు కూడా 1.4 కోట్ల రూపాయల మేరకు పెరిగినవి. విద్యుత్ కొరత, కార్మిక సంక్షోభం పరిమితమైన ఉత్పత్తి శక్తి, వంటి వాటివల్ల పరిశ్రమ ఉత్పత్తి పెంపొందించ లేకపోయింది. లేనిపో ఈ ఎగుమతులు ఇంకా అభివృద్ధి చెంది వుండేవి.

—:o:—

హిదయతుల్లాకు యుగోస్లావియా అవార్డు

న్యూఢిల్లీ, మే 8: భారత మాజీ ప్రధాన న్యాయమూర్తి శ్రీ మహమ్మద్ హిదయతుల్లాకు యుగోస్లావియా అధ్యక్షుడు టిటో "ఆర్డర్ ఆఫ్ యుగోస్లావ్ ఫ్లాగ్ విత్ రిబ్బన్" బహూకరించారు.

యుగోస్లావియా అత్యున్నత అవార్డులలో దీనిది రెండవ స్థానం. తానాలాబ్దాల ప్రపంచ శాంతిపై గత జూన్ నెలలో బెల్‌గ్రేడ్‌లో జరిగిన అయిదవ ప్రపంచ మహాసభ విజయవంతం కావడానికి ఆయన యిచ్చిన లోన్జాలుసు పురస్కరించుకుని శ్రీ హిదయతుల్లాకు ఈ అవార్డు యివ్వబడింది.

రాష్ట్రపతి అల్లుని మృతి

ప్రధాని, పాత సంతాపం

న్యూఢిల్లీ, మే 8 : అల్లుని కోల్పోయినందుకు రాష్ట్రపతి శ్రీ గిరికి ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి, ఉపరాష్ట్రపతి శ్రీ జి. ఎస్. పాఠక్ సంతాప సందేశాలు పంపారు. తమిళనాడు ముఖ్యమంత్రి శ్రీ కరుణానిధి కూడా సంతాపం తెలియజేశారు.

శ్రీ గోపాలకృష్ణ భారతి కాయానికి నిన్న రాత్రి ఇక్కడ అంత్యక్రియలు జరిపారు.

అండూభాయ్‌దేశాయ్ సంతాపం

హైదరాబాద్ : శ్రీ గోపాలకృష్ణ అకాల మరణానికి ఆంధ్రప్రదేశ్ గవర్నర్ శ్రీ అండూభాయ్‌దేశాయ్ సంతాపాన్ని తెలియజేస్తూ రాష్ట్రపతి శ్రీ గిరికి సంతాప సందేశం పంపారు.

మద్రాసుకు రాష్ట్రపతి రాక

మద్రాసు, మే 8 : రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి నిన్న మధ్యాహ్నం ఢిల్లీ నుంచి భారత వైమానిక దళ ప్రత్యేక విమానంలో ఇక్కడికి వచ్చారు. ఆయన వెంట ఆయన సతీమణి శ్రీమతి సరస్వతీబాయ్‌గిరి, కుమారుడు శ్రీ శంకర్‌గిరి (సెక్రటరీ) ఉన్నారు.

—:o:—

లారీ ప్రమాదంలో 5 గురి మృతి

రాజులలేరి, మే 8: అహోర ధాన్యాలతో కూడిన ఒక లారీ, రయిలాజిసింగ్, లాల్‌గంజ రైల్వే స్టేషన్‌ల మధ్య బోల్తా కొట్టగా అక్కడికక్కడే నలుగురు చనిపోయారు. మరొక వ్యక్తి కొంత సేపటిలో మ

గంటల పంచాంగం

శ్రీపరీధావి సం. అ. వైశాఖ బ. ఏకాదశి 1972వ సం. మే 9 మంగళవారం సూర్య ఉదయాదికః రా. 12.05, పూర్వాభాద్ర రా. 4.48, వర్జ్యం : రా. 1.31 మొదలు 2.58 వరకు.

1972వ సం. మే 10 బుధవారం బహుళ ఉద్వాదశి: రా. 8.56, ఉత్తరాభాద్ర: 2.37, వర్జ్యం: — రా. 1.18 మొదలు 2.44 వరకు.

ఆంధ్రపత్రిక

ఒనులేయని యొనరించిన
నెవర యత్నమియము తన మనంబువలన దా
నొరులకు నుపకారము సే
యకునికి
పరాయణుడు పరమ ధర్మవశముల డెల్లన్
(మహాభారతము)

శ్రీ పరీధావి సం. అధిక వైశాఖ బ. ఏకాదశి మంగళవారం

శ్రీ సంజీవయ్య

—ంః—

జాతస్య మరణం ధ్రువం—అని అన్నమాట ఉంది. కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ సంజీవయ్య మృతికి లోక్‌సభలో సంతాపం ప్రకటిస్తూ ప్రధానమంత్రి ఇదేమాటే అన్నారు. అయితే ఆ మరణం హటాత్తుగా వచ్చినప్పుడు, వ్యక్తియొక్క పూర్ణాయుర్దాయం చెల్లకుండానే వచ్చినప్పుడు దిగ్భ్రాంతి, దుఃఖము పూర్తి జీవితం అనుభవించకుండానే జీవితంలో ఒక మహోన్నతశిఖరాన్ని ఇట్లా మృత్యువు కనికరం లేకుండా ఆ వ్యక్తిపట్ల కటినంగా వ్యవహరించిందేమో అన్న ఆక్రోశము కలుగుతాయి.

శ్రీ సంజీవయ్య జీవితంలో ఉత్తమ దశలోఉండి, ఆరోగ్యం కొంత బాగుపడిందని అనుకుంటూ ఉన్న సందర్భంలో, హటాత్తుగా ఇట్లా మృత్యువుచేత అపహరింపబడటంవల్ల వారి కుటుంబానికే గాక కాంగ్రెసుపార్టీకి, దేశానికి గూడా తీరని లోటు వాటిల్లింది. దేశ నాయకులలో శ్రీ సంజీవయ్య అత్యంతము వ్యవహార దక్షత, చాకచక్యము, ఉత్తను ఇంగితము కల నాయకుడుగా చెప్పుకోవచ్చు. 1952 లో మొదటిసారిగా శ్రీమాన్ రాజాజీ మంత్రివర్గంలో చేరిన దగ్గరనుంచి శ్రీ సంజీవయ్య రాజకీయ జీవితం ముందుకు పోవడమే గాని వెనక్కు చూచిందిలేదు. ఆయన ఆ జీవితంలో ఒడుదుడుకులు ఉండవచ్చును గాని అపజయాలు అంటూ లేవు. ఒక రాజకీయవేత్త అనుభవించగల పోదానన్నీ ఆయన అనుభవించారు. ఇట్లా ఆయన ఆ జీవితం నిర్బారమై, అంగులో అసంతృప్తికి, ఆక్కజానికి ఎడములేనిదై కొనసాగింది. సమిష్టి మద్రాసు రాష్ట్రంలో మంత్రిపదవి, ఆంధ్ర రాష్ట్రంలో, ఆంధ్ర ప్రదేశ్‌లో మంత్రిపదవులు నిర్వహించడమే గాక, ఆయన ఆంధ్రప్రదేశ్‌లో అతి క్లిష్టసమయంలో ముఖ్యమంత్రి పదవి చేబట్టి, ఆ పదవిని ఉత్తమంగా నిర్వహించారు. కేంద్రంలో మంత్రిగా పనిచేశారు. కాంగ్రెసు పార్టీ క్లిష్టస్థితిలో ఉన్నప్పుడల్లా శ్రీ సంజీవయ్యయే ఆ పార్టీ అధ్యక్షులవుతూ వచ్చారు. ఇప్పుడు అధ్యక్ష పదవిలో ఉండి—చివరిసారిగా కన్నుమూశారు.

శ్రీ సంజీవయ్య ఒక్క రాజకీయ వేత్త మాత్రమే కాదు; సాహిత్యకారులు, సాహిత్య ప్రేమికుడు కూడా. ఆయన స్వయంగా రచన చేసినవాడు. మంచి వాగ్మి. రాజకీయ ఉపన్యాసాలలో గూడా సాహిత్యపు సొలుపెట్టి జనరంజకంగా వ్యవహరికిచగల నేర్పు గలవాడు. అందుచేతనే ఆయన రాజకీయ జీవితానికి ఒకవన్నె, ఒక వెలుగు నవ్వి దత్తం అయి, దానికి ఔత్కృష్ట్యాన్ని చేకూర్చాయి.

భారత రాజకీయ ప్రపంచంలో గాంధియుగం అనంతరం రాజకీయాలలో చేరి ఇట్లా సొంత కృషితో, నేర్పుతో, వ్యవహార దక్షతతో దేశం మీద తమముద్రను వేసిన రాజకీయ వేత్తలు అట్టేమంది కనిపించరు. ఇందుకు శ్రీ సంజీవయ్య దీక్ష, దేశభక్తి, దళితజన సేవానురక్తి, అన్నింటికీ మించి ఆయన మంచి తనము కారణాలుగా పేర్కొనవచ్చు. ప్రధానమంత్రి అన్నట్లు అనాదిగా అణచబడుతూవచ్చినజాతిలోపుట్టి, దేశంరాజకీయ జీవితంలో—హేమాహేమీలమధ్య ఉత్తమస్థానాలను సాధించడము, వానిని సమర్థతతో అధిష్ఠించడము, నిర్వహించడము తక్కువ విషయాలు కావు; అది సంజీవయ్య కార్య కారిత్య దక్షతకు ప్రధాన ఉదాహరణం.

ఇంకా ముందు జీవితం ఎంతో ఉండగా, అటువంటి వ్యక్తి హటాత్తుగా మరణించడం దేశానికి పెద్ద నష్టం అనివేరుగా చెప్పవలసిన పని లేదు. ఆయన ఆంధ్రుడు కావడము, ఆయన వలన ఆంధ్రదేశపు నలుమూలల ప్రకాశిస్తికావడము మొదలైన కారణాలవల్ల ఆంధ్రదేశీయులకు శ్రీ సంజీవయ్య మరణం వల్లవాటిల్లిన నష్టము, ఆపత్తు తీరనటువంటివి. ఆయన ఆత్మకు భగవంతుడు శాంతి చేకూర్చుగాక యని ప్రార్థిస్తూ, వారి కుటుంబానికి మా సంతాపాన్ని, సానుభూతి తెలుపుతున్నాము.

—ంః—

వియత్నాంలో యుద్ధ తీవ్రతకు రష్యా బాధ్యత

మాస్కో వెళ్ళినప్పుడు నిక్సన్ నొక్కి చెప్పగలరని రోజర్స్ ప్రకటిన్

బ్రస్సెల్స్, మే 8 : దక్షిణ వియత్నాంలో సైనిక పరిస్థితి విషమించడానికి రష్యాయే బాధ్యురాలనే సంగతిని నొక్కి చెప్పడానికి అధ్యక్షుడు నిక్సన్ మాస్కో యాత్ర అవకాశాన్ని ఉపయోగించుకోవడం జరుగుతుందని అమెరికా విదేశాంగ మంత్రి శ్రీ విలియం రోజర్స్ నిన్న ఇక్కడ అట్లాంటిక్ రాజ్యమండలి సమావేశంలో చెప్పినట్లు అభిజ్ఞ అమెరికన్ వర్గాల వారు వెల్లడించారు.

సోవియట్ యూనియన్ సరఫరా చేసిన సైనిక సామగ్రి మూలంగానే కమ్యూనిస్టులు దక్షిణ వియత్నాంపై దాడి చేయడానికి వీలు లుండవన్న సంగతి ప్రాతిపదికగానే సోవియట్ నాయకులతో అమెరికన్ నాయకుడు మాట్లాడగలరని శ్రీ రోజర్స్ అన్నట్లు తెలిసింది.

అధ్యక్షుడు నిక్సన్ సోవియట్ నాయకులతో జరిపే సమావేశాలపరిధిని గురించి 14 నాటో రాజ్యాల ప్రతినిధులకు తెలియ పరచడానికి గాను శ్రీ రోజర్స్ ఇక్కడకు వచ్చినట్లు చెబుతున్నారు.

న్యూఢిల్లీ, మే 8 : శ్రీమతి అమలా శంకర్, ప్రఖ్యాత నర్తకి, రష్యా తూర్పు జర్మనీలలో ప్రదర్శనలు ఇవ్వడానికి సాంస్కృతిక బృందంతో బయలుదేరి మాస్కో వెళ్లారు. ప్రఖ్యాత నర్తకుడు శ్రీ ఉదయశంకర్ పతి మణి శ్రీమతి అమలాశంకర్ ఆరువారాలు తూ దేశాలలో పర్యటించి, అక్కడి నృత్యరీతుల తెలుసుకుంటారు.

బంగ్లాదేశ్‌ను గుర్తిస్తేనే భుట్టోతో చర్చలు

ముజీబ్ పట్టుదల

చిటీఘుర్, మే 8 : యుద్ధ కైదీల విడుదలను పాకిస్తాన్‌తో సంతకాలు పెట్టినట్లయితే అధ్యక్షుడు భుట్టో బంగ్లాదేశ్‌ను మొదట గుర్తించి ఆ తర్వాత తనతో ఆ విషయాన్ని మాట్లాడవలసి ఉంటుందని బంగ్లాదేశ్ ప్రధాని షేక్ ముజిబుర్ రెహమాన్ గట్టి పట్టుదలతో ఉన్నారు.

ఎ. ఇ. సి. సి. ప్రధాన కార్యదర్శి డాక్టర్ శంకర్ దయాల్‌శర్మ ఈ విషయాన్ని నిన్న ఇక్కడ తెలియ జేశారు. ఆయన బంగ్లాదేశ్‌లో ఆరుదు రోజులపాటు పర్యటించారు. షేక్ ముజిబుర్ రెహమాన్‌ను, ఇతర రాజకీయ నాయకులను కలుసుకున్నారు.

మధ్యంతర ఎన్నికలు జరిగితే డి. ఎం. కె. వోటమి ఖాయం: పి. సి. సేథి అభిప్రాయం

భోపాల్, మే 8 : తమిళనాడులో కనుక మధ్యంతర ఎన్నికలు జరిగేపక్షంలో డి. ఎం. కె. వోడిపోవడం ఖాయమని మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ పి. సి. సేథీ మొన్న ఇక్కడ చెప్పారు.

కేంద్ర మంత్రులు శ్రీ మోహనకుమార మంగళం, శ్రీ సి. సుబ్రహ్మణ్యంల ఆహ్వానంపై ఇటీవల తమిళనాడులో పర్యటించిన శ్రీ సేథీ విలేకరులతో మాట్లాడుతూ, కాంగ్రెసు మద్దతువల్ల వీడి. ఎం. కె. అధికారంలోకి రాగలిగినదన్నారు.

డి. ఎం. కె.లో క్రమశిక్షణ ఏ మాత్రం లేదని, మంత్రి వర్గంలోని తన సహచరులపై ముఖ్యమంత్రి శ్రీ కరుణానిధికి ఎలాం ఆధిపత్యం లేదని ఆయన చెప్పారు.

సాంఘిక, ఆర్థిక న్యాయ సాధనకు పోరాటం

జనసంఘ్ కార్యకర్తలకు వాజ్‌పాయి విజ్ఞప్తి

భాగల్పూర్, మే 8 : నిన్న ఇక్కడ ముగిసిన జనసంఘం సాధారణ మండలి మూడు రోజుల సమావేశం కాంగ్రెసుకు ప్రత్యామ్నాయంగా జనసంఘంను పటిష్టమైన పార్టీగా రూపొందించాలన్న కృత నిశ్చయాన్ని వ్యక్తం చేసింది.

పార్టీ అధ్యక్షుడు శ్రీ అటల్‌బిహారి వాజపాయ్ నిన్న ముగింపు సమావేశంలో మాట్లాడుతూ, సమాజంలోని వెనుకబడిన వర్గాలు, దళిత వర్గాలకు సాంఘిక, ఆర్థిక న్యాయంకలుగ చేయడానికి అన్ని స్థాయిలలో పోరాటం సాగించాలని జనసంఘం కార్యకర్తలకు విజ్ఞప్తి చేశారు.

కొంత కాలంక్రితం కాంగ్రెసు నాయకత్వం ప్రకటించిన శుద్ధమైన దారిద్ర్య నిర్మూలన నాగ్దానం విషయంలో త్వరలోనే భారత ప్రజలకు భ్రాంతులు తొలగి పోగలవనీ ఆయన అన్నారు. ఈ ఆదర్శాన్ని జనసంఘం సక్రమ మార్గంలో వినియోగించుకొని దేశంలోని పీడిత వర్గాల ప్రతినిధిగా రూపొందాలని ఆయన అన్నారు.

గత ఎన్నికల అనంతరం ప్రజాస్వామ్య ప్రతిపక్షాలన్నీ చెల్లాచెదురు స్థితిలో ఉన్నవని, జనసంఘం ఒక్కటే భారత రాజకీయ రంగంలో ఎన్నికలలో పరాజయాలకు చలించక తట్టుకొని నిలిచిందని, దీనికి దేశవ్యాపితంగా మంచి ప్రాతిపదికగా కార్యకర్తలు కలరని, కాంగ్రెసు అనుకూల వాతావరణం ఆగిపోయి, ప్రజలు ప్రత్యామ్నాయ పార్టీ కోసం ఎదురు చూచేతరుణంలో వారికి నాయకత్వం వహించగల స్థితిలో ఉన్నదని శ్రీ వాజపాయ్ అన్నారు.

హరిజనులు, గిరిజనులు, ఇతర వెనుకబడిన వర్గాలలో పార్టీ తన కార్యక్రమాన్ని విస్తృతం చేసి, స్థానిక స్థాయిలలో వారికిన్యాయంకలుగ జేయడానికి అందోళన చేయగలదని ఆయన ప్రకటించారు.

జాతీయ స్థాయిలో కూడా కొన్ని ఆందోళనలు ప్రారంభించవలసి ఉంటుందని, ఉదాహరణకు పాకిస్తాన్‌తో భారత్ జరుపవున్న అధినాయక చర్చలు మరొక తాష్కెంట్ ఒప్పందానికి దారితీస్తే, దేశ వ్యాపితంగా పార్టీ ఆందోళన ప్రారంభించ గలదని హర్షధ్వానాల మధ్య ఆయన ప్రకటించారు. తమ ఆందోళన లన్నీ శాంతియుతంగా జరపబడ గలవని కూడా ఆయన తెలియ జేశారు.

గత ఏడాది గాజియాబాద్‌లో జరిగిన సమావేశానంతరం జనసంఘం అతివాదపక్షం వైపు మొగ్గుతున్నదని పలువురు పేర్కొంటూ వచ్చారని, కాని జనసంఘం అతివాద పక్షమూ కాదు, మితవాదపక్షమూకాదని, అన్నివర్గాల ప్రజలను కలుపుకొని ముందుకు పురోగమిస్తున్నదని ఆయన అన్నారు. జనసంఘం యథాతథ పరిస్థితిని కోరే పార్టీకాదని, సమ సమాజ నిర్మాణ మార్గంలో ప్రగతిని అది వాంఛిస్తున్నదని ఆయన అన్నారు.

జనసంఘం నిన్నటి సమావేశంలో ఆమోదించిన ఒక తీర్మానంలో, భారత్—పాకిస్తాన్‌ల మధ్య అన్ని అపరిష్కృత సమస్యలు పరిష్కారం అయ్యేవరకు ప్రభుత్వం పాకిస్తానీయుద్ధ కైదీలను విడుదల చేయరాదని, పశ్చిమ రంగం నుంచి సైన్యాన్ని ఉపసంహరించరాదని కోరింది.

ఈ విషయమై ప్రభుత్వం ప్రజలను మళ్లీ హెచ్చరికలను కూడా పార్టీ కోరింది. కాశ్మీర్‌లోని యుద్ధ విరమణ రేఖను భారత్—పాకిస్తాన్‌ల మధ్య శాశ్వత అంతర్జాతీయ సరిహద్దుగా చేయడానికి ప్రభుత్వం అంగీకరించరాదని కూడా హెచ్చరించింది. ఈ విధంగా చేస్తే, పాకిస్తాన్ ఆక్రమణలో ఉన్న కాశ్మీర్‌లో మరొక ఒకవంతువాదులు కొనడం కాగలదని, ఇది లొంగుబాటు వంచనలోకూడిన చర్య కాగలదని పేర్కొన్నది.

ఇటీవల భారత్—పాకిస్తాన్ యుద్ధం సందర్భంగా సింధ్ నుంచి భారత్ వచ్చిన శరణార్థులను పాకిస్తాన్‌కు తిరిగి వెళ్లవలసిందిగా ఒత్తిడి చేయక, వారికి భారత్ పౌరసత్వం మంజూరు చేయాలని కూడా జనసంఘం మరో తీర్మానంలో కోరింది.

—ంః—

జనసనార వాణిజ్యం జాతీయం: బంగ్లా జాతీయసభ సిఫార్సు

ఢాకా, మే 8 : బంగ్లాదేశ్‌లో జరిగే జనసనార వ్యాపారాన్ని, విదేశాలకు జనసనార ఎగుమతి వ్యాపారాన్ని వెంటనే జాతీయం చేయాలని మూడు రోజులపాటు జరిగిన మొన్నటితో ముగిసిన జాతీయ జనసనార సమావేశం బంగ్లా ప్రభుత్వానికి సిఫార్సు చేసిందని బంగ్లా వార్తా సంస్థ పేర్కొన్నది.

క్వాంగ్‌త్రీ పునరాక్రమణకు సైగాన్ సేనల యత్నం

హ్యూ నుంచి కమ్యూనిస్టులపై పెద్ద దాడికి సమాయత్తం : లామ్ ప్రకటన

సైగాన్, మే 8 : క్వాంగ్‌త్రి నగరాన్ని పునరాక్రమించుకొనే ఉద్దేశంతో కమ్యూనిస్టు దళాలపై పెద్దఎత్తున దాడి జరపడం కొనం దక్షిణ వియత్నామీ సేనలు పునః సమీకృత మవుతున్నాయని దక్షిణ వియత్నాం విదేశాంగ మంత్రి త్రాన్‌వాన్‌లామ్ గత రాత్రి ప్రకటించారు. హ్యూనగరంచుట్టుపట్ల పరిస్థితి ప్రశాంతంగా వున్నట్లు కన్పిస్తున్నది.

హ్యూనగరంలో దక్షిణ వియత్నాం ప్రధాని త్రాన్‌ధిన్‌థిమ్ అధ్యక్షతన మంత్రివర్గ సమావేశం జరిపిన అనంతరం శ్రీ లామ్ పై విషయాన్ని ప్రకటించారు.

క్వాంగ్‌త్రిపై దాడి చేసిన రెండు డివిజన్ల కమ్యూనిస్టు సేనలు యుద్ధంలో 60 శాతంమేరకు నష్టపడ్డాయని మంత్రివర్గం భావించినట్లు అభిజ్ఞవర్గాలవారు చెప్పారు.

అయితే కమ్యూనిస్టు సేనలు నిన్న దానాంగ్ లోని అమెరికా విమాన స్థావరంపై 14 రాకెట్లను ప్రయోగించాయి. ఒక విమానం ధ్వంస మయింది.

ఇదిలా వుండగా ఉత్తర వియత్నాంలోని బైతువాంగ్ విమానాశ్రయం వద్ద గగనతలంలో విమానాల మధ్య జరిగిన రెండు పోరాటాలలో అమెరికా హౌకాదలఫాంటమ్ జెట్ విమానాలు మూడు కమ్యూనిస్టు మిగ్ విమానాలను కూల్చి వేశాయని అమెరికా ప్రతినిధి ప్రకటించారు.

ఆన్‌లాస్ నగరానికి 16 కిలో మీటర్ల దూరంలో గల తార్కావో గ్రామం వద్ద భీషణ సమరం జరుగుతున్నట్లు వార్తలు అందాయి. ఈ గ్రామం కమ్యూనిస్టుల ఆదీనంలో వున్నది. గతమూడు రోజుల్లోను 200 మంది కమ్యూనిస్టు, సైనికులను హతమార్చడం జరిగిందని దక్షిణ వియత్నాం సైనిక ప్రతినిధి చెప్పారు.

దక్షిణ వియత్నాం అధ్యక్షుడు థియూ నిన్న హ్యూనగరానికి వెళ్ళి లెఫ్టినెంట్ జనరల్ ఎన్‌గోక్వాంగ్‌త్రవాంగ్‌ను ఇతర సైన్యాధికారులను కలుసుకున్నారు.

కమ్యూనిస్టు దళాలు, హ్యూ, కాంటమ్ నగరాలకు పశ్చిమంగా వున్న శరణార్థుల శిబిరాలపై అగ్నివర్షం కురిపించాయని తొలి వార్తలు తెలియ జేస్తున్నాయి. హ్యూ, కాంటమ్‌లపై కమ్యూనిస్టు పదాతిదళాల దాడి అనివార్యమని భయపడుతున్నారు.

—ంః—

వాంకాంగ్, మే 8 : పారిస్ శాంతి చర్చలను పునరుద్ధరించాలని రేడియో హనాయ్ నిన్న విజ్ఞప్తి చేసింది. దురాక్రమణవూరిత మయిన యుద్ధాన్ని కొనసాగించడానికి అమెరికా పారిస్ శాంతి సమావేశాన్ని ఒక సాకుగా వినియోగించుకొంటున్నదని రేడియో ఆరోపించింది.

గన్నవరం బస్ స్టాండ్‌లో వెయిటింగ్ హాలు నిర్మాణం

లయన్స్ (రూరల్) క్లబ్ కృషి ఫలితం

(ఆంధ్రపత్రిక ప్రత్యేక ప్రతినిధి)

గన్నవరం, మే 8 : ఎంతో కాలంగా స్థానికుల బస్సుస్టాండులో ఒక ప్రయాణికుల 'ఆశ్రయాని'కై ఎదురు చూస్తున్నారు. అట్టిది వారికి సమితి, విజయవాడ రూరల్ లయన్సు క్లబ్‌ల సహాయంతో నిర్మింపబడనున్నది. నిన్న మధ్యాహ్నం లయన్సు క్లబ్ డిస్ట్రిక్టు డిప్యూటీ గవర్నర్ శ్రీ ఒ. పి. గోయెంకా యీ ప్రయాణికుల నిరీక్షణశాలకు పునాదిరాయి వేశారు.

ఈ సందర్భంలో యిక్కడ ప్రత్యేకంగా ఏర్పాటైన సభకు శ్రీ జి. సత్యనారాయణ (లయన్సు అధ్యక్షులు) అధ్యక్షత వహించారు. లయన్సు క్లబ్ డిస్ట్రిక్టు సర్వీసెస్ ప్రాజెక్టు కమిటీ చెయిర్మన్ శ్రీ భోజారావు, గన్నవరం సర్పంచ్ శ్రీ జాస్తి వెంకటేశ్వరరావు లయన్సు (రూరల్ క్లబ్) కార్యదర్శి శ్రీ సి. రమేష్ కుమార్‌లు పాల్గొన్నారు.

శ్రీ ఒ. పి. గోయెంకా మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలకు సేవలను విస్తరించడమంటే ముదావహం. సమితి అధ్యక్షులు శ్రీరాయుడు సహాయంతో యీ వెయిటింగ్ హాలు త్వరలో పూర్తి కాగలదని నమ్ముతున్నాను అన్నారు. ఈ ప్రాజెక్టుకై తీవ్రంగా కృషి చేసిన డా. సీతారామన్, సర్పంచ్ ప్రభృతులు ప్రముఖంగా పేర్కొన్నారు.

ఈ సందర్భంలోనే యిక్కడకు 4 మైళ్ళ దూరంలో గల బుద్ధవరం మహిళా మండలికి ఆ మండలివారి సేవలకు రాష్ట్ర ప్రభుత్వ ప్రశంస లభించిన అవార్డు పురస్కరించుకుని లయన్సు (రూరల్) క్లబ్‌వారు ఒక ప్రశంసా పత్రాన్ని, ప్రశంసా ఫలకాన్ని బహూకరించారు.

తొలుత శ్రీ పి. రమేష్ కుమార్ స్వాగతం చెప్పారు. మార్టర్ ఆఫ్ సెరిమనీస్ శ్రీ ఎన్. హరనాథ్ వందన సమర్పణ చేశారు. వెయిటింగ్ హాలుకు 24 వేల రూపాయలు వ్యయం కాగలదని అంచనా.

కేసరపల్లి వస్త్రదానం

నిన్న మధ్యాహ్నం కేసరపల్లిలో గల ప్రభుత్వ కుష్ఠురోగుల ఆసుపత్రిలోని 30 మంది కుష్ఠు వ్యాధిపీడితులకు లయన్సు క్లబ్ (రూరల్) విజయవాడవారు బనియన్‌లు పంచి పెట్టారు. శ్రీ ఒ. పి. గోయెంకా (డిప్యూటీ డిస్ట్రిక్టు గవర్నర్)యీ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు.

అటు తర్వాత నిన్న సాయంకాలం లయన్సు రూరల్ క్లబ్ విజయవాడవారు పటమట రింగు రోడ్డు వద్దగల చౌరాస్తా "ట్రాఫిక్ ఐలండ్"పై పూలమొక్కల తోటవేసే 12 వేల రూపాయిల విలువైన ప్రాజెక్టుకు కూడా శ్రీ ఒ.పి. గోయెంకా ప్రారంభోత్సవం చేశారు.

విజయవాడలో లయన్సు (రూరల్) క్లబ్ వార్షికోత్సవం

80 పంచికి పైగా సభ్యులతో విజయవాడ పరిసర గ్రామాలలో ప్రజాహిత సేవా కార్యక్రమాలను చేబట్టి నిర్వహిస్తున్నరూరల్ లయన్స్‌క్లబ్ తృతీయ వార్షికోత్సవాలు గత రాత్రి హోటల్ సిటీరాజాలో డిస్ట్రిక్టుడిప్యూటీ గవర్నర్ ఒ. పి. గోయెంకా ఆధ్వర్యాన జరిగాయి. మారుతున్న సమాజానికి అనుగుణంగా దృక్పథాన్ని మార్చుకొని మానవసేవ చేయాలన్న ఆదర్శాలను ముఖ్యలతిథి వెలిబుచ్చారు. అధ్యక్షులు శ్రీ జి. సత్యనారాయణ స్వాగతం చెప్పారు. కార్యదర్శి నివేదిక శ్రీ సి. రమేష్‌కుమార్ చదివారు. డిప్యూటీ గవర్నర్‌కు శ్రీ సి. భోజారావు, పతి పరిచయం చేశారు. డిప్యూటీ గవర్నర్ ప్రసంగానికి డా. సీతారాం జవాబు చెప్పారు.

శ్రీయుతులు ఎన్. హరినాథ్. డి. నాగేశ్వరరావులు తయారుచేసిన సావనీర్‌ను విడుదల చేశారు. కుమారి సోమ, కుమారి రమణి నృత్య ప్రదర్శనానంతరం విందు జరిగింది. నిన్నటి వార్షికోత్సవ సందర్భంగా వేర్వేరు వృత్తులలో ఉత్తమ సేవ చేసిన ఒక్కొక్కరిని క్లబ్ సత్కరించింది.

రైతులు

భూ సంస్కరణలు

ఆర్యా!

నేడు కొందరు నాయకులు ప్రతి జహ్రంగ సభలోను, విమాన మెక్కిన, దిగినా రామనామ జపములాగ ప్రతి నిముషము భూ సంస్కరణల నినాదమే పలుకు చున్నారు. ముఖ్యముగా కేంద్ర నాయకులు అదే పనిగా 18 ఎకరములు మించి ఉండరాదని గరిష్ట పరిమితి నిర్ణయించాలని రాష్ట్ర ప్రభుత్వములను హెచ్చరించి గట్టిగా పట్టుడి తెచ్చుచున్నారు. యీ ప్రకటనలు చూచిన తర్వాత గ్రామ సీమలలో తీవ్రమైన భయాందోళనలు అలుముకుని తీవ్ర ప్రతిష్టంభన ఏర్పడినది. క్రయ, విక్రయములు పూర్తిగా స్తంభించి పోయినవి. దీనిని గురించి మన ఆంధ్రపత్రిక వారు తమ సంపాదకీయము వారు చక్కని నిదానముతోను, దూరదృష్టితోను కూడిన విషయములు వ్రాసినందుకు చాలా సంతోషము. వాస్తవానికి 5 గురు సభ్యులుగల కుటుంబమునకు 18 ఎకరములు పంట ఏమి సరిపోతుంది? ఒక గ్రామ సరిహద్దులోగల భూముల విషయములోనే అనేక వ్యత్యాసములువుంటవి. అలాగే ప్రక్కగ్రామములోని భూములకు యీ భూములకు చాలా తేడా వుండును. ఒక గ్రామములో యీ 18 ఎకరముల ఖరీదు 1 లక్ష చేస్తే, అదే తాలూకాలో 50 వేల రూపాయలు, చివరకు 18 ఎకరములు 18 వేలు చేసే భూములు కూడా యీ డెల్టా ప్రాంతములో నున్నవి. యీ భూములలో కూడా అనేక తరగతులు వారీగా వున్నవి. అందు మన ఆంధ్రప్రభుత్వము వారు పట్టణ ఆస్తులపై 3 లక్షల గరిష్ట పరిమితిని విధిస్తే, వ్యవసాయ భూములకు కూడా అదే కిమ్మత్తుగల విలువకు గరిష్ట పరిమితి ఏర్పాటు చెయ్యడము ధర్మము. అంతేకాని యకరములు వారీగా పరిమితి నిర్ణయించడము న్యాయము కాదు. యిక వ్యవసాయముపై వచ్చే ఆదాయము కూడా నికరముగా వుండదు. యిక కేంద్రము వారు సూచించినట్లు సంవత్సరము పొడవునా ఇరిగేషను సదుపాయములుగల భూములు అనుచున్నారు. డెల్టాప్రాంతములో 2 సంవత్సరములు వదలి 3వ సంవత్సరము రెండవ పంటకు నీరు యిస్తున్నారుతప్ప ప్రతి సంవత్సరము రెండు పంటలకు నీరు ఇచ్చే పద్ధతి ప్రభుత్వమువారికి ఎప్పుడు లేదు. కాబట్టి గౌరవనీయులైన శ్రీ ముఖ్యమంత్రి గారు కేంద్ర భూసంస్కరణ సంఘము వారికి యీ వాస్తవ విషయములు వివరించి పంజాబ్ ప్రభుత్వము వారివలె దృఢముగా వ్యవహరించ గోరుచున్నాము.

ఇక పట్టణ ఆస్తి కిమ్మత్తు ఎక్కువని ప్రభుత్వమువారు భావిస్తే వాటి గరిష్ట పరిమితి 5 లక్షలు ఏర్పాటు చేసి వ్యవసాయ భూములకు 3 లక్షల రూపాయల విలువకు తగ్గకుండా గరిష్ట పరిమితి ఏర్పాటు చేయించాలి. యీ పట్టణ, గ్రామీణ ఆస్తులపై పరిమితి విధించిన తర్వాత యీ పరిమితికి లోబడిన వ్యవసాయభూములు కౌలుకిచ్చిన వార్కి, బిల్డింగులు అద్దె కిచ్చిన వార్కి గట్టి రక్షణ ఏర్పాటు చేయాలి. వ్యవసాయ ఆదాయముపై ఎట్టి పరిస్థితులలోను పన్ను విధించరాదు. దూరదృష్టి, న్యాయన్యాయములు తెలిసిన మన ప్రభుత్వమువారు భూసంస్కరణల వల్ల, హక్కుల మార్పువల్ల అధికోత్పత్తి రాదని, చక్కని నీటివసతి, మేలు రకం విత్తనాలు, సాన్నాయైన ఎరువులు క్రిమిసంహారకమందులు, సకాలములో ఋణ సదుపాయములు, యిని అన్నిటికి తోడు అనుకూలమైన వాతావరణము ఏటివల్లే అధికోత్పత్తి, సస్యనిష్పన్నము సాధించవచ్చును తప్ప మరేమీకాదని కేంద్ర భూసంస్కరణల సంఘానికి వివరముగా విడమర్చి చెప్పవలసినదిగా కోరుచున్నాము. గౌరవనీయులైన శాసన సభ్యులు, వ్యవసాయ ఆదాయపుదీంపునంఘం వారు కూడా యీ వాస్తవ విషయము గ్రహించి తగు వ్యాయము అందరికి కలుగజేయ ప్రార్థన.

(గొల్లలమామిడాడ) ఎన్. వెంకటరెడ్డి,

✦ ✦ ✦

చేనేత కార్మికులకు కనీస వేతనాలు

ఆర్యా!

ఇటీవల ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము వారు చేనేత పరిశ్రమికులకు కనీస వేతనములు నిర్ణయించుటకుగాను ఒక కమిటీని వేసి ఆ కమిటీ యొక్క సిఫారసులను అనుసరించుటకు నిబ్బయించుకొని త్వరలో రాష్ట్రబడ్జెట్‌లో ప్రవేశించిన తేది నుండి వేతనములు అమలులోనికి వచ్చునని పత్రికా ముఖమున తెలుసుకొనియున్నాము.

ఈ విషయములో ప్రభుత్వమువారు మారదృష్టితోను పరిశ్రమాభివృద్ధికి తోడ్పడు తున్నట్లు కనబడుటలేదు. లక్షలాది చేనేత పారిశ్రామికులకు ఉపాధి కల్పిస్తున్నట్లు ప్రాచీన కాలపు యీ కుటీర పరిశ్రమ నూటికి ఎనుబది పంతులు సహకారేతర రంగములోను, వస్త్రపురి వీరర్సు యొక్క ఆధిపత్యమున నడుచుచున్నదనీ ఆట్టి మాస్టరులీర్సుకు పట్టి ప్రాతినిధ్యము యివ్వకుండా వారితో సంప్రదింపులు జరిపి వారి అభిప్రాయమును గౌరవించకుండా కనీసము వేతనములు నిర్ణయించుట అక్రమము అన్యాయము అవుతుంది.

ఇప్పటికే మన రాష్ట్రములో కోట్లాది రూపాయిలు విలువచేయు గల చేనేత వస్త్రములు మార్కెట్‌లో విడుదల కాక మాస్టరు వీరర్సు వద్ద నిల్వ ఉన్నవి యిందుకు తోడు ఇతర రాష్ట్రములు మండే చేనేత వస్త్రములు మన రాష్ట్రములోకి దిగుమతి అవుతున్నవి. ఇందుకు కారణము యితర రాష్ట్రములలో పారిశ్రామికులకు యిచ్చు వేతనములు మన రాష్ట్రములోని వాటికంటె చాలా తక్కువగా ఉండుటయే ముఖ్యకారణము. మరియు యీ నాడు చేనేత పరిశ్రమకు అవసరమైన ముడి పదార్థములు అనగా నూలు, రసాయనములు, అర్టు శిల్కు, వగయిరా ధరలు విపరీతముగా పెరిగినవి. ఈ ధరలతో కొని, చేనేత పరిశ్రమ కొనసాగించుట మిగుల కష్టసాధ్యముగా ఉన్నది. యీ విధయములో ప్రభుత్వమువారు ఎట్టి సహాయమును అందజేయుటలేదు. ఇదే పరిస్థితులు వ్యవసాయ రంగములో ఏర్పడినప్పుడు ప్రభుత్వమువారు రైతులకు ప్రోత్సాహమిచ్చుటకు ధాన్యము ధరలు నిర్ణయించి ప్రభుత్వము వారే కొనుగోలు చేసి యున్నారు. కాని యీ చేనేత పరిశ్రమలో అట్టి అవకాశము కల్గించుటలేదు.

ఈ చేనేత పరిశ్రమలో స్వంతముగా మగ్గములనేయు పారిశ్రామికులు తమ వృగ్రహము లలో ఉత్పత్తి కాబడిన వస్త్రములను తక్కువ ధరలకు మార్కెటులో విక్రయించుటవలన భారీగా తయారు చేయించి ఇప్పుడు నూలు, రంగులు, రసాయనములు అర్టు శిల్కు పెరిగిన ధరలతో గిట్టుబాటు వేసి అమ్ముటకు పై చెప్పబడిన ఇండిపెండెంటు వీవర్సు మార్కెటులో విపరీతమైన పోటీ అయివున్నారు. కనుక అటు సహకార సంఘములో కాని ఇటు మాస్టరు వీవర్సు వద్దకాని చేరి పోవాలి. ఇండిపెండెంటు వీవరుగా ఉండరాదు ఉంటే కనీస వేతనములు అమలు జరుపుట అసాధ్యమైయున్నది.

మరియు మనదేశములో చేనేత పరిశ్రమ అధికముగా ఉన్న ఇతర రాష్ట్రములు, తమిళనాడు, మైసూరు, మహారాష్ట్ర, కేరళ, రాష్ట్రములలో కూడా చేనేత పరిశ్రమకు కనీస వేతనములు ఆచరణయోగ్యము కావనియే నిర్ణయించలేదు. ఇట్టి పరిస్థితులలో యీ సమస్యను ప్రభుత్వం వారు దీర్ఘమైన ఆలోచన చేసి కనీస వేతనములు అమలు జరుపవలసియున్నది. ఆలోచన చేయకుండ తొందరపడి కనీస వేతనములు నిర్ణయించిన యెడల చేనేత పరిశ్రమకు పూర్తి రక్షణ కల్పించి కనీస వేతనములు అమలు జరుపవలసిందిగా కోరుచున్నాము. చేనేత పరిశ్రమకు రక్షణ కల్పించవలసిన విధానములు.

1. నూలు ధరలు అదుపులో పెట్టుటకు నూలు మిల్ల

దక్షిణ భారత హిందీ ప్రచార సభ

ప్రవేశిక పరీక్షా ఫలితాలు

నెల్లూరు మే 8 :
[illegible] జిల్లాలలో జరిగిన హిందీ ప్రవేశిక పరీక్షలలో ఈ దిగువ నెంబర్లు గల అభ్యర్థులు ఉత్తీర్ణులైనారు :—

ఆంధ్ర ప్రాంతంలో

ప్రథమశ్రేణి :— 1096 2000 [illegible]3

ద్వితీయశ్రేణి :— 1264 మంచి 69 [illegible]2 మంచి 78 82 85 89 మంచి 93 [illegible] 300 03 07 08 11 మంచి 14 [illegible] మంచి 21 23 మంచి 25 28 [illegible]మంచి 30 32 34 మంచి 47 52 59 [illegible]1 66 68 మంచి 70 72 73 76 [illegible]మంచి 78 80 84 85 87 88 90 [illegible]4 మంచి 96 401 02 06 07 [illegible]1 మంచి 14 16 మంచి 19 22 మంచి [illegible]4 27 మంచి 29 31 33 మంచి 37 [illegible]9 40 42 మంచి 44 46 48 50 [illegible]మంచి 55 63 65 67 మంచి 72 74 [illegible]6 77 79 మంచి 81 83 మంచి 87 [illegible]9 91 93 94 98 99 500 07 [illegible]8 11 మంచి 16 19 21 26 27 [illegible]4 39 45 48 53 54 67 72 [illegible]4 76 77 83 85 మంచి 87 91 [illegible]మంచి 93 98 99 600 01 03 06 [illegible]8 మంచి 10 13 15 మంచి 17 22 [illegible]4 25 27 28 30 మంచి 32 36 [illegible]మంచి 39 41 44 46 50 53 54 [illegible]3 మంచి 65 67 మంచి 69 71 73 [illegible]మంచి 80 83 85 86 89 91 మంచి [illegible] 96 97 701 04 05 09 మంచి [illegible]2 18 మంచి 23 25 మంచి 31 33 [illegible]5 మంచి 43 45 46 49 మంచి 51 [illegible]3 55 57 మంచి 59 65 66 71 [illegible]మంచి 73 76 79 మంచి 86 89 91 [illegible]మంచి 96 98 99 800 మంచి 02 [illegible]5 మంచి 12 14 మంచి 23 27 మంచి [illegible]1 33 35 మంచి 38 40 మంచి 50 [illegible]5 మంచి 60 62 63 66 67 69 [illegible]మంచి 72 74 75 77 80 మంచి 82 [illegible]4 మంచి 86 89 92 94 97 900 [illegible]3 మంచి 08 12 14 15 17 [illegible]3 23 31 33 34 37 39 41 [illegible]మంచి 43 45 మంచి 47 49 50 52 [illegible]మంచి 60 62 మంచి 66 70 71 [illegible]5 76 78 మంచి 82 85 మంచి [illegible]95 మంచి 98 [illegible]2001 02 04 మంచి 06 08 [illegible] 16 18 మంచి 21 23 మంచి [illegible]4 34 35 37 మంచి 42 45 47 [illegible]మంచి 51 53 మంచి 55 57 మంచి [illegible]1 61 మంచి 70 72 73 75 మంచి [illegible]2 82 84 87 88 91 93 94 [illegible]8 101 04 మంచి 07 09 [illegible]4 మంచి 18 21 23 24 26 [illegible]30 32 34 38 మంచి 40 43 [illegible]7 52 62 66 68 69 72 [illegible]మంచి 82 90 మంచి 93 96 [illegible]40 11 27 30 మంచి 32 34 [illegible]38 మంచి 40 42 44 46 47 [illegible]మంచి 53 55 59 62 67 68 [illegible]మంచి 73 75 76 88 98 99 [illegible]03 05 07 08 15 16 19 [illegible]23 25 26 29 30 32 34 [illegible]37 39 మంచి 41 43 మంచి 46 [illegible]మంచి 51 54 55 60 మంచి 64 [illegible]మంచి 76 78 79 83 86 92 [illegible]96 98 99 404 07 మంచి [illegible]11 16 19 మంచి 24 26 27 [illegible]34 38 మంచి 40 42 44 47 [illegible]మంచి 52 56 57 62 71 73 మంచి [illegible]5 78 మంచి 80 83 84 86 87 [illegible]90 516 మంచి 20 22 25 [illegible]మంచి 30 32 37 48 49 51 [illegible]3 57 59 60 63 66 67 69 [illegible]72 మంచి 74 78 80 82 మంచి [illegible]3 89 మంచి 95 97 600 మంచి [illegible]03 06 మంచి 09 12 16 17 29 31 32
3208 213

ప్రాతపరీక్షలో మాత్రం ఉత్తీర్ణులు
1397 525 767 954
2290 385 88 531 33 34

మౌఖిక పరీక్షలో ఉత్తీర్ణులై పరీక్ష పూర్తి చేసినవారు
1365 647 700 75 97
2048 52 220 41 50 481
82 95 507 39 44 64
3204

ఈ దిగువ నెంబర్ల ఫలితాలు నిలిపి వేయబడినవి :— 1588 878
2202 493 98 99

—:o:—

విశాఖలో హోటళ్ల దుకాణాలపై వాణిజ్య పన్నుల శాఖ వారి దాడి

విశాఖపట్టణం, మే 8 : విశాఖపట్టణం డివిజను వాణిజ్యపన్నుల అధికారులు విశాఖపట్టణంలోని పెద్దహోటళ్లు, మిఠాయి దుకాణములపై స్పెషియల్ 27 వ తేదీన దాడి చేశారు. ఈ ఇన్స్పెక్షన్లు విశాఖపట్టణం డివిజను, డిప్యూటీ కమిషనరు, శ్రీ పి. సీతాపతిరావు, గారి ఆధ్వర్యంలో జరిగింది. ఈ దాడుల మూలంగా వాణిజ్య పన్నుల చట్టంక్రింద పర్మిటు తదితరులు రూ. 2,50,000.00 రెండులక్షల యాభైవేల రూపాయలు పైగా వ్యాపారం టర్నోవరును దాచారని తేలినది. ప్రభుత్వానికి ఈనష్టం రూ.32,000.00లు పన్నులక్రింద రావలసినట్లు తేలినది. పన్నులు ఎగవేయుటకు ప్రయత్నించిన వ్యాపారులపై చట్టరీత్యా చర్య తీసుకోబడుతూంది.

విశ్వనాథ రచనావైశిష్ట్యం

వరంగల్లులో గోష్ఠి

వరంగల్లు, మే 8: శ్రీ విశ్వనాథ సాహిత్య గోష్ఠి ఎదుట శ్రీ కేతవరపు రామకోటిశాస్త్రి అధ్యక్షత వహించారు.

శ్రీ జువ్వాడి గౌతమరావు, శ్రీ కోవెల సంపత్కుమారాచార్య, శ్రీ పేరాల భరతశర్మ ఈ గోష్ఠిలో పాల్గొన్నారు.

"ఏ ఇతివాసానికైనా సార్వజనీనత, సార్వకాలికత అనే లక్షణాలు ప్రధానమైనవి, ఇతివాసం సాహిత్య శిల్ప మార్గాలలో ఏ పూర్ణత్వాన్ని సాధించి ఉండవలెనో శ్రీ మద్రామాయణకల్పవృక్షములో యీ లక్షణాలు సంపూర్ణముగా సాధింపబడినవని శ్రీ రామకోటిశాస్త్రి చెప్పారు.

శ్రీ గౌతమరావు తమ ఉపన్యాసంలో విశ్వనాథ సాహిత్యంలో కాల్పనికం ఉంటుందనీ ప్రతీకవాదం ప్రధానమని కొందరు ఆక్షేపణలు చేయటం జరుగుతున్నదన్నారు. రాజకీయ పదజాలాన్ని వాడి పాటలను భ్రమ పెట్టటం మంచిదని కాదు. విశ్వనాథ రచనల్లో గత కాలంలోని మంచి లక్షణాలు కొన్ని నేటి వరించి పోవటం చూపబడినది. అంతమాత్రం చేత ఆయనకు గతాన్ని ఉద్ధరించే ప్రయత్నం లేదు. ఆయన రచనల్లో గతంలోని దుర్లక్షణాలు కూడా విశదంగా పేర్కొనబడినవి.

శ్రీ పంపత్కుమారాచార్య మాట్లాడుతూ, విశ్వనాథ సాహిత్యం ప్రజలు సుముఖంగా ఉంటే ఎంతో సులభ సాధ్యంగా ఉంటుందన్నారు. అనలు శ్రద్ధ లేక పోవటం వల్లనే ఆయన కవిత అర్థం కాదనే వ్రచారం జయులుదేరిందన్నారు.

శ్రీ పేరాల భరతశర్మ తమ ప్రసంగంలో విశ్వనాథ వారు కల్పవృక్షంలో పద్య స్వతంత్రతంగా ప్రవేశ పెట్టిన లోకాతిశయ రమణీయంగా విర్వహించిన యుద్ధ కాండములోని 'హంస' పదేశంలో కావ్య రమణీయతను తాత్విక సౌందర్యమును పరస్పరాపేక్షగా ఎట్లు అల్లిక పని చేయబడియున్నవో వ్యాఖ్యాన పూర్వకంగా ఉదహరించినారు.

శ్రీ ముద్రదన్న వందన సమర్పణ చేశారు. (స్వ.వి)

—:o:—

బందరులో తెలుగు రచయితల సమావేశం

బందరు, మే 8 : స్థానిక ఆంధ్రపారస్వత సమితి వారు తమ పంచమ వార్షికోత్సవం జాస్ మొదటి వారంలో బందరులో జరిపేందుకు పెద్ద ప్రయత్నాలు జరుపుతున్నారు.

ఈ కార్యక్రమంలో తెలుగు రచయితల సమావేశం, పుస్తక ప్రదర్శనం, నవన కవితా సంకలనము ఆవిష్కరణ, కథానిక, కవిత, నాటిక, వ్యాస రచనలపోటీ, ప్రత్యేక సంచిక (సావెనీరు) ప్రచురణ, ఏర్పాటు చేస్తున్నట్లు అధ్యక్షులు శ్రీ జి. ఎస్. మూర్తి (విహారి) తెలిపారు. (స్వ.వి.)

తూర్పుగోదావరి జిల్లాపరిషత్ ఉద్యోగుల ఎలుపోటీల ఉత్సవముల సందర్భంగా యిటీవల జరిగిన బహిరంగ ప్రదానసభలో ఆంధ్రప్రభ మార్కెటింగ్ శాఖామాత్యులు శ్రీ డి. ముదిస్వామి ఉపన్యసిస్తున్న సందర్భమున తీసిన చాయాచిత్రం. జిల్లా పరిషత్తు అధ్యక్షులు శ్రీ సత్యనారాయణరావు అధ్యక్షతవహించారు.

సముద్రప్రాంతపు జాలర్లకు ప్రభుత్వం ఋణ సహాయం

నెల్లూరు జిల్లా పర్యటనలో మంత్రి శ్రీ మండలి వెంకటకృష్ణారావు వివరణ

నెల్లూరు, మే 8 : పెన్నాడు పట్టపు పాలెంలో పంచాయితీ సమితి ప్రాథమిక పాఠశాల భవనానికి సాంఘిక సంక్షేమం,సమాజ్య శాఖల మంత్రి శ్రీ మండలి వెంకట కృష్ణారావు ప్రారంభోత్సవం జరిపారు. ఈ భవనమునకు 12 వేల రూపాయలు ఇందుకూరు పేట పంచాయితీ సమితి, 4 వేల రూపాయల విలువ వరకు పెన్నాడు, పట్టపు పాలెం వాసులు శ్రమదానంగా సమకూర్చారు.

ఇందుకూరుపేట సమితి అధ్యక్షుడు శ్రీ ఎ. భక్తవత్సులురెడ్డి మంత్రికి స్వాగతం పలికారు. శ్రీ పెల్లికూరు రామచంద్రారెడ్డి సభకు అధ్యక్షత వహించారు. పెన్నాడు పంచాయితీ సర్పంచ్ శ్రీ తిక్కనపల్లి బలరామిరెడ్డి వైదిక సమర్పించారు. జిల్లా పరిషత్ అధ్యక్షుడు శ్రీమేనకూరు గోపాల కృష్ణారెడ్డి, శ్రీ ఆనం వెంకటరెడ్డి, కోటాలు సమితి అధ్యక్షుడు శ్రీ వెంకట్రామిరెడ్డి, శ్రీ గుమ్మపాటి రామచంద్రారెడ్డి మాట్లాడారు.

మంత్రి శ్రీ కృష్ణారావు మాట్లాడుతూ సముద్రంలో చేపలు పట్టేవారి జీవితాన్ని గుర్తించి చేపలు పట్టే పడవల నిమిత్తం 50 వేల రూపాయలు అప్పుగా ఇస్తున్నారనీ, వాయిదాల మీద అప్పు తీర్చి వానిని స్వంతం చేసుకొన వచ్చునని చెప్పారు.శైనెన్సు రుసుములు సకాలంలో కట్టాలనీ, ఇచ్చిన ద్రవ్యాన్ని సద్వినియోగం చేస్తే తోటి జాలర్లకు తోడ్పడినవారు అవుతారని ఆయన అన్నారు. ఈ పడవలకు కావలసిన వలల కోసం రిజిస్టరు చేసుకొనవలసి వుందనిన్నారు.

హరిజనులకు, గిరిజనులకు గృహనిర్మాణం నిమిత్తం పూర్వం కంటే జాస్తిగా ఇస్తున్నారని, ఇస్తామని మంత్రి హామీ ఇచ్చారు. శీఘ్ర కార్యక్రమాల అమలులో ముందుకు పోయినందుకు నెల్లూరు జిల్లాను మంత్రి అభినందించారు.

పేదవారి గృహనిర్మాణమునకు మూడు వేల ఇళ్ళు కేటాయించారనీ, వెయ్యిళ్ళు ఇంకొకదానికి ఇవ్వడం సరికాదనీ ఆయన అన్నారు. ఈ విషయాన్ని పరిశీలిస్తామని ఆయన చెప్పారు.

శ్రీ తిక్కనపల్లి బలరామిరెడ్డి వందన సమర్పణ చేశారు.

నెల్లూరునుండి మంత్రి కృష్ణాపేట వెళ్ళి అక్కడ రేవును తనిఖీ చేశారు. ఆ ప్రాంతం జాలర్లు మంత్రి గారికి విజ్ఞప్తిని సమర్పించు కున్నారు.

మంత్రిగారు తడ చేరిమ్మడు సమితి అధ్యక్షులు శ్రీ జయారెడ్డి, శ్రీ కె. వెంకటసుబ్బయ్య స్వాగతం చెప్పారు. బకింగ్‌హాం కాలువను లోతుచేయించాలని కోరారు.మంత్రి గారు శ్రీహరి కోటలోని రాకెట్‌కేంద్రాన్ని కూడా సందర్శించారు. (స్వ.వి.)

—:o:—

ఆర్డినెన్సు సమయోచితం

శ్రీ మాలే హర్షం

ఏలూరు, మే 8 : వ్యవసాయ కుమతాల "బినామి బదలాయింపులను" నిషేధిస్తూ, ప్రభుత్వం తెచ్చిన ఆర్డినెన్సు చాలా సమయోచితమైనది, హర్షించదగినది అని శ్రీ మాలే వెంకటనారాయణగారు వ్రాస్తున్నారు.

"ఎన్నో ఏండ్లుగా ప్రజల కిచ్చినవాగ్దానం కాంగ్రెసు వెరవేర్పుట ద్వారా యిచ్చిన వాగ్దానములను నెరవేర్చుకునే ఏకైక ప్రజా సంస్థగా ముందు చేసుకొను చున్నది.

పట్టణ ఆస్తులకు సంబంధించిన అభ్యుదయ చట్టాలను కూడా సత్వరమే ప్రకటించుట ద్వారా కాంగ్రెసు మాత్రమే మెజస్టైన పీడిత ప్రజల పార్టీగా రూపొందగలదనియు, సజీవ సంస్థగ చరిత్రలో నిల్చి పోగలదనియు అనిపిస్తున్నాను.

ఇందుకు కారణభూత ముఖ్యమంత్రి శ్రీ పసుపులేటి బ్రహ్మానందరెడ్డి హృదయ పూర్వకంగా అభినందించుచున్నాను"అని ఆయన పేర్కొన్నారు.

—:o:—

తూర్పుమండలం డేవిస్‌కప్ ఫైనల్స్

12, 13, 14 తేదీలలో

బెంగుళూరులో

బెంగుళూరు, మే 8 : భారత్, ఆస్ట్రేలియాల మధ్య తూర్పు మండలం డేవిస్ కప్ టెన్నిస్ ఫైనల్స్ ఈ నెల 12, 13, 14 తేదీలలో ఇక్కడ జరుగనున్నాయి.

నీల్‌ఫ్రేజర్ నాయకత్వాన గల ఆస్ట్రేలియన్ జట్టు విమానంలో గతరాత్రి ఇక్కడకు చేరుకున్నది.

రామనాథన్ కృష్ణన్ నాయకత్వానగల భారత జట్టు కూడా అదే విమానంలో ఇక్కడకు వచ్చింది.

ఆస్ట్రేలియా జట్టులో ఈ క్రిందివారు ఉన్నారు. నీల్‌ఫ్రేజర్ (నాన్ ప్లేయింగ్ కెప్టెన్) మాల్‌ఆండర్సన్, కాలిన్‌డెజ్లే, గెడ్‌హార్ట్స్, లోజికాయిన్.

భారత జట్టులో ఈ క్రింది వారున్నారు : రామనాథన్‌కృష్ణన్ (కెప్టెన్), ప్రేమజిత్ లాల్, జైదీప్‌ముఖర్జీ, ఆనంద్‌అమృతరాజ, విజయ్‌అమృతరాజ.

—:o:—

ఇబ్బందుల ఎదుర్కొని అభివృద్ధికి తోడ్పడండి

పారిశ్రామికవేత్తలకు మంత్రి శ్రీ వెంగళరావు విజ్ఞప్తి

కాకినాడ, మే 8 : పారిశ్రామికవేత్తలు యిబ్బందులను ఎదుర్కొని రాష్ట్ర శ్రేయోభివృద్ధికి తోడ్పడాలని పరిశ్రమల మంత్రి శ్రీ జలగం వెంగళరావు ఇక్కడ విజ్ఞప్తిచేశారు.

తూర్పుగోదావరిజిల్లా పారిశ్రామికవేత్తల సభలో ఆయన ప్రసంగించారు. కార్యాలయాల చుట్టూ తిరిగే యిబ్బంది పారిశ్రామికవేత్తలు లేకుండా చూస్తానని శ్రీ వెంగళరావు హామీ యిచ్చారు.

గ్రౌండ్ పరిశ్రమలను నిలుపుకు తీసుకు వెళ్లాలన్నది ప్రభుత్వోద్దేశ్యంగా పేర్కొన్నారు. చిన్న పరిశ్రమలలో ఎక్సైజ్ డ్యూటీ విషయం కేంద్రంతో సంప్రదించి పరిష్కరించుదానికి కృషి చేస్తామన్నారు.

పరిశ్రమలు దబ్బుకొనుడా చూడాలంటే ఆల్కాహాల్, స్పైరిట్స్ స్టీలు మున్నగు వాటిని సంపే అధికారుల నుండి తప్పించాలి పారిశ్రామిక వేత్తలకే అప్పగిస్తే జాగ్రత్తగా జరుపబడుతుందేమో చూడాలని శ్రీ వెంగళరావు అన్నారు. చిన్న తరహా పరిశ్రమలలోని చిక్కులు లను ప్రభుత్వ శాఖలు కొట్టేట్టు చూస్తానని అన్నారు. నిరుద్యోగ సమస్య పరిష్కారానికి అందరూ తోడ్పడాలన్నారు. పరిశ్రమల శాఖ డిప్యూటీ డైరెక్టరు శ్రీ వెంకటేశ్వరరావు సందర్భ సమర్పణ చేశారు. పరిశ్రమల జాయింటు డైరెక్టరు శ్రీ టి. వి. కె. రాజు హాజరయినారు. (స్వ. వి)

సామాన్యుల ఆనందం కోసం విద్యా వ్యవస్థలో మార్పులు

ప్రభుత్వం లక్ష్యం: కేంద్ర మంత్రి హసన్ వివరణ

బొంబాయి, మే 8: విద్యావంతులైన ప్రముఖులకు, సామాన్య ప్రజలకు మధ్య వారధి నిర్మించి, సమ సమాజాన్ని నెలకొల్పడానికిగాను విద్యా వ్యవస్థను పునర్నిర్మించడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదని కేంద్ర విద్యామంత్రి ప్రొఫెసర్ నూరుల్ హసన్ నేడు చెప్పారు.

సామాన్య ప్రజలకు ఆనందం కలిగించడం ఈ మార్పు లక్ష్యమని ఆయన నేడిక్కడ బి. పి. ఎం. సి. ప్రధాన కార్యాలయమైన "కాంగ్రెస్ సదన్" లో జరిగిన కాంగ్రెస్ వాదుల సభలో తెలియజేశారు.

ఈ లక్ష్య సాధనకు గాను ప్రతి అభివృద్ధి బ్లాకులోను "కమ్యూనిటీ స్కూళ్ళ" స్థాపన, ప్రతి జిల్లాలోను హయ్యర్ సెకండరికి సంబంధించి సమగ్రమైన స్కూళ్ల స్థాపన ప్రభుత్వ ఆలోచనలో వున్నదని ఆయన తెలిపారు.

కమ్యూనిటీ స్కూళ్లలో 5 ఎండలమంది వరకు విద్యార్థులను చేర్చుకునే వీలుంటుందని, యిందులో పగం మందికి నివాస సదుపాయాలు సమకూర్చబడతాయని ఆయన చెప్పారు. మొత్తం విద్యార్థులలో 125 మందిని సాంఘికంగా వెనుకబడిన తరగతుల నుంచి ఎంపిక చేసి పుస్తకాలు, వస్త్రాలు చేతి ఖర్చుకు డబ్బు సమకూర్చడం జరుగుతుందని ఆయన వివరించారు.

విజ్ఞాన శాస్త్రాన్ని ప్రజలకు సుహితం చేసే పథకానికి సమితి శీఘ్రసంక్షేప విధి పథకాన్ని భారత్ ఆమోదించిందని ప్రొఫెసర్ హసన్ తెలిపారు.

తొమ్మిది, పది తరగతులలో వుండే ఏదో ఒక వృత్తిలో కనీస ప్రావీణ్యం సంపాదించడం అవసరమైన విద్యార్థుల నిమిత్తం హయ్యర్ సెకండరీ సముగ్ర స్కూళ్లు, ఏర్పాటవుతాయనీ, వీటిని నెమ్మదిగా యువక కేంద్రాలతో అనుసంధించడం జరుగుతుందని ఆయన వివరించారు.

—:o:—

మ్యాటినీ సినిమాల రద్దు ప్రభావం

ముఖ్యమంత్రికి ఆంధ్ర ఫిలిం ఛాంబర్ విజ్ఞప్తి

విజయవాడ, మే 8: రాష్ట్రంలో సినిమా హాళ్లకు 2 ఆటలు మాత్రమే ప్రదర్శించాలన్న నిబంధనను సడలించవలసిందిగా ఆంధ్ర ఫిలిం ఛాంబర్ వారు ముఖ్యమంత్రికి విన్నవించుకొన్నారు. దానిలోని ప్రధానాంశాలు ఇవి:—

ఆంధ్రప్రదేశ్‌లో విద్యుచ్ఛక్తి కోత ప్రకటించగానే, ఆంధ్రా లిమ్ ఛాంబర్ తన పక్షాన సినీ ప్రదర్శకులు విద్యుచ్ఛక్తి వినియోగము తగ్గించుకొని యే విధముగా ప్రభుత్వానకు సహకరించగలరో తెలియజేస్తూ ఆంధ్రా ఫిలిం ఛాంబర్, విజయవాడ వారు ఆంధ్రప్రదేశ్ విద్యుచ్ఛక్తి శాఖామంత్రిణి గా. శ్రీమతి భవన జయప్రద గారికి మెమొరాండము పంపడము జరిగింది. కాని, మొన్న తెలిపిన సమాచారం మేరకు రోజుకు రెండు ఆటలు మాత్రమే అంటే మ్యాట్నీలు లేకుండా సినిమాలు ప్రదర్శించవలసిందిగా థియేటర్లకు కలెక్టర్ల ద్వారా ఆర్డర్లు పంపుతున్నట్లు తెలిసింది. అప్పుడే తెలంగాణాలోను, రాయలసీమలోనూ యీ ఆర్డర్లు అందినట్లు తెలియుచున్నది. అయితే యీ విధముగా ఆర్డర్ల వలన సినీ పరిశ్రమకే గాక ప్రభుత్వమునకు కూడా నష్టదాయకము కాగలదు.

ఆంధ్రప్రదేశ్‌లో సుమారు 600 థియేటర్లు వున్నాయి. ఈ థియేటర్ల నుండి ఏడాదు పన్ను రూపములో ప్రభుత్వమునకు సంవత్సరమునకు 4 వ్వర కోట్లు ఆదాయం వస్తున్నది. అంటే రోజుకు ఇక్క సైన సినీదాదు పన్ను లభిస్తోంది. అందులో దాదాపు 90 శాతము మునిసిపాలిటీలు, గ్రామ పంచాయితీలకు పోతున్నది. ఇప్పుడు గవర్నమెంటు వారి ఆర్డర్స్ ప్రకారం మ్యాట్నీలు తీసివేసినయెడల, మ్యాట్నీల ద్వారా ప్రభుత్వమునకు వచ్చే సినీదాదు పన్ను రోజుకు దాదాపు 40 వేలు తగ్గుతుంది. ఈ విధముగా 600 థియేటర్ల నుండి వచ్చే సినీ పరిశ్రమ ఆదాయముతో పాటు ప్రభుత్వాదాయం తగ్గుతుంది.

లోగడ 1966 లో ఇదే విధముగా విద్యుచ్ఛక్తి కొరత ఏర్పడిన సందర్భములో మ్యాట్నీలు తీసివేయమని చెప్పియుండలేదు. స్థానిక సంస్థలకు, ఎక్కువ ఆదాయాన్నిచ్చే పరిశ్రమలపై యీ విధమయిన నిబంధనలు, ఆటంకములు కలిగించినంత మాత్రమున సమస్యలు పరిష్కారము కావు. ఇంటి వాడకము మీద కూడా కోత విధించినట్లయితే విద్యుచ్ఛక్తి పొదుపుగా వాడుకోవడం ద్వారా ఎక్కువ ఫలితాలు సాధించగలుగుతాము. 1966 లో ఇదే విధముగా ఎక్కువ ఫలితాలు సాధించగలిగారు కనుక ప్రభుత్వం యీ విషయాన్ని అత్యంత జాగ్రత్తతో పరిశీలించి మ్యాట్నీలు తీసివేయాలన్న ఆర్డర్లు వెంటనే రద్దు చేయాలని అవసరమైన ఎంతయినా వుంది. ఈ సందర్భములో పారిశ్రామికవేత్తలు ఏర్పరచే ఆదాయం కూడా తగ్గుతుందన్న అంశం గమనింపదగినది.

కాకినాడలో కౌన్సిలర్ చిత్రపటావిష్కరణ

కలెక్టరు, శ్రీ మాలకొండయ్యకు వీడ్కోలు

కాకినాడ, మే 8 : కాకినాడ పురపాలక సంఘం హాలులో శ్రీ గంగాబత్తుల సత్యనారాయణమూర్తి అనే గాంధి ఛాయాచిత్రాన్ని జిల్లాకలెక్టరు శ్రీ ఎస్. మాలకొండయ్య ఆవిష్కరించారు. శ్రీ సత్యనారాయణమూర్తి సేవా నిరతిని కార్యదీక్షను ప్రస్తుతించారు.

మునిసిపల్ చైర్మన్ శ్రీ పుట్టా వెంకట రమణమూర్తి ఏర్పాటు చేసిన అల్పాహార విందుకు బదిలీ సందర్భంలో శ్రీ మాలకొండయ్య కృతజ్ఞత తెలియ జేశారు.

తను పదవి కాలంలో గలిగిన అనుభవాలను శ్రీ మాలకొండయ్య వివరించారు.లైన్సుక్లబ్ వారి సేవలను ప్రశంసించారు.

పురపాలక సంఘం అధ్యక్షుడు శ్రీ పుట్టా వెంకటరమణమూర్తి ప్రారంభంలో కలెక్టరు శ్రీ మాలకొండయ్యకు ఆయన సతీమణి శ్రీమతి మాలకొండయ్యకు స్వాగతం చెప్పారు. పురపాలక సంఘ సభ్యులను కమిషనర్ శ్రీ డి. శ్రీనివాసరావును, ఇంజనీరు శ్రీ మాలస్వామిని వైద్య అధికారి శ్రీ పల్లంరాజు, టవును ప్లానింగ్ అధికారి శ్రీ బసవేశ్వరరావులను పరిచయం చేశారు.

శ్రీ మాలకొండయ్య ప్రజాదరణ పొందిన కలెక్టరు అని అన్నారు. ప్రజాసౌకర్యములకొరకు ఆయన చేసిన వివిధ గ్రాంటులను వివరించారు.

1956 నుండి పురపాలక సంఘసభ్యులు, కాంగ్రెసు కార్యకర్త శ్రీగంగాబత్తుల సత్యనారాయణమూర్తి అనే గాంధి ఛాయాచిత్రమును ఆవిష్కరించవలసిందిగా కలెక్టరును కోరారు.

కలెక్టరు పి. ఎ. శ్రీ రెగ్నాపిన్, డి. ఎస్. పి. శ్రీరామచంద్రారెడ్డి, ఆర్. డి. వో. శ్రీ సింహాచలరాజు ప్రభృతులు సమావేశానికి హాజరయ్యారు.

చీరాలలో "మే" దినోత్సవాలు

("స్వకీయ విలేఖరి")

చీరాల, మే 8 : పట్టణ రెడ్ యూనియన్ కౌన్సిలు ఆధ్వర్యమున చీరాలలోని అన్ని యూనియన్లవారు మే దినోత్సవం నందర్భంగా బ్రహ్మాండమైన వూరేగింపు జరిపారు. కర్రసాములు, గరిడీలు, నృత్యములు, మంగళవాయిద్యములతో వూరేగింపు ఐ. ఎల్. టి. డి. కంపెనీ వద్ద నుండి బయలుదేరి పురవీధుల వెంట తిరిగి గోపాలపార్కు వద్ద బహిరంగ సభ ఏర్పాటు చేయబడింది.

శ్రీ కోటరాములు అధ్యక్షత వహించారు. అన్ని యూనియన్ల ప్రతినిధులు కార్మికులలో ఐక్యతకావాలని ఉద్ఘాటించారు.

—:o:—

ఏలూరు పట్టణ సోషలిస్టు ఫోరమ్

ఏలూరు, మే 8 : పట్టణ సోషలిస్టు ఫోరం సభ్యులుగా చేర కోరే కాంగ్రెసు కార్యకర్తలు సమావేశం జిల్లా పోరమ్ కన్వీనరు శ్రీ కమ్ముల జాలసుబ్బారావు అధ్యక్షతన కాంగ్రెసు భవనములో జరిగింది. పట్టణ కమిటీ కన్వీనరు శ్రీ ఆదుసుమిల్లి చంద్రశేఖరు మాట్లాడుతూ, పార్టీ పేరు చెప్పుకుని స్వార్థ ప్రయోజనాల కొరకు వలసలు బడి పెంచుకోవాలని, రాజకీయ వ్యాపారం సాగించాలని ప్రయత్నించేవారికి ఫోరంలో అవకాశమివ్వరాదన్నారు.

శ్రీ కమ్ముల జాల సుబ్బారావు మాట్లాడుతూ, సోషలిస్టు సమాజ స్థాపనకు త్రికరణశుద్ధిగా పనిచేసేవారే సభ్యులు కావాలని, వారు పార్టీలో లోపాలను ఎత్తి చూపటం కాక, సోషలిస్టైన సోషలిస్టు కార్యక్రమాల నిర్వహణకు సమతతో కృషి చేయాలని సూచించారు. పెనుపురు కాంగ్రెసు కార్యకర్తలు ఫోరంలో సభ్యులుగా చేరారు. (స్వ. వి.)

—:o:—

గుండుగొలను వద్ద లారీ తగిలి ఒకని మృతి

ఏలూరు, మే 8 : మన్ను నియంత్రణ ఇబ్బందులు సమీపంలోని గుండుగొలను వద్ద ఏలూరు వైపు వస్తున్న లారీ ఒకటి తోపుడు బండితో ఢీకొనుట ఒక వ్యక్తిని ఢీకొన్నది. తీవ్రమైన గాయాలతో వెంటనే ప్రభుత్వ ఆస్పత్రిలో చేర్చబడ్డాడు, అతను మరణించాడు. దీంగా సస్పెన్సు లారీ నుండి తప్పించుకోవాలని ఆశు, శలు పండితో పరుగెత్తే ప్రయత్నములో, లారీ తగిలి అతను తీవ్ర దానికి లోనైనట్లు తెలుస్తోంది. తాలూకా ఇన్ స్పెక్టరు శ్రీ పి. వెంకటరావు, సర్కిల్ ఇన్‌స్పెక్టరు శ్రీ వి. రామగోపాల్ దర్యాప్తు చేస్తున్నారు. (స్వ. వి.)

—:o:— సా—

నెల్లూరులో కాంగ్రెసువారి నిరాహారదీక్ష

నెల్లూరు, మే 8 : ఇటీవల శాసన సభ ఎన్నికలలో కాంగ్రెసు పెన్నాపాలదారులకు ప్రాముఖ్యం ఇస్తున్న నిజ్యమంత్రి విధానం పట్ల విరసమగా ముఖ్యమంత్రి నెల్లూరు రాక సందర్భంలో తొమ్మిదవతేదీనుండి జిల్లా ఆఫీసు కాంగ్రెసు పంపుం పక్షుడు శ్రీ మహమ్మద్ ఇస్మాయిల్ నిరాహార దీక్ష జరుపుతారు. (స్వ.వి.)

TEXTILES & READYMADES SALE
REDUCTION
ఇప్పుడు అధికముగా
మీ మోహము అకైము ఖ్యముగా
జరుగుచున్నది.
అత్యుత్తమమైన చీరలు, సూటింగులు, షర్టింగులు, పావడాలు, ప్రాకులు, స్కర్టులు వస్త్రాలు
మిక్కిలి తక్కువ వెలలకు అమ్మబడుచున్నవి.
MOHAN TRADERS
MAIN ROAD, OPP. ROSEBANDS,
VIZAG.

పోస్టు ద్వారా హిందీ నేర్చుకోండి

మీరు ఇంటివద్దనే లేక విదేశాల్లో నివసిస్తున్నా సరే, ఉత్తర ప్రత్యుత్తరాల ద్వారా మీరు హిందీ నేర్చుకొనేందుకు ఒక చక్కటి అవకాశం ఇప్పుడు అందిస్తోంది.

హిందీ మాతృభాషగాలేని వారికిని మధ్య విదేశీయులకును హిందీ నేర్చుకొనుటకై 1972 జూలై 1 వ తేదీనుండి కరస్పాండెన్సు కోర్సు యొక్క రాబోవు సెషనును ఇండియా ప్రభుత్వమువారి సెంట్రల్ హిందీ డైరెక్టరేట్‌వారు ప్రారంభించుచున్నారు.

2. పథకమునకు యీ క్రిందికోర్సులకు మాత్రము ప్రవేశము అర్హమగును.

1. **హిందీ ప్రవేశ్** : ప్రారంభకులకు రెండు యేండ్ల ప్రాథమిక కోర్సు.
అర్హతలు : ఇండియాలోను లేక విదేశాల్లోను నివసించుచున్న హిందీ మాతృభాషగాని భారతీయులకు మరియు విదేశీయులకు మాత్రమే యీ కోర్సులకు ప్రవేశము గలదు. అభ్యర్థులు 15 యేండ్ల వయస్సుకు మించినవారై యుండవలెను. మరియు పాఠములను ఇంగ్లీషుద్వారా తెలిసికొనగలిగియుండవలెను.

2. **ప్రాథమ్య కరస్పాండెన్సుకోర్సు**:ప్రవేశ తర్వాత ఒకదాని అధ్యయనకోర్సు.
అర్హతలు: కోర్సువందు యీ క్రిందివారికిమాత్రమే ప్రవేశము లభ్యమగును.
(i) క్లాస్ I ఆఫీసర్లు (ii) ఆనరేషనల్ స్టాఫ్ (iii) హిందీటీచింగ్ పథకము క్రింద మినిస్ట్రీ ఆఫ్ హోమ్ ఆఫర్స్‌వారిచే హిందీ టీచింగ్ కేంద్రములు ప్రారంభింపబడిన ప్రాంతములందు ఉద్యోగము చేయుచున్న ఉద్యోగులకు(IV) కేంద్రీయ విద్యాలయాలకు చెందినట్టి టీచర్లు మరియు ప్రిన్సిపాల్సు.

గమనిక: స్టాట్యూటరీ కాపీలు మరియు పబ్లిక్ అండర్ టేకింగులందు ఉద్యోగములోనున్న వారు కూడా యీ కోర్సులందు చేరుటకు అర్హులు.

3. **ఫీజు**: ఇండియాలోనుండు విద్యార్థులకు పాలునకు నామమాత్రముగా రు.20/— మాత్రము ఫీజుక్రింద ధార్జి చేయబడును. విదేశములందున్నవారికి $15/ లేక (పౌండ్స్—5—0 లేక రు. 112—50) చెల్లించవలెను. ఈ ఫీజు ప్రవేశకాలమందు చెల్లించవలెను. ఉచిత స్టూడెంట్ షిప్ పథకములు ఏర్పాటు చేయబడలేదు.

దరఖాస్తులు అందుకొనుటకు ఆఖరు తేది 15 జూన్ 1972. ఈ సెషన్ 1972 జూలై 1 వ తేదీనుండి ప్రారంభమగును.

అడ్మిషన్ ఫారము మరియు ప్రాస్పెక్టస్‌కొరకై సంపబడు ప్రతి అభ్యర్థులతో కూడా స్వ

అంతు చిక్కని హత్యారహస్యాన్ని
శత్రుఘ్నసిన్హా కోర్టులో ఎలా
బయట పెట్టాడో చూడండి!
Geetha
దోరాహా
రాజశ్రీ రితేజ్ – ఈస్ట్‌మన్ కలర్
MOULIS
A

మీకు ఆనందానిచ్చే పుస్తకాలు

1. 'తెలుసుకోదగ్గ వి(5)': ఈ పుస్తకము సకల విజ్ఞాన కల్పతరువు. మీ జీవితంలోకి అనేక విధాలుగా తెలుసుకోదగ్గ అనేక వందల అద్భుత విషయాలు కలవు. వెల. రు. 5—లు.
2. 'అద్భుత హాస్య కథలు' : ఈ పుస్తకంలో బ్రహ్మాండముగా నవ్వు పుట్టించే చిన్న కథలు కొన్ని వందలున్నాయి. నవ్వి నవ్వించటానికి ఉపయోగం వెల. రు. 3—50.
3. 'చేతివేలు': చిన్న పరిశ్రమలకు, సర్దాకి, సంపాదనకు, మీ కిష్టమైన ఎన్నో రకాల వస్తువులు సులభంగా ఇంట్లో తయారుచేసుకునే విధానాలు ఇందుగలవు. వెల.రు.3.50
4. 'మంత్రశక్తి' : మీ కోర్కెలు నెరవేర్చుటానికి వివిధ మంత్రాలు, వాటి అద్భుత లక్షణాలు, సాధనామార్గాలు ఈ పుస్తకములో పేర్కొనబడినవి. వెల. రు. 3—50.
5. 'జీవిత రహస్యాలు' : మీ దాంపత్య జీవితాన్ని సంపూర్ణ ఆనందమయం చేసుకొనడానికి అనేక దివ్యకారమ సూత్రాలు ఇందు కలవు. మీరు చదవ తగ్గది. వెల రు. 3—50.
6. 'యువతి' : స్త్రీలను గురించి యువతి, యువకులు తెలుసుకోదగిన అనేక అద్భుత కుతూహల విషయాలు గలవు. మీకు ఆనందాన్నిచ్చే పుస్తకం. వెల రు. 3—50.
7. సంతానము : కామసుఖాలు అనుభవించుచుకూడ అవసరంలేనప్పుడు గర్భం రాకుండా అవలంభించదగు 60 సులభమార్గాలు పేర్కొనబడినవి. వెల.రు. 3—50.

వీటి రచన ఎ. యస్. మూర్తి. ఒకే పుస్తకానికి పోస్టు ఖర్చు రూ.1—50 అదనం. ఏరెండైనా, అంతకుమించి కొనేవారికి పోస్టు ఖర్చులు ఉచితం.
దేశసేవ ప్రచురణలు, అశోకనగర్, ఏలూరు–2. (ఆంధ్ర)కు వ్రాస్తే, మీకు కావలసిన పుస్తకాలు వి. పి. పోస్టు ద్వారా పంపబడును.

చర్మ వ్యాధులు

ఆర్. శంకరనారాయణ్ బి. ఎ., బి. ఎల్. సిద్ధ విధానంలో విస్తృత పరిశోధనలు కావించి ఎగ్జిమా, చర్మం దిబ్బలు, రసికారుట, స్పోరిసిస్, (స్కాల్ ఫార్మేషన్) స్పర్శ జ్ఞానం లేకపోవుట, నల్లమచ్చలు యింకా యితర దీర్ఘ చర్మవ్యాధులకు విశిష్టమైన చికిత్సలను కనిపెట్టారు. రోగులు ఆయనను ఈ క్రింది కేంద్రాలలో కలుసుకొని సందేహాలు తీసుకోవచ్చును.
గమనిక:— ఆయనను కలుసుకోలేని రోగులు తమ వ్యాధి వివరాలను ఇంగ్లీషులో వ్రాసి సందేహాలను పోస్టు ద్వారా తెప్పించుకోవచ్చును.

10&11 మే	హైదరాబాద్	తాజమహల్ హోటల్, కింగ్‌కోటిరోడ్డు.
12 మే	విజయవాడ	మోడరన్ కేఫ్, గవర్నరుపేట.
13 మే	మచిలీపట్నం	ఇంద్ర భవన్.
14 మే	తాడేల్లగూడెం	శాంతి నివాస్ హోటల్.
15 మే	కాకినాడ	ఉడిపి లాడ్జి.
16 మే	రాజమండ్రి	శాంతి నివాస్ లాడ్జి.
17 మే	విశాఖపట్నం	హోటల్ వూటి.
19 మే	గుంటూరు	ఉడిపి శ్రీకృష్ణ భవన్.
20 మే	చీరాల	జీవన్ లాడ్జి.
21 మే	ఒంగోలు	హోటల్ అభిలాష్.
22 మే	నెల్లూరు	కోమల లాడ్జి.
23 మే	తిరుపతి	హోటల్ శీనాస్.

ANANDA VAIDYASALAI, PALANI (Tamil Nadu)

మహానాయకుడు శ్రీ సంజీవయ్య

ముఖ్యమంత్రి శ్రీ పి. వి. ప్రభృతుల జోహార్లు: ఆయన మృతి వల్ల దేశానికి, ముఖ్యంగా రాష్ట్రానికి తీరని లోటు ఏర్పడినట్లు ప్రకటన

హైదరాబాద్, మే 8 : అఖిలభారత కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ దామోదరం సంజీవయ్య ఆకస్మిక మృతిపట్ల ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు తన సంతాపాన్ని ప్రకటిస్తూ ఒక సందేశం ఇచ్చారు. "మన మధ్య నాయకులలో ఒక రరుగన శ్రీ సంజీవయ్య ఇక మన మధ్య లేరని తెలిసి నాకు మాటలలో చెప్పలేని గానంతగా దిగ్భ్రాంతి, వ్యథ కలిగింది. శ్రీ సంజీవయ్య కొంతకాలంగా ఆరోగ్యంగా లేక పోయినప్పటికీ ఆయన జీవితం ఇంత ఆకస్మికంగా ముగుస్తుందని ఎవరూ వూహించనయినా వూహించలేదు. గొప్ప భవిష్యత్తు కలిగినటువంటి శ్రీ సంజీవయ్య వంటి ప్రముఖ వ్యక్తి చిన్న వయస్సులోనే మనకు దూరం కావడం జాతికి తీరని దెబ్బ. ప్రజలలో అపారమయిన పలుకుబడి, ఆదరణ వున్న శ్రీ సంజీవయ్యకు అనేక సందర్భాలలో అగ్రస్థానం లభించింది. రాష్ట్రంలో మొదటి హరిజన ముఖ్యమంత్రి అయినప్పుడు, మొదటి అఖిల భారత కాంగ్రెసు అధ్యక్షుడు అయిన ఘనత ఆయనకు దక్కింది. ఆయన రెండు సార్లు కేంద్రమంత్రిగాను, రెండుసార్లు కాంగ్రెసు అధ్యక్షునిగాను వ్యవహరించారు. ఆయన మృతివల్ల ఆంధ్రప్రదేశ్‌కు భారత దేశానికి తీరని లోటు ఏర్పడింది"అని శ్రీ నరసింహారావు జోహార్లు అర్పించారు.

బి. పి. సి. సి. అధ్యక్షుని దిగ్భ్రాంతి

బొంబాయి, మే 8 : కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ దామోదరం సంజీవయ్య మృతిపట్ల బొంబాయి ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ రజనీ పటేల్ తన దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు.

"భారతమాత ఒక అనుంగు బిడ్డను, కాంగ్రెసు పార్టీ ఒక గొప్పనాయకుని కోల్పోయింది. శ్రీ సంజీవయ్య తన జీవితకాల మంతా కూడా ప్రశాంతత, గంభీరత మూర్తీభవించిన నాయకత్వాన్ని దేశానికి ప్రసాదించారు."అని శ్రీ పటేల్ జోహార్లర్పించారు.

శ్రీ సంజీవయ్య అకాల మృతి: విజయవాడలో విషాదచ్ఛాయలు

విజయవాడ, మే 8 : అఖిలభారతకాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ దామోదరం సంజీవయ్య ఆకస్మిక మృతి వార్త నేటి ఉదయం పత్రికలలో చూసి పురప్రముఖులు, హరిజనులు పురజనులు ముఖ్యంగా బలహీన వర్గాలకు చెందిన వారు దిగ్భ్రాంతులైనారు. రాజకీయ ప్రముఖులనేకులు శ్రీ సంజీవయ్య సేవలు సంస్థకు దేశానికి ఎంతో అవసరమైన దశలో యీ హఠాన్మరణం సంభవించడం తీరని ఒక లోటుగా అభివర్ణించారు. ప్రముఖులకు హరిజనాది బలహీన వర్గాలకు కూడా సన్నిహిత మిత్రుని బోలిన శ్రీ దామోదరంమృతి యొక్క విషాదచ్ఛాయలు నగరంలో కానవచ్చాయి.

నగరంలో సంతాప సూచకంగా మ్యాటినీ సినిమాలను నిలిపి వేశారు. పలు వినోద కార్యక్రమాలు రద్దు చేయబడినాయి.

మాజీ ఎం. ఎల్. ఏ అయిన శ్రీ టి. వి. యస్. చలపతిరావు ఒక సంతాప ప్రకటన చేస్తూ శ్రీ సంజీవయ్య ఆకస్మికమృతి తమకు వ్యక్తిగతంగా తీరని నష్టం అని పేర్కొన్నారు.

శ్రీ చలపతిరావు యిలా పేర్కొన్నారు: ఇటీవలే ఆయన నాకు ఒక లేఖవ్రాస్తూ తాము రాష్ట్ర పర్యటన రద్దు చేసుకున్నామని పేర్కొన్నారు. వారి ఆరోగ్యం కొంత మెరుగైందని కూడా పేర్కొన్నారు. కాని యింత అకాలంగా ఆయన మృతి చెందటం వల్ల, ఏర్పడ్డ లోటు తీరనిది. నేను దేశ ప్రజానికంతో పాటు ఆయన మృతిపట్ల తీవ్ర సంతాపం చెందు తున్నాను. వారి కుటుంబానికి సంతాపం తెలియ జేసుకుంటున్నాను.

శ్రీ వి. సి. కేశవరావు సంతాపం

శ్రీ సంజీవయ్య హటాన్మరణానికి ఆంధ్రప్రదేశ్ సంస్థా కాంగ్రెసు మాజీ అధ్యక్షులు అయిన శ్రీ వి. సి. కేశవరావు గాఢసంతాపం తెలుపుతూ యీ వార్తవిని తాము దిగ్భ్రాంతి చెందామని పేర్కొన్నారు. ఆయన మృతి వలన హరిజనులకు సమాజంలోని బలహీన వర్గాల వారు తమకు గల ఏకైక ఆశను కోల్పోయారు. వారి సేవలు ఎంతో అవసరమైన దశలో వారిని కోల్పోడం దురదృష్టం. ఆయన కుటుంబానికి నేను నా హృదయ పూర్వక సానుభూతి సంతాపములను తెలియ జేస్తున్నాను.

శ్రీ మల్లెల శ్రీరాములు వార్తి

శ్రీ మల్లెల శ్రీరాములూర్తి యిలా ప్రకటించారు: మిత్రులు కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ సంజీవయ్యగారి హటాన్మరణవార్త చకితుణ్ణి చేసినది. ఆయన వద్ద నుంచి జాబు వచ్చి వారం రోజులుకూడా కాలేదు. చిన్నకుటుంబంలో జన్మించిన శ్రీ సంజీవయ్య స్వీయ ప్రతిభచే రాష్ట్రమంత్రిగా, ముఖ్యమంత్రిగా కేంద్రమంత్రిగా, కాంగ్రెసు అధ్యక్షులుగా ఉన్నత శిఖరమును అధిష్ఠించారు. అంత అయినా మిత్రుల పట్ల ఆయనకు గల ప్రేమ అపారం. ఉజ్వల భవిష్యత్తు గల శ్రీ సంజీవయ్య హటాన్మరణం దేశమునకు తీరని నష్టం. రెండు దశాబ్దములుగా మిత్రులైన శ్రీ సంజీవయ్యగారికి జోహార్లు అర్పిస్తున్నాను.

చదలవాడ వెంకటరావు సంతాపం

రాజకీయాలలో ఉన్నతమైన స్థానాలు లభించినా అనాలోచనమనే దురదృష్టం వెంటాడుతున్నందున రాజకీయాలలో పొందిన స్థానాలను సద్వినియోగ పర్చుకొనుటకు అవకాశము లేక పోయిన మహారాజకీయ వేత్త శ్రీ సంజీవయ్య.

రాష్ట్ర రాజకీయాలలో ఉత్తమ చరిత్రను సత్సంప్రదాయాలను నెలకొల్పి, అఖిల భారత కాంగ్రెసు అధ్యక్షులుగా క్లిష్ట పరిస్థితిలో మన్న రాజకీయాలను సరియైన మలుపులోనికి త్రిప్పి కాంగ్రెస్ చరిత్రను ప్రపంచ రాజ్యాలు స్వైతం వేనోళ్ళగొనియాడే విధంగా సంస్థ కార్యకలాపాలను నడిపించిన రాజకీయ మేధావి శ్రీ సంజీవయ్య యొక్క మృతి కాంగ్రెస్ వాదులనే గాక పీడితప్రజానీకానికి కూడా తీరని నష్టం. ఈయన లేనిలోటు తీరటం కష్టం అంటూ అఖిల భారత కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ దామోదరం సంజీవయ్య మృతి పట్ల ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల కాంగ్రెస్ అధ్యక్షులు, విజయవాడ సిటీకాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి శ్రీ చదలవాడ వెంకటరావు తమ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేశారు.

సంజీవయ్య మృతికి సంతాపం : మ్యూటినీ ప్రదర్శనలు బంద్

విజయవాడ, మే 8 : కాంగ్రెస్ అధ్యక్షుడు ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్యగారి అకాల మరణమునకు సంతాప సూచకముగా ఈలోజు నగరంలోని అన్ని సినిమా హాల్సులో మ్యాట్నీలు నిలిపి వేశారు.

శ్రీ ఆస్ఫ్ పాషా

విజయవాడ, మే 8 : అఖిల భారత కాంగ్రెస్ అధ్యక్షులూ, దళిత జాతుల మహానాయకులూ, దేశభక్తులూ, శ్రీ దామోదరం సంజీవయ్య ఆకస్మిక మృతి దిగ్భ్రాంతి కలిగించింది. భారత కాంగ్రెస్‌పార్టీ పటిష్ఠతకు వీరి కృషి, త్యాగం, ఎంతో పేర్కొనదగినవని శాసన సభ్యులు శ్రీ ఆస్ఫ్ పాషా తమ సంతాప సందేశంలో పేర్కొన్నారు. శ్రీ సంజీవయ్య మృతి దేశానికి తీరనిలోటు అని అన్నారు.

పెంచికల బసిరెడ్డి

ఇలా చెప్పారు: "విస్తృత రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ పి.వి. నరసింహారావుగారి దగ్గరనుంచి శ్రీ సంజీవయ్య హటాత్తుగా మరణించారన్న వార్త నా చెవులకు వినిపించినప్పుడు నా చెవులు నేను నమ్మలేక పోయాను. మూడు రోజుల క్రితమే నేను హాయిగా ఉన్నానని నాతో ఫోన్‌లో చెప్పిన మనిషి తృటిలో మృతు పాలవుతాడని నేననుకోలేదు. ఆయన మృతి అకాలమైనది, హటాత్తైనది, అప్పలు దమ్మురి పలె మేము వెలిగాము. అట్టి తమ్ముని మంచితనాన్ని గురించి ఏమి చెప్పేందుకు నోరాడకున్నది.

శాసనమండలి అధ్యక్షుని సంతాపం

శాసన మండలి అధ్యక్షులు శ్రీ తోట రామస్వామి ఇలా చెప్పారు: "అఖిల భారత కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ సంజీవయ్య అకాల మరణం మన్ను నిచ్చెను బ్లీ చేసింది. ఒక గొప్ప దేశభక్తుడు ఒక మహానాయకుడు స్వర్గస్థుడైనాడు. వారి మృతి వల్ల దేశానికి ఏర్పడిన లోటు తీరనిది. వారి కుటుంబానికి నా గాఢ సానుతాపాన్ని తెలుపు తున్నాను. వారి ఆత్మకు శాంతి కలుగుగాక."

మాజీ మంత్రి పురుషోత్తమరెడ్డి

మాజీ మంత్రి శ్రీ వి. పురుషోత్తమ రెడ్డి, శ్రీ సంజీవయ్య మృతి పట్ల గాఢ సంతాపాన్ని వ్యక్తం చేస్తూ పీడిత ప్రజల ఉద్ధరణకోసం శ్రీ సంజీవయ్య నాయకత్వంలో కాంగ్రెసు పార్టీ చారిత్రాత్మకమైన కృషి చేస్తున్న తరుణంలో ఆయన మృతి పెద్దదెబ్బ అని అన్నారు. ఆయన మృతి వలన సాంఘిక న్యాయం కోసం సమరం సాగించిన ఒక గొప్ప ప్రజా సేవకుణ్ణి మనం కోల్పోయాము అని శ్రీ పురుషోత్తమరెడ్డి చెప్పారు.

శ్రీ పీడితల రంగారెడ్డి

శ్రీ సంజీవయ్య మంత్రివర్గంలో ప్రణాళిక శాఖ మంత్రిగా ఉండిన శాసన సభాపతి శ్రీ పీడితల రంగారెడ్డి, శ్రీ సంజీవయ్య మరణ వార్త విని తమ స్వగ్రామం గిద్దలూరునుండి కారులో బయలుదేరి నేటి సాయంత్రానికి హైదరాబాద్ వస్తున్నారు.

గిద్దలూరునుండి టెలిఫోన్‌లో ఆయన ఈ సందేశాన్ని యిచ్చారు.

ప్రకాశంగారి తరువాత ఆంధ్రప్రజల హృదయాన్ని ఎంతగానో ఆకర్షించిన శ్రీ దామోదరం సంజీవయ్య అకాలమరణంవల్ల దేశానికి ఎంతో నష్టం కలిగింది సౌమ్యుడు, సరళుడు, సారస్వత ప్రియుడు అయిన శ్రీ సంజీవయ్య సుగుణపుంజమువలన ప్రజల ప్రశంసలను ఎంతగానో సంపాదించి ప్రజాహృదయాన్ని మెప్పించి తెలుగుప్రజల హృదయంలో తావు కల్పించు కున్నవారు. ఆంధ్రప్రదేశ్ సమైక్యతకు ముప్పు వాటిల్లే సమయంలో ఆంధ్ర తెలంగాణా నాయకులను చేరదీసి అనుసంధాన కర్తగా ఆంధ్రప్రజ భవిష్యత్తును తీర్చిదిద్ది సమైక్యతను కాపాడిన నాయకుడు అని అన్నారు.

శ్రీ తెన్నేటి విశ్వనాథం

రేపు జరిగే ప్రకాశం శత జయంతి ఉత్సవ సభకు రాజధానికి వచ్చిన శ్రీ తెన్నేటి విశ్వనాథం యిలా చెప్పారు. శ్రీ సంజీవయ్య చాలా మంచివాడు. సౌమ్యుడు, ముఖ్యంగా కేంద్రమంత్రిగా కూడా చిన్నవాళ్ల పెద్ద వాళ్ళ గౌరవాన్ని సంపాదించు కున్నారు.

తెలుగు రాష్ట్రంలోనే కాక అన్ని రాష్ట్రాలలో కూడా కాంగ్రెసువారు అంతమంది చాలా గౌరవంగా ఆయనను చూస్తు ఉండేవారు. మంచి వాళ్ళను దేవుడు తొందరగా తనుకువెడతాడన్న మాట ఆయన విషయంలో నిజమైంది.

శ్రీ గొతు లచ్చన్న

చీరాల, మే 8 : దేశానికి ఎనలేని సేవ చేసిన శ్రీ సంజీవయ్య అకాల మృతి విస్తు చాటును కలిగిస్తున్నదని వ్యాదయ విదారకమైనదని రాష్ట్ర స్వతంత్రపార్టీ అధ్యక్షుడు శ్రీ గొతులచ్చన్న పేర్కొన్నారు.

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహకారంలోని బలహీన వర్గాల సమస్యల పట్ల శ్రద్ధ వహిస్తున్న తరుణంలో శ్రీ సంజీవయ్య మృతి తీరని లోటు, ఆయన మృతియావత్తు దేశానికే తీరనిలోటు అని శ్రీ లచ్చన్నలన్నారు.

నిరాడంబరుడు వినయశీలి ఆదర్శ ప్రాయుడుగా వ్యవహరించిన వ్యక్తి శ్రీ సంజీవయ్య. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగాను జాతీయ కాంగ్రెసు అధ్యక్షులుగాను, బలహీన వర్గాలలో శ్రీ సంజీవయ్య ఉత్సాహాన్ని కలుగ చేశారు. పేదప్రజలకు సేవచేశారన్నారు.

శ్రీ సంజీవయ్య కుటుంబం వారికి తమ సానుభూతిని వ్యక్తపరచారు. (స్వ.వి)

శ్రీ వేములపల్లి శ్రీకృష్ణ

విజయవాడ, మే 8 : శ్రీ సంజీవయ్య మరణవార్త తమకు నిర్వేదాన్ని కలిగించిందని రాష్ట్ర శాసన సభ ప్రతిపక్ష నాయకుడు శ్రీ వేములపల్లి శ్రీకృష్ణ పేర్కొన్నారు.

శ్రీ సంజీవయ్య కుటుంబంవారికి తమ సానుభూతిని తెలియ జేశారు.

శ్రీ ఎ. భగవంతరావు

హైదరాబాద్, మే 8: సామాజికవ్యాధులను గురించి బలహీన వర్గాల సమున్నతగురించి ఆలోచిస్తున్న తరుణంలో దీన జన ఉద్ధరణకు కంకణం కట్టుకున్న శ్రీ సంజీవయ్య అస్తమయం ప్రజల ఆశలకు ఉత్సవ ఆశాభంగం కలిగించిందని రాష్ట్ర అర్థికమంత్రి శ్రీ ఆలూరి భగవంతరావు ఒక సంతాప ప్రకటన చేశారు.

ఆయన యిలా అన్నారు: నేను ఆయన మృతి వార్తవిని విస్తు పోయాను. నాకు ఒక మంచి స్నేహితుడు విశ్వాసపాత్రుడయిన మిత్రుడు జారి పోయాడు. దేశానికి యిది విషాదకరమైన నష్టం. పేదలకు భంగపాటు. ఆయన ఆత్మకు శాంతి కలుగుగాక. వారి కుటుంబానికి నా గాఢ సానుభూతి తెలుపు తున్నాను.

డాక్టర్ చెన్నారెడ్డి

హైదరాబాద్, మే 8 : కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ సంజీవయ్య మృతి అందరికి విస్తుపాటును కలిగించిందని మాజీ కేంద్ర మంత్రి డా: ఎం. చెన్నారెడ్డి యిక్కడ పేర్కొన్నారు.

అధికార కాంగ్రెసు పార్టీ అధ్యక్షులుగాను ప్రధాన తదుపరినాయకుడుగాను అభ్యుదయకర విధానాలను రూపొందిస్తున్న తరుణంలో శ్రీ సంజీవయ్య మృతి తీరని లోటు అని డా: చెన్నారెడ్డి అన్నారు. శ్రీ సంజీవయ్య కుటుంబం వారికి తన సంతాపం తెలియ జేశారు.

రాజధానిలో సంతాపం

(1 వ పేజీ తరువాయి)

ఏమి చెప్పుదును. వారి కుటుంబానికి నా స్వాంతన వచనాలు.

అంతరంగిక శాఖ మంత్రి సంతాపం

అంతరంగిక వ్యవహారాల శాఖ మంత్రి శ్రీ వాసిరెడ్డి కృష్ణమూర్తినాయుడు శ్రీ సంజీవయ్య మరణానికి తమ గాఢసంతాపాన్ని, వారికుటుంబానికి సానుభూతిని వెల్లడించారు. "శ్రీ సంజీవయ్య హృదయము అతిసున్నితమైనది. అతడు గొప్ప నాయకుడు. పేదల ఉద్ధారకుడు. ఆయనకు ఎంతో భవిష్యత్తు ఉన్నదనుకుంటుండగా, దేవుడు నిర్దయుడు ఆయనను తీసుకుని పోయాడు. వారి కుటుంబానికి ఇదే నా సానుభూతి."

వావిలాల విచారం

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య ఇలా చెప్పారు: "ఆంధ్రుల విషయం అలవా పాలనా చేసే శ్రీ సంజీవయ్య మనకు ఢిల్లీలో ఉన్నాడని అనుకుంటున్న రోజులలో ఆయన హటాన్మరణవార్త ఆంధ్రులకు తీరనిలోటు. సౌమ్యుడు, సరళుడు, సారస్వత ప్రియుడు అయిన మిత్రుడు నన్ను వదలి పోయినందుకు నా సంతాపాన్ని తెలుపుతూ వారి కుటుంబానికి నేను సానుభూతి తెలుపుతున్నాను.

మంత్రి వాసిరెడ్డి దుఃఖం

మధ్యరకం నీటివనర్ల శాఖమంత్రి శ్రీ వాసిరెడ్డి వెంకటరావు ఇలా చెప్పారు: "విస్తృత రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ పి.వి. నరసింహారావుగారి దగ్గరనుంచి శ్రీ సంజీవయ్య హటాత్తుగా మరణించారన్న వార్త నా చెవులకు వినిపించినప్పుడు నా చెవులు నేను నమ్మలేక పోయాను. మూడు రోజుల క్రితమే నేను హాయిగా ఉన్నానని నాతో ఫోన్‌లో చెప్పిన మనిషి తృటిలో మృతు పాలవుతాడని నేననుకోలేదు. ఆయన మృతి అకాలమైనది, హటాత్తైనది, అప్పలు దమ్మురి పలె మేము వెలిగాము. అట్టి తమ్ముని మంచితనాన్ని గురించి ఏమి చెప్పేందుకు నోరాడకున్నది.

శాసనమండలి అధ్యక్షుని సంతాపం

శాసన మండలి అధ్యక్షులు శ్రీ తోట రామస్వామి ఇలా చెప్పారు: "అఖిల భారత కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ సంజీవయ్య అకాల మరణం మన్ను నిచ్చెను బ్లీ చేసింది. ఒక గొప్ప దేశభక్తుడు ఒక మహానాయకుడు స్వర్గస్థుడైనాడు. వారి మృతి వల్ల దేశానికి ఏర్పడిన లోటు తీరనిది. వారి కుటుంబానికి నా గాఢ సానుతాపాన్ని తెలుపు తున్నాను. వారి ఆత్మకు శాంతి కలుగుగాక."

మాజీ మంత్రి పురుషోత్తమరెడ్డి

మాజీ మంత్రి శ్రీ వి. పురుషోత్తమ రెడ్డి, శ్రీ సంజీవయ్య మృతి పట్ల గాఢ సంతాపాన్ని వ్యక్తం చేస్తూ పీడిత ప్రజల ఉద్ధరణకోసం శ్రీ సంజీవయ్య నాయకత్వంలో కాంగ్రెసు పార్టీ చారిత్రాత్మకమైన కృషి చేస్తున్న తరుణంలో ఆయన మృతి పెద్దదెబ్బ అని అన్నారు. ఆయన మృతి వలన సాంఘిక న్యాయం కోసం సమరం సాగించిన ఒక గొప్ప ప్రజా సేవకుణ్ణి మనం కోల్పోయాము అని శ్రీ పురుషోత్తమరెడ్డి చెప్పారు.

శ్రీ పీడితల రంగారెడ్డి

శ్రీ సంజీవయ్య మంత్రివర్గంలో ప్రణాళిక శాఖ మంత్రిగా ఉండిన శాసన సభాపతి శ్రీ పీడితల రంగారెడ్డి, శ్రీ సంజీవయ్య మరణ వార్త విని తమ స్వగ్రామం గిద్దలూరునుండి కారులో బయలుదేరి నేటి సాయంత్రానికి హైదరాబాద్ వస్తున్నారు.

గిద్దలూరునుండి టెలిఫోన్‌లో ఆయన ఈ సందేశాన్ని యిచ్చారు.

ప్రకాశంగారి తరువాత ఆంధ్రప్రజల హృదయాన్ని ఎంతగానో ఆకర్షించిన శ్రీ దామోదరం సంజీవయ్య అకాలమరణంవల్ల దేశానికి ఎంతో నష్టం కలిగింది సౌమ్యుడు, సరళుడు అయిన శ్రీ సంజీవయ్య సుగుణపుంజమువలన ప్రజల ప్రశంసలను ఎంతగానో సంపాదించి ప్రజాహృదయాన్ని మెప్పించి తెలుగుప్రజల హృదయంలో తావు కల్పించు కున్నవారు. ఆంధ్రప్రదేశ్ సమైక్యతకు ముప్పు వాటిల్లే సమయంలో ఆంధ్ర తెలంగాణా నాయకులను చేరదీసి అనుసంధాన కర్తగా ఆంధ్రప్రజ భవిష్యత్తును తీర్చిదిద్ది సమైక్యతను కాపాడిన నాయకుడు అని అన్నారు.

శ్రీ తెన్నేటి విశ్వనాథం

రేపు జరిగే ప్రకాశం శత జయంతి ఉత్సవ సభకు రాజధానికి వచ్చిన శ్రీ తెన్నేటి విశ్వనాథం యిలా చెప్పారు. శ్రీ సంజీవయ్య చాలా మంచివాడు. సౌమ్యుడు, ముఖ్యంగా కేంద్రమంత్రిగా కూడా చిన్నవాళ్ల పెద్ద వాళ్ళ గౌరవాన్ని సంపాదించు కున్నారు.

తెలుగు రాష్ట్రంలోనే కాక అన్ని రాష్ట్రాలలో కూడా కాంగ్రెసువారు అంతమంది చాలా గౌరవంగా ఆయనను చూస్తు ఉండేవారు. మంచి వాళ్ళను దేవుడు తొందరగా తనుకువెడతాడన్న మాట ఆయన విషయంలో నిజమైంది.

శ్రీ గొతు లచ్చన్న

చీరాల, మే 8 : దేశానికి ఎనలేని సేవ చేసిన శ్రీ సంజీవయ్య అకాల మృతి విస్తు చాటును కలిగిస్తున్నదని వ్యాదయ విదారకమైనదని రాష్ట్ర స్వతంత్రపార్టీ అధ్యక్షుడు శ్రీ గొతులచ్చన్న పేర్కొన్నారు.

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహకారంలోని బలహీన వర్గాల సమస్యల పట్ల శ్రద్ధ వహిస్తున్న తరుణంలో శ్రీ సంజీవయ్య మృతి తీరని లోటు, ఆయన మృతియావత్తు దేశానికే తీరనిలోటు అని శ్రీ లచ్చన్నలన్నారు.

నిరాడంబరుడు వినయశీలి ఆదర్శ ప్రాయుడుగా వ్యవహరించిన వ్యక్తి శ్రీ సంజీవయ్య. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగాను జాతీయ కాంగ్రెసు అధ్యక్షులుగాను, బలహీన వర్గాలలో శ్రీ సంజీవయ్య ఉత్సాహాన్ని కలుగ చేశారు. పేదప్రజలకు సేవచేశారన్నారు.

శ్రీ సంజీవయ్య కుటుంబం వారికి తమ సానుభూతిని వ్యక్తపరచారు. (స్వ.వి)

శ్రీ వేములపల్లి శ్రీకృష్ణ

విజయవాడ, మే 8 : శ్రీ సంజీవయ్య మరణవార్త తమకు నిర్వేదాన్ని కలిగించిందని రాష్ట్ర శాసన సభ ప్రతిపక్ష నాయకుడు శ్రీ వేములపల్లి శ్రీకృష్ణ పేర్కొన్నారు.

శ్రీ సంజీవయ్య కుటుంబంవారికి తమ సానుభూతిని తెలియ జేశారు.

శ్రీ ఎ. భగవంతరావు

హైదరాబాద్, మే 8: సామాజికవ్యాధులను గురించి బలహీన వర్గాల సమున్నతగురించి ఆలోచిస్తున్న తరుణంలో దీన జన ఉద్ధరణకు కంకణం కట్టుకున్న శ్రీ సంజీవయ్య అస్తమయం ప్రజల ఆశలకు ఉత్సవ ఆశాభంగం కలిగించిందని రాష్ట్ర అర్థికమంత్రి శ్రీ ఆలూరి భగవంతరావు ఒక సంతాప ప్రకటన చేశారు.

ఆయన యిలా అన్నారు: నేను ఆయన మృతి వార్తవిని విస్తు పోయాను. నాకు ఒక మంచి స్నేహితుడు విశ్వాసపాత్రుడయిన మిత్రుడు జారి పోయాడు. దేశానికి యిది విషాదకరమైన నష్టం. పేదలకు భంగపాటు. ఆయన ఆత్మకు శాంతి కలుగుగాక. వారి కుటుంబానికి నా గాఢ సానుభూతి తెలుపు తున్నాను.

సంజీవయ్య అంతిమ ఘడియలు

న్యూఢిల్లీ, మే 8 : శ్రీ సంజీవయ్య నిన్న సాయంకాలం ఉల్లాసంగానే వున్నారట్యు తనను కలుసుకోవడానికి వచ్చిన అనేక మందితో ఆయన మాట్లాడారు.

రాత్రి 10.30 గంటలకు ఆయన బాత్‌రూమ్‌లోనికి వెళ్ళారు. 20 నిముషాలు గడిచినా ఆయన రాకపోయే సరికి ఆయన భార్య వెళ్ళి తలుపులు తెరచి చూస్తే శ్రీ సంజీవయ్య పృహతప్పిస్థితిలో పడిపోయివున్నారు. వెంటనే వైద్యుని పిలిపించారు. అప్పటికే శ్రీ సంజీవయ్య కన్ను మూశారు.

శ్రీ సంజీవయ్య కొన్ని మాసాలుగా అస్వస్థులుగా వున్నారు. ఈ మధ్యనే కోలుకుంటున్నారు.

పదవిలో వుండగా మరణించిన తొలి కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ సంజీవయ్య. ఆయనకు భార్యా, కుమార్తె వున్నారు. భారత రాజధాని నగరంలోని ప్రజలు శ్రీ సంజీవయ్యకు తమ అంతిమ శ్రద్ధాంజలి ఘటించడానికి వీలుగా నేటి ఉదయం 11 గంటల వరకు ఆయన భౌతిక కాయాన్ని ఇక్కడేవుంచారు.

అంతా మనమంచికే
అందరూ చూస్తున్న చిత్రం!
నేడే చూడండి!

Litex
లైటెక్స్ టీవం
ప్రకాశముగా మండి
అధిక కాలము మనును
ఆర్ శాంతిలాల్ ఎలెక్ట్రిక్ కం
36, ఇంద్ర విధి, కలకత్తా-1

ఆరోగ్యంగా వుండేందుకుమార్గదర్శకులు
డా రాయ్ (Govt. Regd.)
సెక్స్ స్పెషలిస్ట్
(గుప్త రోగ నివారణనిపుణులు) సంప్రదించు వేళలు: ఉ.8-1, సా.4-9.30
రాయ్ మెడికల్ హాల్
అలంకార్‌టాకీస్ ఎదుట, విజయవాడ-3
ఫోన్ : 74658

అలంకార్ – గుంటూరు
నూతన యాజమాన్యంలో
ఆధునిక సీటింగ్‌తో, అదనపు సౌకర్యాలతో
పునః ప్రారంభం
జెమినీ వారి
మంచిరోజులు వచ్చాయి
12—5—72 శుక్రవారం విడుదల

పల్లికి బించే మగవాడ్ని, కళ్లు బిట్లించే ఆడదాన్ని
పట్టుకొని తన్నమన్నారు!
ఏంబే! ఈబిజిలీ సంగతి నీకు తెలీదా....?
సూర్యరాజ్ పిక్చర్స్...
మావూరి మొనగాళ్ళు
దర్శకత్వం: నిర్మాతలు: నిర్వహణ:
విజయ్; సూర్యరాజ్; చుండ్రు సూర్యనారాయణ
శ్రీకళాధరణి రిలీజ్